
website : www.yagnopaveetham.com e-mail : yagnopaveetham@gmail.com



# యజ్ఞోపవీతం

బ్రాహ్మణ చైతన్య మాస పత్రిక

సంపాదకులు : ఓరుగంటి మల్లిక్ విడిప్రతి : రూ. 15/-

అక్టోబర్ 2015 పేజీలు : 40 శాశ్వతచందా : రూ. 2000/- వార్షికచందా : రూ 200/-





ప్రత్యేక వ్యాసం లోపలి పేజీల్లో....

శ్రీమత్ బాలా త్రిపురసుందరీదేవి అమ్మవారు, త్రిపురాంతకం.





మయూర్ హెర్బల్ ఫినాయిల్

ROSE, JASMINE, SANDAL, FRESH, LEMON

అందరికీ అందుబాటు ధరతో కేవలం రు. 2/- లకే పౌచ్ ప్యాక్.


మీ పరిసరాల పరిశుభ్రతే పరిపూర్ణ ఆరోగ్యం !





# యజ్ఞోపవీతం
## వారి ద్వారా

**నైమిశారణ్యములో శ్రీ సత్యనారాయణ వ్రతము, శ్రీ రుద్ర హోమములు నిర్వహించుకొనుటకు**



మీకు జీవితంలో కష్టనష్టాలను తొలగించుకుంటూ, తలపెట్టిన కార్యక్రమములో విజయాలను సాధించుకుంటూ మీ వృత్తి వ్యక్తిగత అభివృద్ధులకు,మీరు ఆయురారోగ్య అష్టైశ్వర్యములు పొందుటకు నైమిశారణ్యములో ప్రతి పౌర్ణమి యందు మీ పేరిట శ్రీసత్యనారాయణ వ్రతము, శ్రీసుదర్శన, శ్రీరుద్రహోమములను నిర్వహించవలెను ప్రసాదాలను కొరియర్/రిజిస్టర్‌పోస్టులో పంపగలము.

## నైమిశారణ్య వివరములు-ప్రాశస్త్యము.

ఇది ఉత్తరప్రదేశ్ రాష్ట్రరాజధాని లక్నోకు 100కిలోమీటర్ల దూరంలో వాయవ్య దిశలో ఉన్నది. సత్యయుగములో ఆవిర్భవించినదై భారతదేశంలోని ప్రాచీన ముఖ్య అరణ్యములలో ప్రథమమునైన భారతదేశ సంస్కృతి ఆధ్యాత్మికతల చరిత్రలో సంబంధం వున్న ప్రతి ఒక్కరికీ ఆశ్రమమున్నది కల్పించినదై యున్నది. చక్ర తీర్థము,ఆది గంగా,(గోమతి నది),దధీచికుండ,లింగధారిణి లలితాదేవి,రుద్రభూత్,సర్వేశ్వర మహాదేవ్,సూతగద్దె.

వ్యాస గద్దె,హనుమాన్ గర్హి వంటి దర్శనీయమైన స్థలములెన్నో ఇక్కడ గలవు.మనము వారిచే నోములు,వ్రతాలుఅన్నీ సూతక మహర్షిచే ప్రవచించబడినది ఇక్కడే. 18పురాణములను ప్రవచించ బడినది ఇక్కడే.చిరంజీవులు,మహర్షులెందరో వెళ్ళి రావమున,సూక్ష్మరూపములో తపమాచరిస్తున్న ఈ అరణ్యం మహా పురాతనమైనది.పుణ్యప్రదమైనది.ఇక్కడ ఒక్క క్షణం ఆధ్యాత్మికతను కోరుయుండినా,వేలరెట్లు ఫలితమునిస్తుంది.

ప్రతి పౌర్ణమి తిథులయందు నైమిశారణ్యములో నిర్వహించుకార్యక్రమములు- పారితోషికములు

1. శ్రీసత్యనారాయణ వ్రతం,శ్రీసుదర్శన హోమము,శ్రీరుద్రహోమము ఒక్కొక్కదానికి రూ.351/-
2. పైవాటిలో ఏవైన రెండు కార్యక్రమములకు- రూ.551/-
3. పై మూడు కార్యక్రమములకు రూ.711/-
4. శ్రీసత్యనారాయణ వ్రతం,శ్రీసుదర్శన హోమము,శ్రీరుద్రహోమము లను ఒక్కొక్కదానికి (12 నెలలు) నిర్వహించుటకు- రూ.3,516/-
5. సంవత్సరములో 12 పౌర్ణమిలలో ఏవైనా రెండు కార్యక్రమాలు నిర్వహించుటకు రూ.5,116/-
6. సంవత్సరములో 12 పౌర్ణమిలలో మూడు కార్యక్రమాలు నిర్వహించుటకు రూ.7,216/-

పై మొత్తమును "యజ్ఞోపవీతం"యస్.బి.ఐ ఆన్‌లైన్ అకౌంట్ **30186257961** (ఐ.యఫ్.యస్.కోడ్: యస్.బి.ఐ.యన్ 0012918) లేదా సిండికేట్ బ్యాంకు ఆన్‌లైన్ అకౌంట్‌కు నెం. **36673070001720** ఐ.యఫ్.యస్.కోడ్ **SyNB0001366 7** పంపుతూ మీ గోత్రనామాలు,చిరునామా,సెల్ నెంబరు తెలిపిన యెడల,ప్రతి పౌర్ణమికి పూజాదికాలు మీ గోత్రనామాలుతో జరిపించి,మీకు ప్రసాదము,హోమ భస్మము కొరియర్/రిజిస్టర్‌పోస్టు నందు పంపగలవారము.

**ఈ కార్యక్రమములు ప్రత్యక్షంగా వచ్చి జరిపించుకునేవారు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.**

మరిన్ని వివరాలకు: యజ్ఞోపవీతం,5/51 శివాలయం వీధి, మార్కాపురం, ప్రకాశం జిల్లా,

సెల్:9966250595 / 9440458966 / 9912417906 లను సంప్రదించవచ్చు.

## ఈ పత్రిక ముఖ్యోద్దేశ్యం

పురాణ ఇతిహాసాలు వెల్లడించినట్లు బ్రాహ్మణుడు ఆదర్శవంతుడుగా ఉండాలి. అపుడే సమాజం బాగుంటుంది. "సర్వేజనా సుఖినోభవంతు" అని కోరుకునే బ్రాహ్మణుడు తాను ఆచరించాల్సిన బాధ్యతలను గుర్తుచేసి, తద్వారా సమాజంలో మంచి ఆదర్శవంతమైన మార్పు తేవడానికే ఈపత్రిక కృషిచేస్తుంది.

ఈ పత్రికలోని ప్రతి అంశం ప్రతి మనిషీ ఆచరిస్తే **"స్వర్గధామమే"** అవుతుంది.

**ఇది ఒక కులపత్రిక కాదు.ఇది ప్రజాహిత పత్రిక.**

---

యజ్ఞోపవీతం పత్రిక చందా వివరాలు

**వార్షిక చందా రు. 200/-**

**3సం॥లకు రు. 580/-**

**5సం॥లకు రు. 950/-**

**జీవితచందా రు. 2,000/-**

**గమనిక:**- పైకం యం.ఓ. లేదా ఆన్‌లైన్ ద్వారా పంపగలరు. చిరునామా :-యజ్ఞోపవీతం,5/51,శివాలయం వీధి, మార్కాపురం- 523316కు పంపండి.

S.B.I.ఆన్‌లైన్‌లో నగదుగా చెల్లించేవారు అదనంగా రు.50/- చెల్లించవలెను. S.B.I.Online A/C No: నెం:30186257961For NETT BANKING

I.F.S.Code: S.B.I.N0012918

SYNDICATE BANK.Online A/C No: నెం:36673070001720,

I.F.S.Code: Sy.NB.00013667,నెట్‌బ్యాంకింగ్/చెక్కుట్రాన్స్‌ఫర్ చేసేవారికి అదనపు ఖర్చులేదు.

డి.డి.లు యజ్ఞోపవీతం,మార్కాపురం పేరుతో పంపవచ్చు. యజ్ఞోపవీతం,5/51,శివాలయం వీధి,మార్కాపురం-523316,ప్రకాశంజిల్లా.

### ప్రతి బ్రాహ్మణుడిపై వున్న బాధ్యతలు :

1.దేశభక్తి 2.హిందుత్వం
3.ఆస్తికత్వం 4.సదాచారాల సంరక్షణ
5.వేదాల పరిరక్షణ 6.శీలత

ఇత్యాది గుణాలు కలిగి, సంఘంలో ఆదర్శప్రాయుడై వుండాలని 'యజ్ఞోపవీతం' అభిలషిస్తుంది.


### యజ్ఞోపవీతం పత్రిక ప్రకటనల టారీఫ్

| | |
|---|---|
| బ్యాక్ పేజి కలర్ 220M.M.X163 M.M | = రు.10,000 |
| కవర్ కలర్ పేజి స్ట్రిప్ 33M.M.X163 M.M. | = రు. 2,000 |
| 2వ కవర్ పేజికలర్ (లోపల) 220M.M X163 M.M | = రు. 9,000 |
| 39వ కవర్ పేజి కలర్ (లోపల) 220M.M X163 M.M | = రు. 8,000 |
| హాఫ్ పేజి కలర్(39వపేజి) 110M.M X163 M.M | = రు. 4,000 |
| లోపల పేజీల్లో (బ్లాక్ అండ్ వైట్) ఫుల్‌పేజి (220X163 M.M) | = రు. 5,000 |
| లోపల పేజీల్లో (బ్లాక్ అండ్ వైట్) హాఫ్ పేజి (110X163 M.M) | = రు. 2,500 |
| లోపల పేజీల్లో (బ్లాక్ అండ్ వైట్) క్వార్టర్ పేజి (55X163 M.M) | = రు. 1,500 |

మినిమమ్ సైజు = రు.250,క్లాసిఫైడ్ మినిమమ్ = రు.100

ప్రతి నెలా ఆఖరువారంలో (ముందు నెలది) పత్రిక వెలువడును. పత్రికకు సంబంధించి ప్రకటనలు P.D.F లేదా COLADRA లో చేసి లేదా PAGEMAKER (6.5), ANU (7)లో C.D. ని 20వతేదీలోగా పంపాలి. C.D.తో పాటు D.D.లేదా CHEQUE ను 'యజ్ఞోపవీతం',మార్కా పురం పేరుతో పంపుతూ, కవర్‌పై యజ్ఞోపవీతం,5/51,శివాలయం వీధి,మార్కాపురం -523316చిరునామాకు పంపాలి. మేనేజర్, యజ్ఞోపవీతం,



ప్రారంభం:అక్టోబర్-2004

# యజ్ఞోపవీతం





5/51,శివాలయం వీధి,మార్కాపురం-523316,ప్రకాశంజిల్లా

సెల్: 9966250595, ఫ్యాక్స్:08596-222325.




**గాయత్రి మంత్రం**

ఓం భూర్భువ స్సువ:। ఓం తత్సవితు ర్వరేణ్యం
భర్గో దేవస్య ధీమహి। ధియో యోన: ప్రచోదయాత్


సంపుటి : 13 (8) అక్టోబరు 2015 సంచిక : 7


## విషయసూచిక


| | | |
|---|---|---|
| సంపాదకీయం | : | 5 |
| అక్టోబరు,నవంబరు,డిశంబరు,జనవరి నెలల సెలవులు, పండుగలు,శుభముహుర్తాలు. | : | 6 |
| ఈ దేశంలో సామాన్యుడికి చోటేది? | : | 7 |
| అగ్రవర్ణాలవారికీ రిజర్వేషన్లుకావాలి-రైండ్ టేబుల్ డిమాండ్ | : | 8 |
| శ్రీమత్ బాలత్రిపురసుందరీదేవి మహత్మ్యము | : | 9-12 |
| అహంభో అభివాదయే.-బ్రహ్మశ్రీతెలకపల్లి | : | 13 |
| ధారావాహికం:మానవధర్మ చంద్రిక-కీ॥శే॥ గోపరాజు | : | 14 |
| ధారావాహికం:అధ్యాత్మరామాయణం -శ్రీ గోటేటి రామారావు | : | 15,16 |
| వార్తలు | : | 17 |
| గోత్రాలు-ప్రవరలు | : | 18 |
| సంప్రదాయాలు | : | 19 |
| గ్రేట్ తెలుగు బ్రాహ్మిన్స్ | : | 20-22 |
| అర్చకుల వార్తలు | : | 23 |
| అవీ,ఇవీ,అన్నీ | : | 24 |
| జ్యోతిర్మార్గ దర్శిని- శ్రీఅమరా సురేష్‌కుమార్ | : | 25 |
| వార్తలు | : | 26,-28 |
| తెలుగే నా ఆయుధం -కీ॥శే॥ గోపరాజు | : | 29 |
| ధారావాహికం:పురాణ మీమాంస -బ్రహ్మశ్రీ కప్పగంతుల | : | 30 |
| ఆరోగ్యయజ్ఞం | : | 31 |
| ధారావాహికం:విద్యా,ఉద్యోగ సమాచారం | : | 32 |
| ధారావాహికం : చిన్నారుల పేజి-కపోతి,కపతి కథ | : | 33 |
| అక్టోబరు నెల రాశిఫలాలు | : | 34,35 |
| యజ్ఞోపవీతం-వివాహబంధం,వధూవరుల సమాచారం | : | 36 |
| హైదరాబాద్ వారి వివాహ సమాచారం | : | 37,38 |




పాఠకులకు,ప్రకటన కర్తలకు,మా చందాదారులకు దసరా శుభాకాంక్షలు!!

నీవు ప్రచురించే పత్రిక చౌకబారుదికాక స్థిరమైనదిగా,ఉదాత్త మైనదిగా ఉండాలి.శాశ్వతమైన విలువలున్న రచనలు చేయగల రచయితలను సంపాదించాలి.అలాంటి వారిని సమీకరించుకోవాలి.(15-9-1895న బ్రహ్మవాదిన్ అనే ఆంగ్ల పత్రికలో మొదటి సంచిక వెలువడింది).అలసింగ పెరుమాళ్ ఆపత్రిక సంపాదకులు.సేవకు,వినమ్రతకు ప్రతిరూపమై విరాజిల్లిన అలసింగ ధన్యుడు.

పత్రిక అంటే: ఇష్టదేవతగా ఉండాలి.-స్వామి వివేకానంద.


email: yagnopaveetham@gmail.com
email: yagnopaveetham.2008@gmail.com

## మా స్వచ్ఛంద ప్రతినిధులు

శ్రీఏ.సుదర్శనరావు,మియాపూర్,హైదరాబాద్,సెల్: 8985498326.
శ్రీదోర్భాల కాశీనాథ్‌శర్మ,ఫత్తేనగర్,హైదరాబాద్,సెల్: 9441674418.
శ్రీకొండూరి వెంకట సుబ్రహ్మణ్యం,ఉండి,సెల్:9292659347,8816276614.
శ్రీచీమలమఱ్ఱి వెంకట సుబ్బారావు,ఒంగోలు, ఫోన్: 08592-237035.
శ్రీముప్పాళ్ళ శివప్రసాదరావు,నరసరావుపేట,సెల్:9247332807,08647-231580.
శ్రీ యం.సుబ్రహ్మణ్యశర్మ,రైల్వేకోడూరు,కడపజిల్లా,సెల్:7702632655.
శ్రీ కైలాససాగర్,కడప,సెల్:9440426556.

## విలేకరులు

శ్రీవంకా శ్రీహరిప్రసాదరావు,నెల్లూరు,సెల్: 8019979039.
శ్రీగుదె అనంతరామయ్య,దుర్గి,గుంటూరుజిల్లా,సెల్: 9959147854.
శ్రీమతి కంభాలూరు వాణీమూర్తి(భాగ్యలక్ష్మి),సోమశిల,నెల్లూరుజిల్లా,
శ్రీగుడి చంద్రశేఖర్,పెద్దశంకరంపేట,మెదక్‌జిల్లా సెల్:9494985387.
శ్రీదేవులపల్లిపవన్‌కుమార్‌శర్మ,ఎర్రగొండపాలెం,ప్రకాశంజిల్లా,సెల్:9494868251.
శ్రీసోమయాజులక్రిష్ణప్రసాదరావు,హిర,శ్రీకాకుళంజిల్లా,సెల్:9440273027.
శ్రీ కాకర.రామారావు,దొంకాడ అగ్రహారం,విజయనగరం,సెల్:7075487254.

*గమనిక:* ప్రాతినిధ్యంలేని ప్రాంతాల్లో విలేకరులను తీసుకోబడుతుంది. ఆశక్తి ఉన్నవారు సెల్: 9966250595ను సంప్రదించగలరు. 2పాస్‌పోర్టుసైజు ఫోటోలు,బయోడేటా,రూ. 200/- పంపిన,వారికి ఐడెంటిటి కార్డు, ఒక బ్యానర్,రసీదు పుస్తకము పంపబడును.నియమితులైనవారు వార్తలు పంపుతూ,యజ్ఞోపవీతం పత్రిక చందాలు బుక్‌చేయవచ్చును.

**విజయవాడ,గుంటూరు,విశాఖపట్టణాలలో మా ప్రతినిధులుగా పనిచేసేవారు కావలెను. .సంప్రదించగలరు.**

## యం.ఓ లేదా ఆన్‌లైన్‌లో పైకం పంపేవారికి మనవి:

స్టేట్‌బ్యాంకు ఆన్‌లైన్ నగదు చెల్లింపులకు రూ.50/-లు చెల్లించాలి.చందా రెన్యువల్స్‌గాని లేదా ఇతరత్రా సంధ్యా వందనం వి.సి.డిలకు లేదా వివాహబంధం కొరకు పంపే వారు ఇక నుంచి ఈ.యం.ఓ ద్వారా పోస్టాఫీసులో చెల్లించి, అదే రోజు పోస్టుకార్డుపై మీచిరునామాపూర్తిగా వ్రాసి,అందులో మీసెల్ నెంబరు వ్రాసి తప్పక పంపవలసిఉంది. మీకు స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా లో మీకు ఖాతా ఉంటే ఎలాంటి సర్వీసు చార్జీలు లేకుండా మీరు చెక్కు ట్రాన్స్‌ఫర్ చేయవచ్చు లేదా నెట్ ట్రాన్స్‌ఫర్‌చేసేవారు ఏచార్జీ లేకుండా పంపుకోవచ్చు.వారు వెంటనే 9966250595 కు మెజేజ్ ఇవ్వాలి. చందా రెన్యువల్‌వారు వారి చందానెంబరు తప్పక తెలుపు తూ, బ్యాంకులో పైకం పంపినట్లు తెలపాలి.

*సిండికేట్‌బ్యాంకు ద్వారా పంపాలనుకున్నవారు...*

ఎలాంటి సర్వీసుచార్జీలేకుండా చెల్లించవచ్చునని ఇక్కడ బ్యాంకు వారు తెలిపారు. కొన్ని శాఖలలో రూ.10నుండి రూ.20/- సర్వీసు చార్జీలు వసూలు చేస్తున్నారు. చిన్నమొత్తాలకు ఎలాంటి సర్వీసుచార్జీలు ఉండ వని ఇక్కడి సిండికేట్ బ్యాంకు వారు తెలిపారు.మీరు విచారించుకొని ఈ సదుపాయాన్ని వినియోగించుకోవచ్చు. -సంపాదకులు

## సెప్టెంబరు నెలలో చేర్పించిన యజ్ఞోపవీతం ఆత్మీయుల జాబితా


మా విజయనగరం ప్రతినిధి శ్రీ కాకర.రామారావు,దొంకాడ అగ్రహారం -3మంది వార్షికచందాలు.
మా ఆత్మీయులు శ్రీ హెచ్.ప్రసాద్,గుంటూరు - ఒక వార్షిక చందా
మా ఆత్మీయులు డా॥ బి.సూర్యనారాయణరావు,వెంకటగిరి - ఒక వార్షిక చందా.
మాహైదరాబాద్ ప్రతినిధి శ్రీ ఏ.సుదర్శనరావు - మూడు వార్షిక చందాలు.
త్రిపురాంతకం అఖిల బ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రం వారు - ఒక వార్షిక చందా.

వీరందరికి కృతజ్ఞతలు! ధన్యవాదాలు !!

## జాతీయ గీతం- జనగణమణకు అర్థం తెలుసుకుందాం!

జన = ప్రజలు
గణ = గుంపు
మన = బుద్ధి (మెదడు)
అధినాయక = నాయకుడు
జయ హే = విజయం
భారత = భారత దేశం
భాగ్య = భవిష్యత్తు
విధాత = బ్రహ్మ
పంజాబ = పంజాబ్
సింధు = సింధు
గుజరాట = గుజరాత్
మరాఠ = మరాఠి
ద్రావిడ = దక్షిణ
ఉత్కల = ఒరిస్సా
బంగ = బెంగాళ్
విద్యాయ = విధ్యా పర్వతములు
హిమాచల = హిమాలయ పర్వతములు
యమున = యమున నది
గంగా = గంగా నది
ఉచ్చల = కదిలే
జలధి = సముద్రం
తరంగ = అలలు
తవ = నీ యొక్క
సుభ = మంచి
నామే = పేరు
జాగె = మేలుకొన్న
తవ = నీయొక్క
శుభ = మంచి
అశిష = ఆశీర్వములు
మాంగె = అడుగుచున్నవి
గాహె = పాడు
తవ = నీయొక్క
జయ = విజయ
గాథ = పాట
జన = ప్రజలు
గణ = గుంపు
మంగళ = భవిష్యత్తు
దాయక = ఇచ్చువాడు
జయహే = విజయమే
భారత = భారతదేశం యొక్క
భాగ్య = భవిష్యత్తు
విధాత = బ్రహ్మ
జయహే: విజయము, జయహే: జయము, జయహే: విజయం, ఎప్పటికి

గాయత్రి యంత్రం







## సంపాదకీయం

# రిజర్వేషన్ విధానంపై అధ్యయనం జరగాలి!

**భా**రతదేశంలో వెనుకబడిన కులాలకు,మైనార్టీవారికి ఇచ్చే రిజర్వేషన్‌పై ప్రభుత్వమే అధ్యయనం చేయాల్సివుందని కోరుకుంటున్నది ఒక ఆర్.యస్.యస్ సంస్థేకాదు,దేశంలోని అగ్రవర్ణాలవారుకూడా. దేశానికి స్వాతంత్ర్యం వచ్చినపుడు రాజ్యాంగం రూపుదిద్దుకొంటున్నప్పుడు,వెనుకబడిన కులాలవారికి రిజర్వేషన్ పది సంవత్సరాలు ఇవ్వాలన్న విషయంపై రాజ్యాంగ నిర్మాతయైన అంబేత్కరే దీన్ని ఖండించారు. అయితే గాంధీజీ కోరికమేరకు ఆయన దీన్ని చట్టంలో పొందుపర్చారు.ఆతర్వాత చూస్తూ,చూస్తూండగానే భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి ఆరవై ఏళ్ళు దాటిపోయింది. రిజర్వేషన్ విధానంను గద్దెకెక్కిన ఏ కేంద్ర ప్రభుత్వం అధ్యయనం చేయకుండానే ఓట్ల బ్యాంకుకోసం పదేళ్ళు,పదేళ్ళు అంటూ యాభైఏళ్ళగా కొనసాగిస్తూనే ఉన్నారు.

రిజర్వేషన్ విధానం విద్యా,వైద్య,ఉపాధి రంగాలకు వర్తించడంలో రిజర్వేషన్ ఫలాలు అందుకుంటున్న వెనుకబడిన కులాలవారు మరి ఇతర మైనార్టీలు ఏ మేరకు లబ్దిపొందారు,లబ్ది పొందుతున్నారు?అని ఏకేంద్ర ప్రభుత్వం దృష్టిపెట్టలేదు. దీనివల్ల అగ్రవర్ణాల వారు విద్యార్థి స్థాయినుండే మెరిట్ పొందిన అగ్రవర్ణాలవారు తీవ్రస్థాయిలో దగా పడుతున్నారు.ఆర్థిక పుష్టి కలిగినవారు చదువును దొడ్డిదారిన కొనగలుగుతున్నారు. ఉద్యోగం సంపాదించడంలో కూడా లంచాలకు శ్రీకారం ఇక్కడినుండే ప్రారంభమయ్యింది. రిజర్వేషన్‌ద్వారా ఒక కుటుంబంలోని వారి భార్యాభర్తలు, వారిపిల్లలు రిజర్వేషన్‌ద్వారా లబ్ది పొందుతున్నారు.వారి ప్రక్కఇంటి అదే కులస్థుడు ఈ రిజర్వేషన్ ఫలాలను పొందలేకున్నాడు. దీనికి అవగాహన,ఆర్థిక లోపం మాత్రమే. **ఒక కుటుంబంలో ఒకరికి మాత్రమే రిజర్వేషన్ కల్పించాలని పలువురు మేధావులు కోరారు.** కానీ ఏ ప్రభుత్వం దాన్ని పరిగణలోకి తీసుకోలేదు. **ఓట్లకోసం రాజకీయపార్టీలు పలుకులాలను వెనుబడిన కులాలక్రింద చేర్చి వారితో వారినే దెబ్బతీస్తున్నాయి.ఏ,బి,సి.డి వంటి వర్గీకరణలో క్రిందిస్థాయి వర్గీకరణలవారు ఎక్కువస్థాయిలో లబ్దిపొందలేక పోతున్నారు.రాజ్యాంగం నిర్ధేసించిన స్థాయికంటే ఎక్కువస్థాయిలో కూడా రిజర్వేషన్‌ను ఓట్లకోసం వివిధ కులాలను చేర్చుకుంటూపోతే సుప్రీంకోర్టుకూడా చీవాట్లు పెట్టి,నిర్ధేసించిన స్థాయికంటే ఎక్కువ ఇవ్వరాదని హెచ్చరిం చింది.విద్యా,ఉద్యోగ, ఉపాధి లభించని కులాలు రోడ్డుపైవచ్చి ఆందోళనలు జరపాల్సి వస్తున్నది. ఇపుడు పటేళ్ళ కులస్థులు మాకు రిజర్వేషన్ కావాలని కోరుతున్నారు. అలాగే ఆంధ్ర, తెలంగాణాలో అగ్రకులస్థులూ మాకు రిజర్వేషన్ కావాలని కోరుతు న్నారు. ఇలా అన్ని కులాలకు రిజర్వేషన్ పద్దతి, పాడూ లేకుండా పెంచుకుంటే పోతే ఆఖరుకు బలి అయ్యేది దేశ ప్రజలందరూ అన్నది గ్రహించాలి.**

అందుకే కేంద్ర ప్రభుత్వం ప్రస్తుతం అనుసరిస్తున్న రిజర్వేషన్ విధానంపై సమగ్రంగా పరిశీలన, **అధ్యయనం చేయాలి. మెరిట్ విద్యార్థి దశలో ఉన్నత చదువుకు సీటురాక, నైపుణ్యత ఉండీ ఉద్యోగంలో ప్రమోషన్ పొందలేని వారు విసిగివేసారి ప్రభుత్వంపై తిరగబడే స్థితిలో ఉగ్రవాదం పెరిగే అవకాశం వున్నది.** అందుకే పరిశీలించండి. **అగ్రస్థాయిలోవున్న ఉగ్రవాద నాయకులందరూ అగ్రవర్ణాలవారే.**దీనివల్ల దేశప్రగతికి విఘాదం ఏర్పడుతుంది.**రాజకీయ లబ్ది కంటే దేశప్రగతి ముఖ్యంగా భావించే పార్టీలు అందరూ ఈ విషయంలో ఏకమై రిజర్వేషన్ విధానంపై అధ్యయనం తోపాటు, జనాభా ప్రాతిపదికన,లబ్ధిపొందే కుటుంబీకుని ఆర్థికస్థితి ప్రాతిపదికన పరిగణలోకి తీసుకుంటే భారతదేశం ప్రగతి పథంలోకి నడుస్తుంది.లేకపోతే అధోగతి పాలవుతుందనడంలో ఏలాంటి సందేహం లేదు.అందుకే ఆలోచించండి! ముందడుగు వేసి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడిచేయాల్సివుంది.**



ఓరుగంటి మల్లిక్,
సంపాదకులు



# అక్టోబరు,నవంబరు,డిసెంబరు నెలల పండుగలు,సెలవులు మరియు శుభముహూర్తాలు

## అక్టోబరు 2015

1.సంకటహర చతుర్థి
2.గాంధీజయంతి,
5.మద్యాష్టమి,
10.శనిత్రయోదశి
11.మాసశివరాత్రి, చిత్తకార్తె
12.మహాలయ అమావాస్య
13.దేవీనవరాత్రులు ప్రారంభం
15.మొహర్రం నెల ప్రారంభం
18.తులా సంక్రమణం
19.మూలా సర్వతీ పూజ,
దేవిత్రిరాత్ర వ్రతం
21.దుర్గాష్టమి
22.మహర్నవమి
23.విజయదశమి
24.స్వాతి కార్తె, మొహర్రం
27.వాల్మీకి జయంతి
30.అట్లతద్దె

## నవంబరు 2015

7.విశాఖ కార్తె
9.మాసశివరాత్రి
10.నరకచతుర్థి
11.దీపావళి అమావాస్య
12.కేదార గౌరి వ్రతం,
కార్తీక స్నానారంభం,
ఆకాశదీపారంభము
13.భగినీహస్త భోజనము
14.త్రిలోచన గౌరీవ్రతం,
నేహ్రూ జయంతి
15.నాగుల చవితి
21.యజ్ఞవల్క్య జయంతి,
అనూరాధ కార్తె
23.చిల్కుద్వాదశి,
శ్రీసత్యసాయి జయంతి
25.కార్తీక పూర్ణిమ,
గురునానక్ జయంతి
29.సంకటహర చతుర్థి

## డిసెంబరు 2015

3.జ్యేష్ఠ కార్తె
6.అంబేద్కర్ వర్ధంతి
9.మాస శివరాత్రి
16.మూల కార్తె
17.సుబ్రహ్మణ్య షష్ఠి
19.కాలభైరవాష్టమి
21.గీతాజయంతి, ముక్కోటి,
వైకుంఠ ఏకాదశి
22.మత్స్య ద్వాదశి
23.హనుమత్ వ్రతం
24.మిలాదున్‌నబీ
25.క్రిస్‌మస్, దత్తాత్రేయ జయంతి
26.శివ ముక్కోటి
29.సంకటహర చతుర్థి,
పూర్వాషాఢ కార్తె

## జనవరి 2016

1.ఆంగ్ల సంవత్సరాది
6.సఫలైకాదశి
8.మాసశివరాత్రి
11.ఉత్తరాషాఢ కార్తె
12.శ్రీవివేకానంద జయంతి
14.భోగి, మకర సంక్రమణం
15.మకరసంక్రాంతి,
ఉత్తరాయణ పుణ్యకాలం ప్రారంభం
16.కనుమ
17.ముక్కనుమ, సావిత్రీ గౌరీవ్రతం
20.పుత్రైకాదశి
21.కూర్మద్వాదశి
24.శ్రవణ కార్తె
26.రిపబ్లిక్ డే
27.సంకటహర చతుర్థి
30.మహాత్మాగాంధీ వర్ధంతి

## ఫిబ్రవరి 2016

6.మాస శివరాత్రి,
శని త్రయోదశి
7.ధనిష్ఠ కార్తె
8.చొల్లంగి అమావాస్య
12.మదనపంచమి
14.రథసప్తమి
15.భీష్మాష్ఠమి
18.భీష్మఏకాదశి,
రామకృష్ణపరమహంస జయంతి
20.శతభిష కార్తె
22.వ్యాస పూర్ణిమ
22.వ్యాస పూర్ణిమ
26.సంకటహర చతుర్థి

## అక్టోబరు శుభముహూర్తాలు

అక్టోబరు 18 ఆదివారం ఆశ్వీయుజ శుద్ధ పంచమి, జ్యేష్ఠ నక్షత్రం, ధనుర్లగ్నం ఉ.10.49ని॥లకు నూతన విద్యారంభం, ఉపనయనం వివాహం, నూతన వ్యాపారాదులకు.
అక్టోబరు 19 సోమవారం ఆశ్వీయుజ శుద్ధ షష్టి, మూల నక్షత్రం, ధనుర్లగ్నం, ఉ.10.56 ని॥లకు వివాహం, నూతన విద్యారంభం, ఉపనయనం, క్రయవిక్రయాదులకు
అక్టోబరు 23.శుక్రవారం ఆశ్వీయుజ శుద్ధ త్రయోదశి, పూర్వాభాద్ర నక్షత్రం, ధనుర్లగ్నం, ఉ.11.25 ని॥లకు విద్యారంభం, ఉపనయనం, వివాహం, నూతన వ్యాపారాదులకు.
అకోబరు 26 సోమవారం ఆశ్వీయుజ శుద్ధ చతుర్దశి, రేవతి నక్షత్రం, ధనుర్లగ్నం, ఉ.10.45 ని॥లకు నూతన విద్యారంభం, ఉపనయనం.
అక్టోబరు 30 శుక్రవారం ఆశ్వీయుజ బహుళ తదియ, రోహిణి నక్షత్రం, ధనుర్లగ్నం, ఉ.9.55 ని॥లకు వివాహం, నూతన విద్యారంభం, ఉపనయనం, క్రయవిక్రయాదులకు

## నవంబరు శుభముహూర్తాలు

నవంబరు 1 ఆదివారం ఆశ్వీయుజ బహుళ షష్టి, ఆరుద్ర నక్షత్రం, ధనుర్లగ్నం, ఉ.11.28 ని॥లకు ఉపనయనం, నూతన విద్యారంభం, వివాహం, వృత్తి వ్యాపారాదులకు..
నవంబరు 2 సోమవారం ఆశ్వీయుజ బహుళ సప్తమి, మఖ నక్షత్రం, ధనుర్లగ్నం, ఉ.9.58 ని॥లకు అన్నప్రాశన,గృహప్రవేశం, క్రవిక్రయాదులకు.
నవంబరు 5 గురువారం ఆశ్వీయుజ బహుళ దశమి, మఖనక్షత్రం, ధనుర్లగ్నం, ఉ.10.15 ని॥లకు నూతన విద్యారంభం, ఉపనయనం నూతన వ్యాపారాదులకు
నవంబరు 6 శుక్రవారం ఆశ్వీయుజ బహుళ ఏకాదశి, పుబ్బ నక్షత్రం, ధనుర్లగ్నం ఉ.10.15ని॥లకు నూతన విద్యారంభం, ఉపనయం, నూతన వ్యాపారాదులు
నవంబరు 16 సోమవారం కార్తీక బహుళ పంచమి, పూర్వాషాఢ నక్షత్రం, ధనుర్లగ్నం, ఉ.9.45 ని॥లకు నూతన విద్యారంభం, ఉపనయనం, నూతన వ్యాపారాదులకు
నవంబరు 18 బుధవారం కార్తీక బహుళ సప్తమి, శ్రవణ నక్షత్రం, ధనుర్లగ్నం, ఉ.9.25 ని॥లకు నూతన విద్యారంభం, ఉపనయనం, వివాహం, నూతన వ్యాపారాదులకు.
నవంబరు 22 ఆదివారం కార్తీక బహుళ ఏకాదశి, ఉత్తరాభాద్ర నక్షత్రం, ధనుర్లగ్నం ఉ.9.45 ని॥లకు విద్యారంభం, ఉపనయనం, నూతన వ్యాపారాదులకు.
నవంబరు 27 శుక్రవారం కార్తీక బహుళ విదియ, మృగశిర నక్షత్రం, ధనుర్లగ్నం, ఉ.9.25 ని॥లకు విద్యారంభం, ఉపనయనం, నూతన వ్యాపారాదులకు.
నవంబరు 30 సోమవారం కార్తీక బహుళ పంచమి, పుష్యమి నక్షత్రం, ధనుర్లగ్నం, ఉ.9.05 ని॥లకు నూతన విద్యారంభం, ఉపనయనం, నూతన వ్యాపారాదులకు.

## డిసెంబరు శుభముహూర్తాలు

డిసెంబరు 2 బుధవారం కార్తీక బహుళ సప్తమి, మఖ నక్షత్రం, ధనుర్లగ్నం ఉ.7.55 ని॥లకు నూతన విద్యారంభం ఉపనయనం, నూతన వ్యాపారాదులకు
డిసెంబరు 16 బుధవారం మార్గశిర శుద్ధ పంచమి, ధనిష్ఠ నక్షత్రం, ధనుర్లగ్నం, ఉ.7.55 ని॥లకు విద్యారంభం, ఉపనయనం, వివాహం, నూతన వృత్తి వ్యాపారాదులకు.
డిసెంబరు 17 గురువారం మార్గశిర శుద్ధ షష్ఠి, శతభిష నక్షత్రం, ధనురల్నం, ఉ.8.10ని॥లకు నూతనవిద్యారంభం, ఉపనయనం, వివాహం
డిసెంబరు 18 శుక్రవారం మార్గశిర శుద్ధ సప్తమి, పూర్వాభాద్ర నక్షత్రం, ధనుర్లగ్నం, ఉ.7.55 ని॥లకు విద్యారంభం, ఉపనయనం, వివాహం, వృత్తి వ్యాపారాదులకు
డిసెంబరు 20 ఆదివారం మార్గశిర శుద్ధ దశమి, రేవతి నక్షత్రం, ధనుర్లగ్నం, ఉ.7.45 ని॥లకు విద్యారంభ, ఉపనయనం వివాహం, నూతన వ్యాపారాదులకు
డిసెంబరు 21 సోవవారం మార్గశిర శుద్ధ ఏకాదశి, అశ్వని నక్షత్రం, ధనుర్లగ్నం, ఉ.7.45 ని॥లకు నూతన విద్యారంభం, ఉపనయనం, నూతన వ్యాపారాదులకు.
డిసెంబరు 24 గురువారం మార్గశిర శుద్ధ చతుర్దశి, రోహిని నక్షత్రం, ధనుర్లగ్నం, ఉ.7.45 ని॥లకు నూతన విద్యారంభం, ఉపనయనం, వివాహం
డిసెంబరు 27 ఆదివారం మార్గశిర బహుళ విదియ, పునర్వసు నక్షత్రం, ధనుర్లగ్నం ఉ.7.15ని॥లకు అక్షరాభ్యాసం, ఉపనయనం, వివాహం, నూతన వృత్తి ప్రారంభమునకు
డిసెంబరు 31 గురువారం మార్గశిర బహుళ షష్ఠి, పుబ్బ నక్షత్రం, ధనుర్లగ్నం, ఉ.6.55ని॥లకు విద్యారంభం, ఉపనయనం, వివాహం, నూతన వృత్తి ప్రారంభమునకు.

## పుష్యమాసము – శూన్యమాసము ముహూర్తాలులేవు.(డిసెంబరు'15,జనవరి'16)

2016 ఫిబ్రవరి 17 ఆదివారం మాఘ శుద్ధ దశమి, మృగశిర నక్షత్రం, మేషలగ్నం, ఉ.10.47 ని॥లకు అన్నప్రాశన, వివాహం, ఉపనయనం,
2016 ఫిబ్రవరి 18 గురువారం మాగశుద్ధ ఏకాదశి, ఆరుద్ర నక్షత్రం, మేషలగ్నం, ఉ.11.08 ని॥లకు అక్షరాభ్యాసం, ఉపనయనం వివాహం
2016 ఫిబ్రవరి 21 ఆదివారం మాఘశుద్ధ చతుర్దశి, ఆశ్లేష నక్షత్రం, మేషలగ్నం రా.9.54 ని॥లకు ఉపనయనం, క్రయవిక్రయాదులకు
2016 ఫిబ్రవరి 24 బుధవారం మాఘబహుళ విదియ, పుబ్బ నక్షత్రం, మేషలగ్నం ఉ.9.28 ని॥లకు వివాహం, గృహప్రవేశము, ఉపనయనము.
2016 మార్చి 18 శుక్రవారం ఫాల్గుణ శుద్ధ దశమి, పునర్వసు నక్షత్రం, మేషలగ్నం, ఉ.8.59 ని॥లకు అన్నప్రాశన, క్రయవిక్రయాదులకు అక్షరాభ్యాసం
2016 మార్చి 20 ఆదివారం ఫాల్గుణ శుద్ధ ద్వాదశి, ఆశ్లేష నక్షత్రం, మేషలగ్నం, ఉ.8.29 ని॥లకు అన్నప్రాశన, అక్షరాభ్యాసం, క్రయవిక్రయాదులకు.
2016 మార్చి 21 సోమవారం ఫాల్గుణ శుద్ధ త్రయోదశి, మఖ నక్షత్రం, మేషలగ్నం, ఉ.8.45 ని॥లకు అన్నప్రాశన, ఉపనయనం, డోలారోహణం.

# ఈ దేశంలో సామాన్యుడికి చోటేది?

భారతదేశంలో ఈరోజు సామాన్యుడు బ్రతికిబట్టకట్టలేనిస్ధితిలో వున్నాడు. దీనికి కారణం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వవిధానాలే! ఎన్నికలప్పుడు సామాన్యుడి ఎక్కడలేని అభిమానాన్ని వ్యక్తపరుస్తూ,వాగ్ధానాలు చేస్తూ,ప్రజల నుండి ఓట్లు దండుకున్న తర్వాత వారి గురించి పట్టించుకోకపోవడం ఇప్పుడే కొత్తగాదు. ఇలా ప్రతిసారీ ధగా పడుతూ సామాన్యుడు మనస్సు స్ధిమితపర్చుకోలేక ఆత్మహత్యలకు గురవుతున్నవారి సంఖ్య రోజు రోజుకు పెరిగిపోతున్నది. సామాన్యుడు స్ధితి మెరుగు పడడంలేదు. మధ్యస్ధాయి కుటుంబీకుల స్ధితిగతులు మారడంలేదు.ప్రభుత్వాలు పారిశ్రామిక ప్రగతిపేరుతో వెంపర్లాడుతున్నాయి.ప్రభుత్వాలు గద్దెనెక్కి రెండేళ్ళకు దగ్గరపడుతున్నా సామాన్యుడికి రెండేళ్లక్రితం వున్న నిత్యవసరవస్తువులు ఆకాశానికెగిరాయి.ధరలను అదుపులోకి తేలేక కేంద్రప్రభుత్వం చతికిలపడింది. ధనవంతునికే పట్టకడుతున్నాయి.జాతీయస్ధాయిలో ఇంధనరేట్లు తగ్గుతున్నా,దానికి తగ్గస్ధాయిలో ఇంకా రేట్లు తగ్గించలేదు. గతంలో ఎక్కువరేట్లకు ప్రజలు అలవాటుపడ్డారని,నామ మాత్రం తగ్గిస్తూ,పెంచుతూ లోపాయకరంగా ఆదాయాన్ని దండుకుంటున్నాయి. ఇక తెలంగాణాలో వ్యాట్ పేరుతో రూ. 2లు వడ్డించగా,ఆంధ్రప్రదేశ్‌లో రూ. 4లు వడ్డించారు.నిత్యవసరవస్తువులు తగ్గాలంటే ట్రాన్స్‌పోర్టుకు అవసరమైన ఇంధనరేట్లు అందుబాటులో వుండాలి.ఇరుగు పొరుగు రాష్ట్రాలైన కర్ణాటక,తమిళనాడులో ఒకలీటరు డీజల్‌కు నాలుగు నుండి ఆరు రూపాయలు మనకంటే తక్కువకు అమ్ముతున్నారు.ప్రభుత్వాలకు ఆదాయం తప్ప ఏమీ పట్టడంలేదు. సంక్షేమపధకాలు, సబ్సిడీ పధకాలు తమ ప్రచారానికి తప్ప సామాన్యునికి తగినంతస్ధాయిలో చేరడంలేదు.ఉదాహరణకు: చంద్రన్న కానుక,గతంలో కిరణ్‌కుమార్ రూ. 1కిలో బియ్యం దీనిపై ప్రభుత్వానికి అంటే ప్రజలపై భారం మోపబడలేదా? కందిపప్పు,చింతపండు,నూనెలు,బియ్యం వంటి రేట్లు ఏస్ధాయిలోకి పెరిగాయో ఒక్కసారి పరిశీనలచేస్తే బోధపడుతుంది.రైతుల ఋణమాఫీకి ఆశపడిన రైతులు ఆయా పార్టీలకు జైకొట్టి నేడు అవి అమలుకాక ఆత్మహత్యలపాలైన రైతులెందరు.ఈ పాపం ఆయా పార్టీలకు అంటదా?

కేంద్ర ప్రభుత్వం సర్వీసుటాక్సు పేరుతో బాదుతున్న బాదుడు సామాన్యుడు చితికిపోవడంలేదా?సామాన్యుడికి ప్రభుత్వాలు తోడ్పాటు కల్గించకపోగా,ఆర్ధికభారం పడేందుకు నానారకాల పన్నులు,టాక్సులు వారిస్ధాయిలో వారు కట్టలేకపోతున్న విషయం ప్రభుత్వ పాలకులకు తెలియదా? జీరో అంకౌంట్ వల్ల సామాన్యుడు తినీ తినక దాచుకున్న డబ్బును ఆర్ధికస్ధాయి పెరిగిందని రికార్డుగా చూపించి దారిద్ర్యరేఖకు దిగువనున్నవారు భారతదేశంలో ఈరేషియోస్ధాయిలో తగ్గిందని చూపడానికికాదా? అంతేకాదు తెల్లకార్డులు,సబ్సిడీపొందే పధకాలను వారికి దూరం చేయడానికి కాదా?

ఏడాదికి మూడు పంటలు పండే మంచి భూములను ఇతరదేశస్థులు పెట్టుబడి పెట్టేందుకు వారికి పొలాలు ధారాదత్తం చేయడం ఎంతవరకు సబబు.పనికిరాని బీడు భూములు ఇచ్చినా ఫర్వాలేదుగానీ,దీనివల్ల పంటల విస్ధీర్ణం తగ్గి,తద్వారా దిగుబడి తగ్గీ,మనకు కావలసిన బియ్యం ఇతర రాష్ట్రాల,దేశాలపై ఆధారపడాల్సి వస్తుందికదా? ఆంధ్రప్రదేశ్‌కు ప్రభుత్వం భూమి నిరర్ధకంగా ఉన్న ప్రాంతంలో రాజధానిని ఎంపికచేసి అభివృర్ధిపర్చవచ్చుగదా?అలా అన్నదాత అయిన రైతునడుము విరగేలా ఫోర్టులకు,విమాశ్రయాలకి,రాజధాని నిర్మాణం పేరుతో లాక్కొంటే భవిష్యత్తు ఏమిటన్నది ఆలోచించరా?కేవలం స్వార్ధం.స్వార్ధం.దీనితో భవిష్యత్‌తరాలకు చరిత్రహీనుగా నేటి పాలకులు మిగిలిపోరా? ఐదేళ్ళకోసారి మనలను ఏదో పేరుతో మభ్యపెట్టి ఓట్లు వేయించుకొనేవారు ఈ ఐదేళ్ళు వారిచేతిలో పిచ్చోడి చేతిలో రాయిలా మనం అనుభవించాల్సిందేనా? అందుకే రెఫరెండం వుంటేకానీ రాజకీయనాయకులకు, రాజకీయపార్టీలకు భయం కలుగదు. వళ్ళు దగ్గరపెట్టుకొని ప్రజల సంక్షేమ ధ్యేయంతోనే ముందుకు సాగుతారు. ఇదిరావాలంటే మనవైపునుండి రెఫరెండంకోసం డిమాండ్ తప్పనిసరి.

**- ఓరుగంటి మల్లిక్, సంపాదకులు.**

## ప్రపంచబ్యాంకు వాణిజ్యబ్యాంకు దృష్టిలో ఆంధ్రప్రదేశ్‌కు రెండవస్ధానంపై వచ్చిన మతలబు

కే.పి.యం.జి అనే సంస్ధ ఇచ్చిన రిపోర్టు ఆధారంగా వరల్డ్‌బ్యాంకు ఏ.పికి రెండవ ర్యాంకు ఇచ్చింది.(నిజానికి పరిశ్రమల పెట్టుబడిలో తమిళనాడు ప్రధమస్ధానంలో వుండా,గుజరాత్ రెండవ స్ధానంలో వున్నాయి.) కానీ వరల్డ్ బ్యాంకు మాత్రం పెట్టుబడులకు అనువైన రాష్ట్రాల్లో తమిళనాడుకు 12వ స్ధానం,తెలంగాణాకు 13వ స్ధానం ఇచ్చింది.మహారాష్ట్ర 8వ స్ధానంలో,కర్ణాటక 9వ స్ధానంలో వున్నది. హైదరాబాద్ వున్న తెలంగాణాకు 13వ స్ధానం ఇవ్వడం ఆశ్చర్యం.దానికి కారణాలు:-భూమి కేటాయింపులునిర్మాణ అనుమతులివ్వడం,పర్యావరణ సంబంధిత సమస్యల్లో పారిశ్రామిక వేత్తలకు సహకరించడం,కార్మిక చట్టాలను సరళీకరించడం,మౌలిక వసతులను సమకూర్చడం,పన్నురాయితీలు ఇవ్వడం నిర్వాహణను సులభతరం చేయడం వంటి అంశాలను ర్యాంకులకోసం ప్రపంచబ్యాంక్ పరిశీలించింది. 1995 నుండి 2004లో బాబు సి.యం.గా ఉన్నప్పుడు ప్రపంచబ్యాంకు జీతగాడు బాబు అని మిగతా రాజకీయపక్షాలు ముద్దుగా పిలిచేవి.వరల్డ్ బ్యాంకు ఏది అడిగినా ఎలాంటి కండిషన్ పెట్టినా ముందూ వెనుకా ఆలోచించకుండా ఒప్పుకొనేది బాబే.రైతులను గానీ,కార్మికులను గానీ పట్టించుకోకుండా భూములిస్తాడు అని బ్యాంకు అభిప్రాయం.**ఇండియాలో 15లక్షల ఎకరాల భూమి సేకరించి ఇస్తామని చెప్పింది బాబు ఒక్కడే.**జయలలితకానీ,కే.సి.ఆర్ కానీ వరల్డ్ బ్యాంకు ముందు వంగి వంగి దండాలు పెట్టేరకం కాదు. ఇక గుజరాత్ అంటారా? అది ప్రధాని రాష్ట్రం కదా! దీన్ని అనుకూల మీడియా దప్పుకొడుతుంది.

# అగ్రవర్ణాలవారికీ రిజర్వేషన్లు కావాలి ! -రౌండ్‌టేబుల్ డిమాండ్





విజయవాడ: అగ్రవర్ణాల వారికీ రిజర్వేషన్లు ఇవ్వా లని డిమాండ్ చేస్తూ సెప్టెంబరు నెలలో విజయవాడలో బ్రాహ్మణ,కమ్మ,వైశ్య, రెడ్డి,కాపు,క్షత్రియవంటి కులాలవారితో ఆల్ ఇండియాబ్రాహ్మిణ్ ఫెడరేషన్ మాజీ అధ్యక్షులు కోట శంకరశర్మ అధ్యక్షతన **"రైండ్‌టేబుల్ సమావేశం"** సెప్టెంబర్ 8వతేదీన నిర్వహించారు. బి.సి.లకు,మైనార్టీ రిజర్వేషన్లకు తాము వ్యతిరేకం కాదని,అయితే అగ్రవర్ణాలవారిలో ఆర్థికంగా వెనుకబడినవారికి దిక్కులేని పరిస్థితి ఏర్పడిందని ఇలా కొందరికే రిజర్వేషన్ విధానం కొనసాగడంవల్ల అగ్రవర్ణాలవారు విద్యా,ఉద్యోగ,ఉపాధిని కోల్పోతున్నారని వారు వాపోయారు. ఆల్ ఇండియా బ్రాహ్మిణ్ ఫెడరేషన్ ఆంధ్రప్రదేశ్ యువజన అధ్యక్షులు,ద్రోణంరాజు రవికుమార్,ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘాలసమాఖ్య ప్రధానకార్యదర్శి సతీష్‌శర్మ పాల్గొనగా,విజయవాడకు చెందిన రెడ్డి,శెట్టి, కాపు,క్షత్రియ సంఘాల ప్రతినిధులు ఈ రౌండ్‌టేబుల్ సమావేశానికి హాజరయ్యారు. ఈ సమావేశ అనంతరం రాష్ట్రంలో ఈ విషయంపై పెద్ద చర్చే జరిగింది. ఎలక్ట్రానిక్ మీడియావారు దీనిపై ప్రత్యేక ఫోకస్ ఇచ్చాయి.కాగా అనంతపురంలో కూడా ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవాసంఘసమాఖ్య అధ్యక్షులు జ్వాలాపురి శ్రీకాంత్‌శర్మ కూడా **"మాకూ రిజర్వేషన్లు కావాలి"**అన్న నినాదంతో బ్రాహ్మణ,వైశ్య, రెడ్డి,కాపు,బలిజ,క్షత్రియ కులస్థులతో ఒక సమావేశం నిర్వహించారు.పలువురు ఈ సమావేశానికి హాజరై రిజర్వేషన్ల విధానం పున:పరిశీలించాలని కోరారు.




## పేద బ్రాహ్మణుల ఉన్నతవిద్యకు పథకం


ఈనాడు, హైదరాబాద్: నిరుపేద బ్రాహ్మణ విద్యార్థులకు ఉన్నత విద్య అభ్యసించడానికి భారతీ విద్యా పథకం కింద అవకాశం కల్పిస్తున్నట్లు బ్రాహ్మణ కార్పోరేషన్ ఎండీ వెంకట్ చల్లపల్లి తెలిపారు. 2015-16 విద్యా సంవత్సరానికిగాను ఈ నెల 30వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

ఈనాడు మంగళవారం సెప్టెంబరు 29, 2015 ఒంగోలు 13

**పేద బ్రాహ్మణుల ఉన్నత విద్యకు పథకం సెప్టెంబరు 30వతేదీన ముగుస్తుందని 29వతేదీన "ఈనాడు"లో ప్రెస్‌నోట్. ఈ విషయం రికార్డుల కోసమా? ఇది కార్పొరేషన్‌వారి చిత్తసుద్ధికి నిదర్శనమా?**



**పశ్చిమగోదావరిజిల్లాలో సెప్టెంబరులో పట్టిసీమ ఎత్తి పోతల పథకం ద్వారా నీరు విడుదలకు సంకేతంగా పంప్‌హౌస్ వద్ద బూట్లతో కొబ్బరికాయను కొడుతున్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు.మన ప్రతిపక్షనేత జగన్ తిరుమల వెళ్ళినపుడు ఆయన సాంప్రదాయదుస్తులకు భిన్నంగా వెళ్ళి విదాదస్పదుడయ్యారు.**
**ఇది మన పొలిటికల్ వారి స్ట్రేటజి. ఇదీ మనదౌర్భాగ్యం!**





మనలో చాలామందికి "మా తెలుగు తల్లికి మల్లెపూదండ" పాటను ఎవరు పాడారో ఆవిడ ఎలా ఉంటుందో తెలియదు. ఈ పాట పాడినది టంగుటూరి.సూర్యకుమారి గారు... టంగుటూరి . ప్రకాశం పంతులు తమ్ముడు కుమార్తె ఈవిడ.

# మహిమాన్విత శ్రీమత్ బాల త్రిపుర సుందరిదేవి వెలసియున్న త్రిపురాంతక క్షేత్రం




ఆంధ్రదేశంలో ప్రకాశంజిల్లాలో నెల కొనియున్న త్రిపు రాంతకం ప్రఖ్యాత శైవ క్షేత్రం గానూ, అత్యంత మహిమా న్వితమైన శాక్తేయ క్షేత్రం గానూ శ్రీశైల పుణ్యక్షేత్రానికి తూర్పు ద్వారం గానూ, పురాణాల యందు ప్రశస్తించ బడినది. తంత్ర గ్రంథాలలో సహితం త్రిపురాం తక క్షేత్రము యొక్క ఔన్నత్యం వర్ణించబడినది. ఎందరో సిద్ధులు ఈ క్షేత్రంలో సాధనలు చేసి ఫలితాలను సాధించిన చరిత్రలు కలవు. తంత్ర సాధకులు, మంత్రోపాసకులు నేటికీ బాలాత్రిపుర సుందరిమాతను ఆశ్రయించి,అర్చించి ఉపాసనా ఫలాలను పొందు తున్నారు. అనుష్ఠానపరులు మంత్రోపాసకుల స్వానుభావాలు కోకొ ల్లలు. ఈ క్షేత్రంలోని కుమార గిరిపై ఆవిర్భవించిన పార్వతీదేవి సహిత శ్రీత్రిపురాంతకేశ్వరస్వామి, యీ గిరికి పడమర దిక్కున వున్న తటాకములో స్వయంభువై కొలువున్న శ్రీమత్ బాలాత్రిపుర సుందరీమాత తమను ఆశ్రయించిన భక్తులను సర్వదా రక్షిస్తూ వారికి అభీష్టసిద్ధిని ప్రసాదిస్తూ యిష్టదేవతై భక్తులకు నిత్య సేవలను స్వీకరిస్తున్నారు.

సాక్షాత్తూ వ్యాసభగవానుడు స్కంద పురాణంలో త్రిపురాం తక క్షేత్ర మహాత్మ్యాన్ని, ఔన్నత్యాన్ని కొనియాడారు. స్కాంద పురాణం, బసవ పురాణం, పండితారాధ్య చరిత్ర శివతత్వ సారము, రసరత్నా కరము, నాగార్జున తంత్రము వంటి అనేక ప్రామానిక గ్రంథాలలో త్రిపురాంతక క్షేత్ర ప్రాశస్త్యము, ఔన్నత్యము వర్ణించబడినది. యజు ర్వేదంలోని రుద్రాధ్యాయంలో త్రిపురాంతకుని నామ ప్రస్తావనను బట్టి ఈ క్షేత్రం వేదకాలము నాటిదని పండితుల అభిప్రాయం.

ఈ క్షేత్రాన్ని పరశురాముడు,శ్రీరామచంద్రుడు,ఆంజ నేయస్వామి, విశ్వామిత్రుడు దర్శించిన తార్కాణాలు, పురాణాల ద్వారా తెలుస్తున్నది. ఇచ్చటి కుమారగిరిపై శ్రీరామచంద్రుడు రామ లింగాన్ని, ఆంజనేయస్వామి మారుతి లింగాన్ని, విశ్వామిత్ర మహర్షి ఉగ్రేస లింగాన్ని ప్రతిష్ఠించి అర్చించినట్లు చారిత్రక సమాచారం, కుమారగిరి చుట్టూ ఎన్నో శివాలయాలు నిర్మించబడినట్లు స్థల పురాణం తెలియజేస్తున్నది. ఇష్టకామేశ్వరాలయం, లక్ష్మీచెన్నకేశ వాలయం, పాపనాశనేశ్వరాలయం, వృశ్చిక మల్లేశ్వరాలయం వీటి లో ముఖ్యమైనవి.

1999వ సంవత్సరములో శ్రీశైల దేవస్థానము వారు త్రిపురాంతక క్షేత్రమును దత్తత తీసుకున్నారు. తరువాత 2001వ



సంవత్సరంలో త్రిపురాంతకేశ్వరుని పున:ప్రతిష్ఠ గావింపజేశారు. ధ్వజ ప్రతిష్ఠ,ఆలయ శిఖర ప్రతిష్ఠ, రాజ గోపుర కళశప్రతిష్ఠ, బాలా త్రిపుర సుందరి అమ్మవారి ఆలయ శిఖర పున: ప్రతిష్ఠలు జరిపించి కుంభాభి షేకాన్ని నిర్వహించడం ద్వారా జీర్ణోద్ధ రణ గావించారు. భక్తులు స్వామి వారిని,అమ్మవారిని దర్శించి సేవిం చుకొనే భాగ్యం లభించింది.

ఈ క్షేత్రం విజయవాడ - కర్నూలు స్టేట్‌హైవేపై వినుకొండకు 35 కి.మీ.,దూరంలోనూ, మార్కాపురం నుండి 45 కి.మీ., దూరంలో ఉన్నది. విశాఖ పట్టణం,తుని,రాజమండ్రి, కాకినాడ ,విజయవాడ, మంగళగిరి,నరసరావుపేట, వినుకొండ, మొదలైన పట్టణాల నుండి త్రిపురాంతకం మీదుగా శ్రీశైలానికి బస్సు సౌకర్యం కలదు. శ్రీశైలం దర్శించు యాత్రికులు తిరుగు ప్రయాణంలో ఈ క్షేత్రాన్ని దర్శిస్తారు. వీరుగాక స్వంత కార్లతో, ఇతర వాహనాలలో వచ్చి దర్శించేవారు అనేకం.ప్రతి సోమ,శుక్రవారాలలోనూ, పౌర్ణమి, మాసశివరాత్రి పవిత్ర దినాలలో యాత్రికులు ఈ క్షేత్రాన్ని వేలాదిగా దర్శిస్తారు.

అమ్మవారిక్షేత్రంలో నిదురచేసివెళ్లే సాంప్రదాయం అనాది గా వుంది. రోగులు, సంతానాన్ని కోరేవారు. సమస్యా బాధితులు **ప్రతి పౌర్ణమినాడు** అమ్మవారి ప్రాంగణంలో ప్రదక్షిణలు చేసి నిదుర చేస్తారు.

**<u>శ్రీశైల క్షేత్రానికి గల నాలు ప్రధాన ద్వారాలు -</u>**

**<u>ఉపద్వారాలు ప్రధానద్వారాలు:</u>**



త్రిపురాంతకం - తూర్పు ద్వారం
ఉమా మహేశ్వరం - ఉత్తర ద్వారం
అలంపురం - పశ్చిమ ద్వారం
సిద్ధపటం - దక్షిణద్వారం

**<u>ఉపద్వారాలు:</u>**


ఎలేశ్వరం - ఈశాన్య ద్వారం
సంగమేశ్వరం - వాయువ్య ద్వారం
పుష్పగిరి - నైబుతి ద్వారం
సోమశిల - ఆగ్నేయ ద్వారం

**<u>శ్రీబాలా త్రిపుర సుందరి ఆలయం</u>**

కుమారగిరి సమీపంలో నేడు చెఱువుగా చెప్పబడుతుండే ప్రాంతంలో **కదంబవన** మధ్యంలో శ్రీబాలాత్రిపుర సుందరీదేవి ఆలయం ఉంది. ఈ దేవాలయంలో ప్రతి అంశమూ విశిష్టమైనదే. సాధారణంగాఅన్ని దేవాలయాల గర్భగుడులపై ఉండే నిర్మాణ

మిగతా ప్రక్కపేజీలో . . .

9వ పేజీ తరువాయి . . .



శైలికన్నా ఈ ఆలయం గర్భగుడిపై ఉన్న గోపుర నిర్మాణ శైలి వేరు. గర్భగుడిపై రాజగోపుర నిర్మాణ శైలిలో గోపురం ఉన్నది.

**"త్రిపురాంతక పీఠేచ దేవి త్రిపురసుందరీ"** అని శాస్త్రాల్లో కీర్తింపబడ్డ త్రిపురసుందరీ పీఠం ఇచటనే యున్నది. ఈ పీఠం ఎంతో విశిష్టమైనదని పెద్దలు చెప్పుదురు.

శ్రీమాత స్వయంగా స్వయంభువుగా ఆవిర్భవించిన దివ్య ప్రదేశమే శ్రీత్రిపురాంతక పీఠం. ఈ త్రిపురాంతక పీఠంలో అమ్మవారుశక్తి నిర్గుణ శిలాకారంలో **ఆవిర్భవించిరి.**

**త్రిపురాసుర సంహార సమయంలో త్రిపురాసురులను చంపడానికి శివుడు అశక్తుడై, ఈ తల్లిని ప్రార్థిస్తే ఆమె శివధనస్సు నావేశించి త్రిపురాసుర సంహారం చేసిందని ఋగ్వేదంలోని 10వ మండలంలో 125వ సూక్తంలోని 6వ మంత్రం చెపుతున్నది.**

శ్రీబాలా త్రిపుర సుందరి ఆవిర్భవించిన చిదగ్నికుండము. ఈ చిదగ్నికుండాన్నే స్థానికులు **నడబావి** అంటారు. ఇచట అమ్మవారు ఉత్తరాభిముఖంగా ఉంటుంది. ఈ చిదగ్ని గుండంలోకి దిగాలంటే తొమ్మిది మెట్లు దిగాలి. ఒక్కొక్క మెట్టు ఒక్కొక్క అవరణకు ప్రతీక.

ఈ మెట్లకు అధిదేవతా ప్రత్యధిదేవతలున్నారు. ఆ తొమ్మిది మెట్లు దిగిన తర్వాత చిదగ్ని గుండంలో బిందుస్థానంలో శ్రీబాలాత్రిపుర సుందరి అమ్మవారు నిర్గుణ శిలాకారంలో ప్రకాశిస్తూ ఉంటుంది. ఇచట ఆమె నిరాకారియై సామాన్యులకు దర్శనమిస్తూ ఉంటుంది. కానీ దివ్యచక్షువులు గల ఋష్యాదులకు మాత్రం అరుణకిరణములలో పుస్తాక్షమాలా వరదాభయ హస్తములతో దర్శనమిస్తుంది.

ఆ తల్లి ముందట సామాన్య జనారాధన కోసమై ఒక విగ్ర హాన్ని ప్రతిష్ఠించారు. సర్వాలంకారిణిఅయిన ఆమెకు, వెనుక ఉన్న ప్రధాన శిలకు ముందు ప్రతిష్టించిన అమ్మవారికి మధ్యభాగంలో తెల్లని రాతిపై శ్రీబాలాయంత్రము ప్రతిష్ఠితమై యున్నది. ముందు విగ్రహమునకు వెనుక రాతికిరీటము నమర్చుటచేత ప్రస్తుతం బాలా యంత్రము కానరాక యున్నది.

ఈ తల్లిని నూటాఒక్క శక్తులు నిరంతరం సేవిస్తూ ఉం టాయని శ్రీశైలఖండంలో వ్యాసుల వారు సెలవిచ్చారు. చిదగ్నికుండం నుండి బయలకు వచ్చేటప్పుడు మెట్లకిరువైపుల రెండు మంటపాలు న్నాయి. వాటిని సిద్ధిమంటపాలని పిలుస్తారు. ఈ మంటపాల్లో కూర్చు ని తదేక దృష్టితో మంత్ర జపం చేస్తే సర్వసిద్ధి కలుగుతుందని తత్వ జ్ఞులు వెల్లడించారు.

ఆ తరువాత మెట్లు దాటి బయటకు వస్తే శ్రీచక్రమండప మున్నది. ఈ మండపంలో శ్రీచక్రపాదుకలున్నవి. ఆలయంలో జరిగే లౌకికార్చనలన్నియూ ఈ శ్రీచక్రపాదుకలకే జరుగుతుంటాయి. భక్తులందరూ కుల మత వర్ణ వర్గ విచక్షణ లేకుండా ఈ శ్రీచక్ర పాదుకలను పూజలు, అర్చనలు చేస్తూ తమకోర్కెలు తీర్చుకుంటారు. శ్రీచక్రపాదులకు, చిదగ్న గుండంలోని అమ్మవారి ప్రధానమూర్తికి తంత్ర సంబందమైన అనుసంధానం చేయబ డిందని పెద్దలంటారు. ధన సంబంధమైన కోర్కెలు గలవారు రక్తవర్ణంలోను, విద్యార్థులైన వారు తెల్లని కాంతిరూపంలోను, శత్రువిజ యం కావలసినవారు నల్లని స్వరూపంతోను అమ్మవారిని ధ్యానించాలంటారు.

శ్రీ చక్రపాదుకలకు వెనుక భాగంలో శ్రీసిద్ధేశ్వరస్వామి వీటినే "**గురుపాదుక**" లంటారు. శ్రీవిద్యా సంప్రదాయంలో ఈ గురుపాదుకల కెంతయో ప్రాధాన్యమున్నది. శక్తి ఆలయంలో శక్తి ఆలయాల్లో శ్రీగురుపాదుకలున్నది ఈ ఆలయంలోనే. శ్రీగురుపాదుకల ప్రక్కనే బ్రాహ్మీలిపిలో గురు పాదుకా మంత్రమున్నది. ఈ గురుపాదుకలు కూడా ఇచట మేరు రూపంలోయున్నవి. ఈ శ్రీచక్ర మండపం లోనే నైఋతిమూలలో శ్రీదక్షిణామూర్తి లింగ మున్నది. ఈ స్వామికి ప్రతిదినం అభిషేకం అర్చనలు జరుగుతుంటాయి. అమ్మవారి శ్రీచక్రమండపందాటి ఉత్తర ద్వారంగుండా బయటికి రాగానే **శ్రీఛిన్నమస్తాదేవి"** దర్శన మిస్తుంది, ఒక చిన్నమంటపంలో ఈ దేవి కొలువు దీరియున్నది, ఈమెకే ప్రచండచండిక అని, వజ్రవైరోచని అని పేర్లున్నవి. ఈమె అమ్మవారి సర్వసైన్యాధక్ష్యు రాలట. ఈ తల్లి దశమహా విద్యలలో ఆరవ మహావిద్య ఈ ఛిన్నమస్తాదేవిని ఉపాసిస్తే కలిగే ఫలితాన్ని **యామళము** అనే గ్రంథంలోఉన్నది. పుత్రులులేని వారికి పుత్రులు, ధనం లేని వారికి ధనం కలుగుతాయి. ఆలయంలో చతుష్షష్ఠి యోగినీ మూర్తులు దర్శనమిస్తారు. నేడు ఆ మూర్తుల విగ్రహములలో చాలాభాగము భిన్నమై అచటచట పడియున్నవి. ఆ శక్తి కళలు మాత్రము నేటికీ క్షేత్రమునందు సంచారము చేయుచున్నవి. ఇది ఎందరికో అనుభవైకవేద్యము. ప్రతి శక్తి ఆలయములలో సర్వ సాధారణములైన సింహవాహము, ధ్వజ స్తంభము ఈ ఆలయములో లేకపోవుటవలన ఇది అత్యంత ప్రాచీన దేవాలయ మనియూ, ఈ అమ్మవారు మానవ ప్రతిష్ఠిత కాదనియు స్వయంభువమనియూ తెలియు చున్నవి.



గర్భాలయమున ఒక రక్తపాత్రయు, సామాన్య జనులందరికి ఈశాన్య భాగమున ఒక రక్తపాత్రయు (రాతి తొట్టెయు) దానికి రెండడుగుల దూర ములోయూపస్తంభమునూ యున్నవి.

యూపస్తంభము పై సంస్కృత భాషలో శాసనము కూడా యున్నది. యూపస్తంభము పై శాక్తేయ చిహ్నమైన త్రిశూలమును దానికి ఇరువైపుల సూర్య చంద్రులునూ యున్నారు.

ఇచట రక్తపాత్రకు "**ఉగ్రపాత్రమని**" మరియొక పేరు కనబడుచున్నది. ఇది 1/2 అడుగులోతు 2 అడుగుల వ్యాసము గలది. ఈ ఉగ్రపాత్ర (రాతితొట్టి)లో ఎన్ని దున్నపోతులైనా బలిఇచ్చి ఒక్కొక్క దున్నపోతుకు కడివెను నీరుపోసిననూ అరక్త

**మిగతా ప్రక్కపేజీలో . . .**

10వ పేజీ తరువాయి . . ..

పాత్ర నిండదు. నేటికీ ఈ విషయము ప్రత్యక్ష నిదర్శనము.



ఈ అమ్మవారిని సాక్షాత్తు వ్యాసుడే **"దేవతాగ్రణి"** అని సంభోధించాడు. శ్రీబాలాత్రిపుర సుందరీ అమ్మవారికి విహార స్థానములు మరియూ అత్యంత ప్రీతికరము లైన కదంబ వృక్ష సమూహము ఆలయ సమీపమందున్నవి. అతి సున్నితములైన రక్తవర్ణ ప్రభలతో నొప్పెడు **ఈ కదంబ పుష్పములు శ్రీదేవికి మిక్కిలి ప్రీతి కలిగించును. ఈ కదంబ పుష్పములతో పూజిం చిన అమ్మ మిక్కిలి సంతోషించును.** అందుకే లలితా సహస్ర నామము లలో అమ్మవారిని **"కదంబ కుసుమ ప్రియాయై నమ:"** అని వశిన్యాది వాగ్దేవతలు కీర్తించిరి.

**"కదంబకాననావాసా" కదంబ నామక, కల్ప వృక్ష యుక్తం యత్కాననం వనం తత్రగృహం యస్యా: సాతథా** ఈ కదంబ వృక్షములను విధివిధానముతో పూజించి ఆవృక్షముల క్రింద కూర్చుండి అంతర్ముఖుడై శ్రీదేవిని సమంత్రకముగా నుపాసించిన వానికి సకల సిద్ధులు చేకూరునని శ్రీశైల ఖండము చెప్పుచున్నది. సామాన్యులైననూ **"లలితా సహస్రనామము, బాలా త్రిశతి మొదగు స్తోత్రములు ఈ వృక్షముల క్రింద కూర్చుండి చేసినచో వారికి సకల కోర్కెలు తీరి శ్రీదేవి దివ్యానుగ్రహమును పొందెదరు.**

**<u>వీరశిలలు:</u>–** ఈ ఆలయములో ప్రత్యేక స్థానము నాక్రమించినవి వీర శిలలు. అమ్మవారి ఉత్తరద్వారమున కెదురుగా నున్న శిల్పములలో అధిక భాగము వీరశిలలే (ఈ శిలలోనే కొన్ని శక్తి విగ్రహములున్నవి). ఈ శిలలు భక్తుల వీరకృత్యములను ప్రతిబింబిస్తూ ఒకప్పుడు ఇచట వీరా రాధన జరిగెడిదనడానికి తార్కాణంగా నిలిచియున్నవి. ఇందులో ఎక్కువ భాగము స్త్రీ శిల్పములే. పొడవైన జడలతో గొప్ప కేశపాశములతో, బహు ఆభరణములతో నొప్పుచు కత్తులను, బల్లెములను తలలో, గుండెలలో, కుతుకలలో, తొడలలో పొడుచు కొనుచు సజీవములాయున్నట్లు నిలిచియున్నవి.

అమ్మవారి దేవాలయమునకు వెళ్ళు తారురోడ్డు ప్రక్కన ప్రస్తుత **"ఆనందనిలయ"** సమీపంలో బయట బాలమ్మ ఆలయమున్నది. దీనినే **అపరాధేశర్వీ ఆలయమని** కూడా అంటారు. ఆలయము పూర్తిగా శిధిలమైపోయి అవశేషములు మాత్రమే యుండగా ఈ ఆలయము కట్టించి ఇటీవల అచ్చట బాలాత్రిపురసుందరి విగ్రహమును ప్రతిష్ఠించి యున్నారు. చెరువు పూర్తిగా నిండియున్నప్పుడు చిదగ్ని గుండములోని అమ్మవారు పూర్తిగా నీటిలో మునిగిపోవుటయేగాక ఆలయ మంతయు నీటిమయమగును. అప్పుడు అమ్మవారి దర్శనముండదు. గావున మ్రొక్కు బడులు, లౌకిక పూజలు, బలిహారములు అన్నియూ బయటి బాలమ్మకే జరుగుచుండును.

ఈ ఆలయమునకు దగ్గరలోనే **"చింతామణిగుహ"** భైరవగిరికి వెనుక వైపున యున్నది. (కొందరు బయటి బాలమ్మ గుడియే **"చింతామణి గుహ"** అందురు) అమ్మవారు **"చింతామణి గుహాంతస్థ"** కదా.

బయటి బాలమ్మ ఆలయ సమీపములో పూర్వము లక్ష్మీ గణపతి ఆలయముండెడిది. ఆ ఆలయము కాలగర్భములో కలిసిపోయినది. కేవలం గోడల ఆనవాళ్ళు మాత్రమే యున్నవి. అమ్మ అనుగ్రహంతో పెద్దల సంకల్ప బలంతో కె.యల్ సత్యనారాయణ, అప్పటి ఎమ్.ఆర్.ఓ. త్రిపురాంతకం వారు అచట నొక భవ్యమైన ఆలయమును మరలా కట్టించి **"కార్యసిద్ధి గణపతి"** అను పేరుతో గణపతిని ప్రతిష్ఠించి యున్నారు.

సమీపంలో ఇటీవల గుంటూరు వాసుదేవ మూర్తి (శ్రీశ్రీశ్రీ పరసుఖానందనాధ) **పంచముఖ ఆంజనేయస్వామిని** ప్రతిష్ఠించి యున్నారు. అమ్మవారికి వెనుక భాగంలో **"<u>వైఢూర్య శిఖరము</u>"**అను కొండ గలదు. మిక్కిలి విశిష్టమైన ఈ కొండపై నిశ్చల ధ్యాన నిమగ్నులైన వారికి సర్వ రోగములు నశించి శీఘ్ర సిద్ధులు గులుగునని శ్రీశైలఖం డము తెలుపుచున్నది. ఈ పర్వతముపై అతి విచిత్రమైన తెల్లని రాతి వరుస గలదు.

**<u>వాల్మీకము (పుట్ట):–</u>**

శ్రీబాలా త్రిపుర సుందరీదేవి ప్రధాన ఆలయం చుట్టూగల చెరువు కట్టపై ఆగ్నేయ భాగమున ఒక పుట్ట గలదు. అందు మహా సర్ప మొకటి నివసిం చుచున్నది. ఇచట కూడా సంతానార్ధులు, నాగదోషము గల వారు పూజలు చేయుచు తని బోయుచు పుట్టకోనలో పాలుపోయుచు, పొంగళ్ళు సమర్పించు చుందురు. పుట్టలోని సర్పము రాత్రివేళలో అమ్మవారి చిదగ్ని గుండము లోనికి వెళ్ళి అమ్మవారికి సేవచేసు కుని తిరిగి వచ్చు చుండును.



**<u>ఈశ్వరుని తలగుడ్డ:–</u>** ఈ అమ్మవారి ఆలయ సమీపములో ఒక పెద్ద తెల్లని గుండు (పలుగురాయి వంటిది) ఉండేది. దీనిని స్థానికులు **"ఈశ్వరుని తలగుడ్డ"** అంటుంటారు. కాని ఇది ఒక మహిమాన్వి తమైన శిల. **ఇది కాలగర్భములో చెరువులో కూరుకుపోయి నేడు కనబడకయున్నది.**

త్రిపురాంతక స్వామికి పశ్చిమంగా నాలుగు క్రోశముల (13 కి.మీ) దూరంలో మణిపల్లె (కుందంపల్లె) అనే గ్రామం ఉంది. దాని పడమర ఒక కొండ ఉంది. దానికి పశ్చిమభాగంలో ఒక ద్వారం ఉంది. దానిలోనికి పూర్వాభిముఖుడై ప్రవేశించి తరువాత దక్షిణంగా వెళ్ళాలి. అచట పది ధనస్సుల (సుమారు 40 అడుగుల) దూరంలో మండుచుండే కాంతులు కనిపిస్తాయి. అచట ఉన్న మామిడి పండ్ల వంటివి రాళ్ళు తీసుకొని గుడ్డలో మూట కట్టాలి. ఆ గుడ్డ ఎర్రగా తయారౌతుంది. ఆ గుడ్డను పాలల్లో వేయాలి. ఈ పాలు ఎర్రగా మారుతాయి. ఆ పాలను సాధకుడు తాగాలి. ఇట్లు వారం రోజులు త్రాగితే ఆ మనుష్యుడు

మిగతా ప్రక్కపేజీలో . . .

11వ పేజీ తరువాయి . . . . .

వజ్రసమాన శరీరుడౌతాడు. ఎక్కువ కాలం జీవిస్తాడు.

త్రిపురాంతక స్వామికి ఉత్తర భాగంలో **కోకిలాబిలం** ఉంది. ఆ బిలం అన్ని లోకాల్లోనూ ప్రసిద్ధమైనది. సాధకుడు వమనరేచనములను చేసు కొని శుద్ధుడై తరువాత అందులో ప్రవేశించాలి. అందు లో పది ధనస్సుల దూరం (40 అడుగుల దూరం)లో కోకిలాకారంలో రాళ్ళు ఉంటాయి. వాటిని తీసుకోవాలి. ఆ రాళ్ళ వెనుక నువ్వులను ఉంచితే అవి వెంటనే పగులుతాయి. ఇట్టి నిదర్శనము చూచుకొని ఆ రాళ్ళను ఒక దానితో ఒకటి రాసి పాలల్లో వేస్తే ఆ పాలు వెంటనే నల్లగా అవుతాయి. ఈ పాలను కంఠం వరకూ తాగాలి. అప్పుడు సాధకుడు దివ్య శరీరం పొందినవాడై తెల్లజుట్టు, ముడతలు శరీరం పోయిన వాడై ఎట్టి రోగములేనివాడై మూడు బ్రహ్మ దినములు జీవించి భూమిలోని నిధి నిక్షేపాది రహస్యములను తెలుసుకొని మహా బలవంతుడై వాయువేగము గలవాడగును.

త్రిపురాంతకదేవునికి తూర్పు దిక్కులో ఒక యోజన దూరంలో (4 క్రోసులు – 13 కీ.మి) **స్వర్గపురి** అనుపేరుగల దేవుడు గలడు. అచట దేవుని ముందుట జానుమాత్రం భూమిని త్రవ్వినట్లైతే అచట ఖరస్పర్శ గలిగిన రాళ్ళు కనిపించును.

త్రిపురాంతక దేవాలయానికి పశ్చిమ భాగంలో అర్థయోజన (2 క్రోశములు 6 కీ.మీ) దూరంలో **బిల ద్వార** మున్నది. దానిలో మూడు ధనస్సుల (12 అడుగులు) దూరం వెళితే అచట నల్లని **ఖర్జూరవృక్షం** కానవచ్చును. ఆ పండ్ల యొక్క రసం త్రాగిన యెడల క్షణకాలము మూర్ఛవచ్చును. ఆ తర్వాత సిద్ధి గలిగి సూర్యచంద్రాదులున్నంత వరకు (ఎక్కువ కాలం అని అర్థం) జీవిస్తారు.

**<u>నృశింహబిలం:–</u>** గుండికానదికి (గుండ్లకమ్మకు) తూర్పున ఒక కొండ యున్నది. అక్కడ చంద్రమౌళీశ్వరుని ఆలయం కలదు. దానికి దగ్గరగా కాశికేశుడు, ఒక కోనేరు, ఒక బిలము ఉన్నాయి. ఆ బిలాన్నే నృశింహబిలం అంటారు. అందులో సిద్ధమణులున్నాయట. దానిలోపలికి వెళ్ళినవారికి యోగ సిద్ధి కలుగుతుందట. ఆ గుహ ద్వారాన్నుండి వెళితే కాశీకి వెళ్ళ వచ్చునట. ఆ మార్గాన వెళ్ళిన వానికి ఈశ్వరత్వం కలిగి సిద్ధులతో స్నేహం కలుగుతుందట.

**<u>మణికర్ణికాతీర్థము:–</u>**

ఈ తీర్థరాజము కోకిలా బిలానికి దగ్గరగా యున్నది. వీని మహిమ అసమానము, అమోఘము, అనంతము, అప్రమేయము అయివున్నది.

ఇంకా ఈ క్షేత్రంలో ధూర్జటీశ్వరము, రామే శ్వరము, వృద్ధశైలము, ఉత్తరేశ్వరము, కేదారేశ్వ రము, కన్యాసిద్ధేశ్వరము,




గౌదీశ్వరము సప్తకోటీశ్వ రము, మండూకేశ్వరం, కుండి ప్రభా తీర్థం, సహస్ర లింగ స్థలం, సంగమేశ్వరం, కపిలేశ్వరం, స్కంధ సోమేశ్వరం, పరశురామేశ్వరం, భ్రమరేశ్వరం, మణికర్ణేశ్వరం,ముక్తీశ్వరం,తులాసిద్ధేశ్వరం, శ్రీకర్ణేశ్వరం, రుద్రాక్ష శైలము, విభూతికొండ, ధర్వేశ్వరము, పూర్ణిమేశ్వరము, మోక్షగుండము, మొదలైన మహా తీర్థములు అనంతములు, అప్రమేయములు అయిన ఫలము నిచ్చును అని స్కాంధ పురాణం తర్గత శ్రీ శూల ఖండము పేర్కొనుచున్నది.

కానీ ఈ ప్రదేశములన్నియూ యీనాడు గుర్తించుట మిక్కిలి కష్టముగా యున్నది. ఈక్షేత్ర జీర్ణోద్ధరణ జరిగిన తదుపరి దీనిపై ప్రత్యేక పరిశోధన జరగవలసి యున్నది. ఈ క్షేత్రమంతయూ రాక్షస తుల్యులగు వారిచే గుప్త నిధులున్నవను భ్రమతో శిధిలములు చేయబడు చేతను, పల్నాటి యుద్ధము, కొంత మంది దుర్మార్గుల వలననూ, దండయాత్రల వలననూ పాడు చేయబుడట చేత శాసనాది ఆధారములు దప్ప గుర్తించు టకు ఇంకొక అవకాశము లేదు.

**<u>ఛిన్న మస్తాదేవి</u>**:–త్రిపురాంబ నుండి ఆవిర్భవించిన దశ మహా విద్యలలో ఆరవ రూపము. ఛిన్నమస్త దేవి రూప ము రహస్యము, గోప్యమయినది. దేవి తన సఖురాండ్రైన జయ, విజయలతో కలిసి మందాకినీ నదిలో స్నానమాచరించి వచ్చిరి. స్నానాంతరము దేవి ఆకలిగొన్నదై కృష్ణవర్ణ యైనది. అంత ఆమె సఖురాండ్రు తమకు ఆకలిగా ఉన్నదని ఏదైనా ఆహారం ఏర్పాటు చేయమని పదేపదే అభ్యర్థించారు. దయామయురాలైన దేవి ఒక ఖడ్గమును సృష్టించి ఆ ఖడ్గముతో తన శిరస్సును ఖండించు కొనగా తెగిన శిరస్సు ఆమె వామహస్తమునందు పడెను. ఆమె కబంధము నుండి మూడు రక్తధారలు విరజిమ్మినవి.రెండు ధారలు ఆమె సఖురాండ్రు పానము చేసిరి. మూడవ ధారను స్వయంగా దేవియే పానము చేసెను. అప్పటి నుండి ఛిన్నమస్తానామమున విఖ్యాతినొందెను.

హిరణ్యకశ్యపాదులు యీ అమ్మవారినే ఉపాశించినట్లు తెలియ బడుచున్నది. జగత్తున వృద్ధి క్షయములు ఎల్లప్పుడు జరుగుచుండును. జగత్తులో క్షీణిత తగ్గినపుడు వృద్ధి వికాసములు అధికమగును. అందుకు విరుద్ధముగా వృద్ధి వికాసములు బలహీనమై క్షీణిత అధికమయిన యెడల ఛిన్నమస్తాదేవి యొక్క ప్రాధాన్యత కలుగును. ఛిన్నమస్తా ఉపాసన అర్థరాత్రి సమయమున చేసిన యెడల మంచి ఫలితములు పొందవచ్చును, ఐశ్వర్య ప్రాప్తికి, శత్రువులపై విజయము కొరకు, మోక్షము కొరకు యీమెను ఉపాశించుదురు.యోగులు మణిపూర చక్రములో యీ దేవతను ధ్యాని స్తారు. భర్తల వలన హింసించబడే భార్యలు యీ దేవిని ధ్యానించవలెనని పెద్దల మాట. ఛిన్నమస్తాదేవి తనను సేవించు భక్తులను కష్టముల నుండి కాపాడి వారికి అభీష్టసిద్ధి కలిగించును. పూర్వజన్మ పాపాలను పోగొట్టును. తనను సేవించే భక్తులకు ఆరోగ్యము, దీర్ఘాయుష్షును కలిగించి ఎంతటి ఆపదలనయినా ఎదుర్కొను శక్తిని చేకూరుస్తుంది.

సమాప్తం



# అహంభో అభివాదయే !

విద్యావాచస్పతి వేదశ్రీ,విద్వచ్ఛిరోమణి
బ్రహ్మశ్రీ తెలకపల్లె విశ్వనాథశర్మ,యం.ఏ.,హైదరాబాద్.

***సూ: దక్షిణం బాహు శ్రోత్ర సమం ప్రసార్య బ్రాహ్మణోఽభివాదయిత, ఉర: రాజన్య: ఊరు సమం వైశ్య: పాద సమం శూద్ర: ॥ ఆపస్తంబ గృహ్య సూత్రం.***


**ఈ** వేదమతానుయాయులు తమ తమ శ్రౌత,స్మార్త,కర్మలను చేసికోవడానికి ఏదో ఒక సూత్రకర్తయొక్క ఉపదేశానుసారము చేసి కుందురు.లేనిచో తెలియదు. అవ్యవస్థ ఏర్పడును.తైత్తిరీయ కృష్ణయజు శ్శాఖానుయాయులు ఆపస్తంబ సూత్ర ప్రకారముగా గానీ, హిరణ్యకేశీయ సూత్రప్రకారముగాని భౌధాయన సూత్రప్రకారముగా గాని తమ తమ కర్మలను అనుష్ఠించవలెను. ***'స్వ సూత్రోక్తం పరిత్యజ్య అన్యసూత్రం న కారయేత్'*** అవి ఋషుల ఉపదేశం అనగా తాము వంశక్రమానుగతముగాము ఏ సూత్రమును అనుసరించుచుందురో అదే సూత్రప్రకారము తమ కర్మలను చేసికోవలెను.వేరే ఋషి సూత్రములో చెప్పబడినది కదా అని ఆ ప్రకారముగా చేయరాదని నిషేదమున్నది. అప్పుడు అపచారమగును. ఆ కర్మలను ఫలించకపోగా స్వసూత్రోలం ఘన పాపము కూడా వచ్చును. అయితే స్వసూత్రములో చెప్పనపుడు అన్యసూత్రము ప్రకారము ఫలాతిశయము కొరకు అనుసరించవచ్చును. ఋుక్‌శాఖీయులందరికి ఎక్కువగా అశ్వలాయన సూత్రముందును. వాళ్ళు వివాహోపనయ నాదులు అందులో పాటింపవలసిన నియమములు పఠింపవలసిన మంత్రములు ఆ ప్రకారముగా చేసికొనవలెను. అట్లే సామవేద శాఖీయు లు, అథర్వణవేద శాఖీయులు వారి వారి సూత్రముల ప్రకారములగనే నియమములను పాటింపవలెను.యజుర్వేదములో ప్రస్తుతం కృష్ణ యజు ర్వేదములో తైత్తిరీయ సంహిత ఒకటే మిగిలి ఉన్నది. మైత్రాయణీయ శాఖ ఉన్నది. అందురు. కానీ ఎక్కడ ఉన్నదో ఎవరికీ తెలియదు. శుక్ల యజుర్వేదములో మాత్రము నాల్గు శాఖలు అన్నియు సంపన్నముగా ఉన్నవి.వారి సూత్రము పారస్కర గృహసూత్రము, కాత్యాయన ధర్మ సూత్రము ఇత్యాదులు.

చాలామంది ఒంటిచేతి మ్రొక్కు తప్పు అని అభివాదయే అనగా మ్రొక్కు (నమస్కారం) అని భ్రమించి రెండుచేతులతో వ్యతిరేకముగా చెవులను పట్టుకొని అభివాదయే అనుచుందురు.ఆపస్తంబ మతానుయా యులు అట్లు చేయుట అపచారము, దోషమని, పాపమని పై వాక్యము లవలన తెలియుచున్నది. అభివాదయే అనగా నమస్కారము కాదు. అభి=మనకుఅభిముఖముగా,వాదయే=చెప్పించు చున్నాను. (వదామి= చెప్పుచున్నాను,వాదయామి,వాదయే అనగా చెప్పించుచున్నాను అని అర్థము) దీనిని ప్రేరణార్థకనిజన్తమందురు ఏమి చెప్పించుచున్నాడు. అనగా ఆశీర్వచనములు చెప్పించుచున్నాడని భావము.అట్లు నాకు అభి ముఖముగా మీతో ఆశీర్వచనము చెప్పించు కొనుచున్నాను. అంతకు ముందు తన గోత్ర నామములు గట్టిగా చెప్పుచూ, తన కుడి చేతిని బ్రాహ్మణులు తన కుడి చెవికి సమానముగా వచ్చునట్లు ఎత్తవలెను. (కుడి చెవిని కూడా స్పృశింపవలసిన అవసరము లేదు) ఇట్లు చెప్పువాడు క్షత్రియుడైనచో రొమ్ము దగ్గర తన కుడిహస్తమునకు ఉంచుకొనవలెను.వైశ్యుడైనచో తన తొడ దగ్గర తన కుడిహస్తమును ఉంచుకొనవలెను.శూద్రుడైనచో తన పాదము దగ్గర తన కుడిహస్తమును ఉంచుకొనవలెనని మొట్ట మొదట వ్రాసిన అభివాదన వాక్యములకు అర్థము.

ఎవరు ఆశీర్వచనము చేయలేరో వారికి అభివాదన చేయకూడదట.సంన్యాసులకు నమస్కరించినచో వారి తిరిగి ఆశీర్వచనము చేయరు.కేవలము నారాయణ,నారాయణ అందు రు.అందువలన వారి ముందర నిశ్శబ్దముగా సాగిలపడ వలె ను.అభివాదయే అనకూడదు.తన కుడిహస్తమును తన కుడి చెవికి సమినముగా ఎత్తకూడదు. **అగ్నియేనమ:** అగ్ని ఆశీర్వ చనము చేయదు కనుక అగ్ని కొరకు నమస్కారము అని అనుచు న్నాము. అందువలన అభివాదనము వేరే, నమస్కారం వేరు అని యజ్ఞోపవీతధారులందరు గ్రహింపవలెను. ఇట్లు అభివాద ము చేసినవానికి చేయబడిన వాడు ప్రత్యభివాదనము చేయవలె ను.అప్పుడు **ఆయుష్మాన్ ఏధి భో: దేవదత్త** (అభివాదనము చేసినవాని పేరు చెప్పివలెను)అనిప్రత్యభివాదనము చేయవలెను.

ఇటువంటిదే పుణ్యా:వాచనము అని ఒక పదము న్నది. అనగా బ్రాహ్మణులకు గంథ,పుష్పాక్షత,భోజనాదు లచే సత్కరించి ఈ దినము పుణ్యమైన దినము అని చెప్పించవలెను. వచనము అనగా చెప్పుట,వాచనము అనగా చెప్పించుట. అట్లే అభివాదనము కూడా ఆశీర్వచనము చెప్పించుట అని భావము. కొందరు ఒకచేతితో మ్రొక్కకూడదని ఆ కూడిచేతిన ఎడమ చేతితో మణికట్టువద్దగానీ,మోచేతి వద్దగానీ పట్టుకొందురు. అట్లు పట్టుకొనుట మన సూత్రమునకు విరుద్ధము. అది మ్రొక్కు కాదు. ఆశీర్వచనము చెప్పించుటకై చేయు సూచన.







# మానవధర్మ చంద్రిక

- కీ॥శే॥గోపరాజు కోటిమల్ల వీరాంజనేయశర్మ, గుంటూరు.

గత సంచిక తరువాయి

**749.**శుభాశుభ కర్మలకు ఆరు నామాలు :

1.దైవం, 2.దిష్టం, 3.భాగదేవం, 4.భాగ్యం, 5.నియతి, 6.విధి.

1.దేవుడంటే పరమేశ్వరుడు. అతని యందు పుట్టిందే దైవం.

2.శుభాశుభ ఫలితములనిచ్చేదే దిష్టం.

3.ఐశ్వర్య సంబంధమే భాగదేవం

4.సేవింపదగినది భాగ్యం.

5.నియమింపబడేది నియతి.

6.విజయసాధనే విధి. (విధించబడేది)

**750.**కర్మలు మూడు రకములు :

1.జన్మ జన్మల నుండి చేసిన కర్మలు **'సంచిత కర్మలు'.**

2.సంచిత కర్మ నుండి పుట్టేదే **'ప్రారబ్ధకర్మ'.**

3.ఇప్పుడు చేస్తున్న కర్మలలో వచ్చే జన్మకు కారణమయ్యేవి **'ఆగామి కర్మలు'.**

**751.**గజేంద్రమోక్ష పఠనము చేదుస్స్వప్నాలు దరిజేరవు.

**752.**పూజా సంకల్పము :

*శ్లో॥ శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజమ్ ।*
*ప్రసన్నవదనం ధ్యాయే త్సర్వ విఘ్నోపశాన్తయే ॥*

*శ్లో॥ గురుబ్రహ్మ గురుర్విష్ణు: గురుర్దేవో మహేశ్వర: ।*
*గురుస్సాక్షాత్ పరంబ్రహ్మ తస్మైశ్రీ గురవేనమ: ॥*

*శ్లో॥ గణానాం త్వా గణపతిగ్ం హవామహే ।*
*కవిం కవీనీముపమశ్రవస్తమం ।*
*జ్యేష్ఠరాజం బ్రహ్మణాం బ్రహ్మణస్పత ।*
*ఆణశ్శృణ్వ స్నూతిభిస్సీద సాదనం ॥*

శ్రీమహాగణాధిపతయే నమ: । వక్రతుండ మహాకాయ కోటి సూర్యసమప్రభ । నిర్విఘ్నం కురు మే దేవ సర్వకార్యేషు సర్వదా ॥

ఆచమ్య ॥ ఓం కేశవాయశ్వాహా । నారాయణాయస్వాహా । మాధవాయ స్వాహా । గోవిందాయనమ: । విష్ణవేనమ: । మధుసూదనాయనమ: । త్రివిక్రమాయనమ: । వామనాయనమ: । శ్రీధరాయనమ: । హృషీకేశాయనమ: । పద్మనాభాయనమ: । దామోదరాయనమ: । సంకర్షణాయనమ: । వాసుదేవాయనమ: । ప్రద్యుమ్నాయనమ: । అనిరుద్ధాయనమ: । పురుషోత్తమాయనమ: । అధోక్షజాయనమ: । నారసింహాయనమ: । అచ్యుతాయనమ: । జనార్ధనాయనమ: । ఉపేంద్రాయనమ: । హరయేనమ: । శ్రీకృష్ణాయనమ: ॥

**భూతోచ్చాటన :** ఉత్తిష్ఠంతు భూత పిశాచా: । ఏతే భూమి భారకా: । ఏతేషామ విరోధేన బ్రహ్మకర్మ సమారభే॥(అంటూ అక్షతలు వెనుకకేసుకోవాలి.)

**ప్రాణామాయం :**ఓం భూ: । ఓం భువ: । ఓగ్ం సువ: । ఓమ్ మహ:। ఓంజన: । ఓమ్‌తప: । ఓగ్ంసత్యం । ఓమ్ తత్సవితృవరేణ్యం భర్గోదేవస్య దీమహి । ధియోయోన: ప్రబోదయాత్ । ఓమాపోజ్యోతేరసో మృతం బ్రహ్మ భూర్భువస్సువరోం ॥ ముముపాత్త సమస్త దురితక్ష యద్వారా శ్రీపరమేశ్వర ముద్దిశ్య, శ్రీపరమేశ్వర ప్రీత్యర్థం । శుభే శోభన ముహూర్తే ఆద్యబ్రహ్మన:, ద్వితీయ పరార్ధే, శ్వేత వరాహకల్పే, వైవస్వత మన్వంతరే కలియుగే ప్రథమపాదే, జంబుద్వీపే భరతవర్షే భరతఖండే మేరోర్ధక్షిణదిగ్భాగే శ్రీశైలస్య – –(దిక్కు) ప్రదేశే (ఆయా ప్రదేశాల వారు తాముండు ప్రాంతపు పైనది పేరు, దిగువ నది పేరు చెప్పాలి.) (కృష్ణా కావేరీ--) మధ్యప్రదేశ్ శోభన/స్వగృహే సమస్త బ్రహ్మణ హరిహర సన్నిధౌ । అస్మిన్ వర్తమానేన వ్యావహారిక చాంద్రమానేన --- నామసంవత్సరే --- ఆయనే --- ఋతువే--- మాసే --- పక్షే॥ (తిధి)మ్యాం --- వాసరే --- నక్షత్రే శుభయోగ శుభకర ఏవంగుణ విశేషణ విశిష్టాయాం శుభతిథౌ శ్రీమాన్ --- గోత్ర: --- నామధేయ:, శ్రీమత: -- గోత్రస్య --- నామధేయస్య ధర్మపత్నీ సమేతస్య మమ ఉపాత్త దురిత క్షయ ద్వారా అస్మాకం సమకుటుంబానాం క్షేమ స్థైర్య విజయ అభయ ఆయురారోగ్య ఐశ్వర్యాభివృధ్యర్థం ధర్మార్ధ కామమోక్ష చతుర్విధ ఫలపురుషార్థ ఫలసిద్ధ్యర్థం సకల విద్యాప్రాప్త్యర్థం పుత్ర పౌత్రాభివృధ్యర్థం యిష్ట కామ్యార్థ ఫల సిద్ధ్యర్థం, మనోవాంఛా ఫలసిధ్యర్థం, సమస్తదురితో పశాంత్యర్థం సమస్త మంగళా వ్యాప్త్యర్థం ---- (ఏ దేవుని పూజైతే ఆ దేవుని పేరు) దేవతా ప్రీతర్థ్యం కల్పోక్తప్రకారేణ యావచ్ఛక్తి ధ్యానా వాహనాది షోడశోపచార పూజాం కరిష్యే ॥ (అంటూ నీళ్లు తా కండి) తదంగకలశ పూజాం కరిష్యే ॥ కలశం గంధ పుష్పాక్ష తైరభ్యర్చ్య తస్సో పరిహస్తం నిధాయ కలశ్యముఖే విష్ణు: కంఠే రుద్ర సమాశ్రిత: మూలే తత్రస్థితో బ్రహ్మ మధ్యేమాతృ గణాస్థిత: కుక్షౌతు సాగరాస్సర్వే సప్తద్వీపావసుంధరా ఋగ్వేదోథయజుర్వేద స్సామవేదో అధర్వణ: అంగైశ్చ సహితాస్సర్వే కలశంబు సమా శ్రితా: ఆయాంతు దేవపూజార్థం దురితక్షయ కారకా: ॥ గంగే చయము నేచైవ గోదావరి సరస్వతీ నర్మదే సింధు కావేరీ జకస్మిన్ సన్నిధింకురు॥కలశోదకేన దేవమాత్మానాం పూజాద్రవ్యాణి సంప్రోక్ష:॥(అటు తర్వాత ఆయాదేవతా పూజను ప్రారంభించవలెను.)

మిగతా వచ్చే సంచికలో . . .






వ్యాస ప్రణీతమగు ఆధ్యాత్మ రామాయణం

# ఆధ్యాత్మ రామాయణం




-శ్రీగోటేటి శ్రీరామారావు,చెన్నై,ప్రముఖాంధ్ర సంపాదకులు.

## "అరణ్య కాండము"



ఆనాడు సీతా లక్ష్మణా సమేతుడైన రాముడు-అత్రి ఆశ్రమముననే ఉండి మరునాడు ప్రాత: కృత్యము లను తీర్చుకుని మునివరుని ఆజ్ఞతో బయలు దేరుతూ **"మేము దండకారణ్యమును బయలుదేరుచున్నాము. మార్గము చూపుటకు మీ శిష్యులను పంపుదు'** అనగా మునివరేణ్యుడు నవ్వుతూ **'అందరికీ మార్గము చూపు వాడవు నీవే! మరి నీకెవరు మార్గము చూపగలరు? అయిననూ, లోకవ్యవహారము ననుసరించు చున్నావు కావున మా శిష్యులు నీకు మార్గము చూపగలరు. అని, తన శిష్యులను వారి వెంట పంపి,వారితో గూడా మునివరేణ్యుడు కొంత దూరము వచ్చెను.రాముడు పెద్దలు మీరెందుకు వలదు** అని ప్రేమతో చెప్పగా మునివరేణ్యుడు తన ఆశ్రమమున కేగెను.

క్రోసు దూరము ఏగిన తరువాత రాముడొక పెద్ద నదిని చూచి బ్రహ్మచారులారా! ఈ నదిని దాటుటకు ఉపాయమున్నదా యని యడుగ వారొక నౌకను చూచి,సీతారామలక్ష్మణులను నదిని, ఆశ్రమమునకు తిరిగి వెళ్లిరి.


అలా వారు నదిని దాటి ఘోరారణ్యమున ప్రవేశించిరి. అందు కీచురాళ్ల శబ్దములు,వన్యమృగముల ఘీకారములతో మిగుల భయానకమై ఉండెను. రాముడు లక్ష్మణుని ఉద్దేశిస్తూ - **"లక్ష్మణా, మనం ఇచట నుండి చాలా జాగ్రత్తగా పయనించవలసి ఉండును. ఇరువురమూ వింటిని వారిని సంబంధించి బాణములను పట్టి నడుప వలసి యున్నది.ముందు నేను నడుతును. మధ్య సీత నడుచును. నీవు సీత వెనుక ధనుర్ధారివై రమ్ము అన్ని వంకలా జాగ్రత్తగా చూచుచూ రమ్ము.మనము వినిమున్నట్లుగానే భయంకర రాక్షసుల మయముగా ఈ మనము కన్పట్టుయున్నది. ఇవ్విధముగ వారరువురూ సంభాషిం చుకొనుచూ ఒకటిన్నర యోజనముల దూరము నడిచిరి. అచట కలు వలు,పద్మములు,మొల్లలుతో కూడిన సుందరమైన సరోవరమును చూసిరి. అది ఎంతయో ఆహ్లాదకరముగను,శీతల జలములతో కూడుకు న్నదై కనిపించెను. సరస్సున దిగి ఆకుదప్పులతో చల్లటి మంచినీటిని త్రాగిరి.**

కొంతసేపు ఆ సదస్సు ఒడ్డుకునే ఉన్న వృక్ష నీడను కూర్చుం డిరి.వారికి అల్లంత దూరమున భయంకరుడూ,మహా బలశాలి, నోటినందు వాడియైన కోరలు గల రాక్షసుండు గర్జించుచూ రావడము చూచిరి. వాని ఎడమ వైపున నొక త్రిశూలము కలిగి,దానికి ఎందరో మనవ దేహములు గ్రుచ్చబడినట్లుండెను. ఆ వచ్చుచున్నవాడు అడవి ఏనుగులు,సింహములు,దున్నలను తినుచూ వచ్చు చుండుట చూచి- **"లక్ష్మణా!** నీవు ధనువున బాణము నెక్కుపెట్టి ఉండుము. నేనును బాణము నెక్కుపెట్టి యుందును. సీతా! నీవు భయము చెందవలదు. అనుచు వారు బెరుకు లేకుండా నడచి వచ్చి చుండుటజూచి, ఎందురు గా వస్తున్న రాక్షసుడు ఎవరు మీరు? బాణ తూణీరము లను ధరించి జటావల్కధారులైన ముని కుమారుల్లా వస్తున్నారు. స్త్రీతో కూడి నిర్భయముగ వస్తున్నారు.మీరు బాలుర వలె, అతి సుందరుల వలె కన్పట్టుచున్నారు. మీ ముగ్గురూ నాకు కబళముల (ముద్దలు) వంటివారు. ఘోర మృగాకుల మయమైన యీ భయం కర అడవికి ఏలవచ్చిరి? అను రాక్షసుని మాటలకు రాముడు అదరక చెదరక చిరునవ్వు నవ్వుతూ- నేను రాముడును,ఇతడు నాతో సమపరాక్రమశాలి యగు నా తమ్ముడు లక్ష్మణుడు. ఈమె నా భార్య సీత, నేను తండ్రి గారి అనుజ్ఞతో నీవంటి రాక్షసులను శిక్షించుటకే వనమున అడుగు పెట్టితిని.అని చెప్పగనే రాక్షసుడొక వికటాట్టహాసము చేసెను. వెంటనే తన భయంకరమగు నోటిని తెరచి,త్రిశూలమును పైకెత్తి-**'రామా'** నన్ను నీవెరుగవు. లోక భయంకరుడనగు విరాదుడను రాక్షసుడను. నా భయంచేతనే మునిజనులందరూ ఈ వనము విడిచిపెట్టి పారిపోయిరి. నీకు బ్రతుకుపై ఆశ వున్నచో సీతనిచట విడచి నిరాయుధుడవై పరు గెత్తుము. లేకున్న యిప్పుడే మీ ఇరువుర్నీ భక్షించెదను' అని పలికి,ఆ దుష్టరాక్షసుడు సీతను పట్టుకొనుటకై ముందుకు వచ్చెను. అంతట రాముడు తన బాణముతో విరాదుని రెండు చేతులూ ఖండించెను. వెంటనే రాక్షసుడు మహా క్రోధపూరితుడై భయంకరంగా నోరు తెరచి రాముని వైపు రాసాగెను. తనవంక వచ్చుచున్న రాక్షసుడ్ని చూచి రాముడు తన బాణముతో రెండు కాళ్లూ విరగగొట్టెను. అప్పుడు కూడా విరాదుడు నోరు తెరచుకుని రాముని వైపు రాసాగెను. వెంటనే రాముడు అరధచంద్రాకార బాణముతో విరాదుని శిరస్సు ఖండించెను.దీనితో రాక్షసుడు మొదలు నరికిన వృక్షము వలె కూలగా,సీత రాముణ్ణి సంతోష ముతో కౌగలించుకుని ప్రశంసించెను.

ఆకాశమున దువతలు దేవదుందుభులు మ్రోగించిరి. అప్సరసలు సంతోష సంరంభంగా నృతయము చేసిరి. కిన్నెర గంధర్వులు రాముని కీర్తిస్తూ గానము చేసిరి. విరాదెని రక్తసిక్త మైన శరీరము నుండి తేజోశాలి,సువర్ణాభరణ భూషిత శోభిత మూర్తి యైన ఓ దివ్యపురుషుడు వచ్చి- **"రాజీవనేత్రా శ్రీరామా!**

**మిగతా ప్రక్క పేజీలో . . .**

15వ పేజీ తరువాయి . . .



విమల తేసా! రామా! నేను విద్యాధరుడను. దూర్వాసమహర్షి నన్ను శపించగా నాకు,ఈ రాక్షసజన్మ సంభవించినది.నీ శరసంధాన ముల కారణంగా నాకు విముక్తి కలిగినది.

**"ఒకనుండి నన్ను సంసార బంధముల నుండి విడిపించు.నీ పాదార విందముందునూ,స్మృతి యెల్లప్పుడూ నీయందునూ నిలుచు గాక. నా వాక్కు జింహ్వా సర్వదా నీ నామస్మరణము చేయుగాక. నీ పావన కధామృతము నా కర్ణములు పావనము చేయుగాక. నా కరములు నీ చరణ కమలములు సేవించుగాక.శిరస్సు నెపుడూ నీ పాదపంకజములకు ప్రణమిల్లుగాక,పరమాత్మా! నమస్కారము, స్వసంవరూపమున రమించువాడవు. గాన నీవు ఆత్మారాముడవు. మాయతో కూడిన జంటగా సీతారాముడవయినావు. శరణాగతు డవు. నన్ను రక్షింపుము. రఘురామా! మీ అవతితో దేవలోకము నకు పోవుచున్నాను. మీ మాయ నన్ను ఆవహించకుండుముగాక యని ప్రార్ధించెను.** విరాదుని ప్రారధనను మన్నించి,రాముడు ప్రసన్నుడై- విద్యాధరా! నీవిక పొమ్ము. నాదర్శన ప్రభావమున నీవు మాయాగత దోషములను,గుణములను గెలిచితిని. ఇపుడు జ్ఞాన శ్రేష్ఠుడవు. ముక్తుడవైతివి. ఈ విశ్వమున నా విషయక భక్తి అతి దుర్లభము.అట్టిది కలిగిన నీకు ముక్తి లభించును. నీవు నా యందలి భక్తి గలవాడగుటచే,పరమపదము చేరుదువు. రాము డిివ్విధముగ భయంకరుడైన రాక్షసుడ్ని వధించుట శాపవిముక్తుణ్ణి చేయుట.వరము లిచ్చుట,విద్యాధరత్వము నొందచేయుటను,తన్ను తలచినవారు,చరితము స్తుతించువారు,అన్ని కోరికలు తీరి చతు ర్విధ పురుషార్ధము లందుదురు అనెను.

మిగతా వచ్చే సంచికలో . . .

# మంత్రాలకు చింతకాయలు రాల్తాయా?. . . అవహేళనకు సమాధానమే. . .ఈ యజ్ఞం ఫలం



మంత్రాలకు చింతకాయలు రాల్తాయా? అంటారు బ్రహ్మశ్రీ తెలకపల్లె విశ్వనాధశర్మ ప్రోత్సాహంతో, ధన సహాయంతో శ్రీ మాన్ చెట్లూరి ప్రసన్నకుమార చార్య గద్వాల్ సంస్ధానంలో ముద్రకర్త,బ్రహ్మశ్రీ నరేంద్రకప్రే ఋగ్వేద ఘనాపాఠివారి నిర్వహణ లో............చేయబడింది. ఈ కలికాలం ఇంత ముదిరిన తర్వాత కూడా వేదోక్తయజ్ఞములు సవ్యముగా నిర్వహించినచో ఎంత బాగుగా ఫలించునో మానవసమాజమంతయూ ఆశ్చర్యకరముగా గమనించి అనుభవించినది. సెప్టెంబరు 3వతేదీన యజ్ఞం అయిపోగా,4వతేదీ నుండి ఈనాటివరకు అవిశ్చన్నముగా రెండు తెలుగు రాష్ట్రములలో కుంభపోతగా వర్షములు వచ్చుచుండుట ప్రజలందరూ అనుభవించు చున్నారు. 3వతేదీ వరకు కృష్ణా నదిలో అడుగుభాగము ఎండిపోయిన ఎడారిగా వుండెను ఇప్పుడు అన్ని పెద్ద ప్రాజెక్టులు నిండి ప్రవహించు చున్నవి. కానీ ఒక్కమాట వేదోక్త యజ్ఞములు ఫలించవలెనన్నచో నిర్వాహకులకు ఋత్విక్కులకు ఈష్యా,అసూయ,ద్వేషము లేనప్పుడు బాగుగా ఫలించునని లేనిచో ఫలించవని బ్రహ్మశ్రీ తెలకపల్లె విశ్వనాధశర్మ స్వానుభవంతో తెలుపుచున్నారు.ఈ యజ్ఞ ఋత్విక్కు లందరూ శివమొగ్గ ప్రక్కనున్న మత్తూరు వాసులే.వారందరూ ఉత్త మ సాత్త్విక స్వభావము కలవారు, క్రియాధక్షులు ఘనా పాఠిలు. దిగ్బలం, క్షత్రియబలం,బ్రహ్మతేజోబలం అని శ్రౌత బలమేమిటో ప్రజలకు చూపించిరి.

– దోనెపుడి భాస్కరశర్మ.


శ్రీలక్ష్మీమదనందనంత్రిపసన్న:

**శ్రీ అనతపద్మనాభ టూర్స్ & ట్రావెల్స్,**



**దక్షిణభారత (ఉడిపి పర్యాయ,రామేశ్వర) యాత్ర**

తేదీ 1-1-2016 నుండి 20-1-2016 వరకు



ప్రతినిత్యం దేవతార్చన, మడితో భోజనము, రాత్రి ఉపాహారము,2 టీ/కాఫీ, వసతి సౌకర్యము, బస్సు చార్జీ, లగేజి కూలి చార్జీలు కలిపి.

**యాత్రాస్థలములు:** శ్రీశైలం,అహోబిలం,మహానంది,తిరుపతి,గోవిందరాజపట్టణం,మంగాపురం,గోల్డెన్ టెంపుల్,(వెల్లూరు),కంచి,తిరుక్కోయిలూరు,శ్రీముష్ణం,కుంభకోణం,తంజావూరు, శ్రీరంగం, మధురై, రామేశ్వరం, కన్యాకుమారి, సుసీంద్రం, తిరువనంతపురం,గురువాయూరు,సుబ్రమణ్యం ధర్మస్థళ,ఉడిపి,దుర్గాబెట్ట,పాజకాక్షేత్రం,గోకర్ణ,స్వాతిసవణూరు,హైదరాబాద్.

సీటు ఒక్కింటికి చార్జీ రూ. 14,800/-లు మాత్రమే,సీటు ఒక్కింటికి ముందుగా రూ. 3000/- చెల్లించి మీ సీటు రిజర్వు చేయించుకోగలరు. **వ్యవస్థాపకులు:**- డి.విజయేంద్ర చార్య కోస్గి,12-1-321/ఏ,ప్లాట్‌నెం. 12,ఆనంద్‌నగర్,రోడ్‌నెం. 4, నాగోల్,బండ్లగూడ, హైదరాబాద్, సెల్: 9866305191,9440702447.

**సూచన: 2015-నవంబరు,డిసెంబరులో 9రోజుల శ్రీలంక శాంకరీ దేవిశక్తి పీఠం యాత్ర కలదు.సీటు ఒక్కింటికి రూ.35,000/-**

మమ్మల్ని భారత్‌లో కలుపుకోండి. : మోదీ ఎఫెక్ట్ : -

వార్తలు

## భారత్‌లో కలవాలనుకుంటున్న పాక్ ఆక్రమిత కాశ్మీర్



మమ్మల్ని భారత్‌లో కలుపుకోండి...

ప్రధాని మోదీ పనితీరుపై పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో ప్రశంసలు అందుతున్నాయి. భారత్‌లో కలుస్తామంటూ పాక్ ఆక్రమిత కాశ్మీర్ ప్రజలు వీధుల్లో ప్రదర్శనలు నిర్వహిస్తున్నారు. 2014వరదల సమయంలో జమ్మూకాశ్మీర్ ప్రజలతోపాటు పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ప్రజలు కూడా సహాయ కార్యక్రమాలు అందించేందుకు మోదీ ముందుకు వచ్చిన సంగతిని వాళ్ళు మళ్ళీ మళ్ళీ గుర్తుచేస్తున్నారు. 2015 భూకంపం సమయంలోనూ భారత్ ప్రభుత్వ స్పందనను పాక్ ఆక్రమిత ప్రజలు లోతుగా అర్థం చేసుకున్నారు. ప్రజల్లో భారత్ పట్ల కలుగుతున్న ఆరాధ్యభావనను కళ్ళారా చూసిన **"అంజుమన్ మిన్‌హాజ్- ఏ-రసూల్"** చైర్మన్ మౌలానా సయ్యద్ అతర్ హుసేన్ దెల్హావి ...."...పాక్ ఆక్రమిత కాశ్మీర్ భారత్‌లో కలవాలనుకుంటున్న సెంటిమెంట్ బలపడుతున్నది. పి.ఓ.కే.ను పాకిస్థాన్ ఓ ఉగ్రవాద స్థావరంగా మార్చాలని చూస్తుంది. ప్రజలు శాంతియుతంగా జీవించలేకపోతున్నారు. అందుకే భారత్‌లో కలిసే విషయంపై రెఫరెండం నిర్వహించాలని కోరుతున్నారు. రెఫరెండం నిర్వహిస్తే ప్రజల అభిష్టమేంటో బయటపడుతుంది. బలూచిస్తాన్,కరాచీలో కూడా ప్రజలు భారత్‌తో సత్ సంబంధాలు కోరుకుంటున్నారు. ప్రధాని మోదీ పనితీరు పి.ఓ.కే. ప్రజలను ఆకట్టుకుంటుంది...."అని వ్యాఖ్యానించారు. భారత్ అనుకూల ప్రదర్శనలు,స్వాతంత్ర్యం కావాలంటూ పి.ఓ.కేలో వినపడుతున్న నినాదాలతో పాక్ పాలకులకు నిద్ర కరువయ్యింది. పాకిస్థాన్ మీడియాలో కూడా దీనిపై విస్తృతంగా చర్చజరుగుతుంది. అభివృద్ధి అనేది కనుచూపుమేరలో లేకపోవడంతో ప్రజలు తీవ్ర నిరాశలో ఉన్నారు. పాక్ ఆక్రమిత కాశ్మీర్ భారత్‌లో కలిసే శుభతరుణం కోసం అక్కడి ప్రజలతో పాటు దేశభక్తులైన భారతీయులంతా ఎదురుచూస్తున్నారు. కర్టసి: సి.నాగేంద్రరావు(ఫేస్‌బుక్)

## ఇస్లాంమతంలోకి మారతామంటూ బ్రాహ్మణుల హెచ్చరిక!

ఉత్తర ప్రదేశ్: ఉత్తరప్రదేశ్‌లోని ఓ గ్రామానికి చెందిన సుమారు 150మంది బ్రాహ్మణులు తాము ఇస్లాంమతంలోకి మారతామంటూ హెచ్చరిస్తున్నారు. సెప్టెంబర్ 8వతేదీన ఆ వర్గానికి చెందిన ఓ బాలికను దళిత వర్గానికి చెందిన ఓ యువకుడు కిడ్నాప్‌చేసినట్లు సింగవలీ అహీర్ గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అయితే వారం రోజులైనా బాలిక ఆచూకీ తెలియకపోవడంతో వారు మండిపడుతున్నారు. గ్రామానికి చెందిన సుమారు 150మంది బ్రాహ్మణులు ఏ.యస్.పి.విద్యాసాగర్‌ను కలిశారు. దళిత యువకుడు కిడ్నాప్‌చేస్తే వారంరోజులైనా తమ బాలిక ఆచూకీని పోలీసులు కనిపెట్టకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బాలికలను తిరిగి అప్పగించని పక్షంలో తామంతా ఇస్లాంమతంలోకి మారతామంటూ బ్రాహ్మణులు హెచ్చరించారు. ఇదే అంశంపై జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట గ్రామస్థులు దర్నా చేశారు. అధికారులు స్పంధించకపోతే తాము సామూహికంగా ఇస్లాంమతంలోకి మారతామంటూ కలెక్టరుకు ఓ వినతి పత్రం కూడా అందజేశారు. మరోవైపు బాలిక ఆచూకిని కనిపెట్టేందుకు అన్ని ప్రయత్నాలు జరుగుతున్నాయని పోలీసు అధికారులు తెలియజేశారు.

---

## గాయత్రి మంత్ర మహిమ గురించి తెలుసుకుందాం:-



*మహిమ అనంగానే అదేదో మ్యాజిక్కు మాయ అని కాకుండా మహిమను **అమెరికన్ శాస్త్రవేత్త డా.హెూవార్డ్** స్టెయిస్థిరిల్...గాయత్రీ మంత్ర బీజాక్షరముల ధ్వనులపై తనయొక్క లేబొరేటరిలో పరిశోధన చేయగా అతడు ఎంతో ఉద్వేగానికి లోనయ్యాడు.*

***ఆయన తెలిపిన వివరాలు ఏంటంటే...***

**గాయత్రీ మంత్రం ఉచ్చారణ జరుగుతున్నప్పుడు 1,10,000 ధ్వని తరంగాలు ఒక్క సెకనులోనే విడుదలయ్యాయని,ఈ ప్రపంచంలో మరే శ్లోకానికి గాని,పదానికి గాని ఇంతటి శక్తి లేదని తేల్చి చెప్పారు. గామత్రీ మంత్రోచ్చరణ సమయంలో బీజాక్షర విస్పోటము సంభవిస్తుంది. అది వినినా లేదా పఠించిన ఆయా వ్యక్తులకు మానసిక వికాసం పరిడవిల్లుతుంది అని, ఆ తర్వాత జరిపిన పరిశోధనల్లో కూడా అది స్పష్టమయ్యింది.**

**ఈ విషయాన్ని గ్రహించిన ఎన్నో ఇతర దేశాలు గత రెండు సంవత్సరముల నుండి సూర్యోదయ సమయమందు పఠనం లేదా శ్రవణం చేయడం వారి జీవితాలలో ఒక భాగంగా చేసుకున్నారు.**

వేల సంవత్సరాల క్రితమే మనకున్న విజ్ఞానం అలాంటిది....! ఇదీ మన భారత వైశిష్ట్యం... ఇదీ మన వేద విజ్ఞాన సారం... ప్రతి భారతీయుడికి గర్వకారణం...మన ఈ విజ్ఞానాన్ని ప్రపంచానికి చాటుదాం!

| ఇంటిపేరు | -ఏవేదం- | ఋషి | - కులదైవం | - ఏప్రాంతం |
|---|---|---|---|---|
| సముద్ర | యజుర్వేదం | వత్స | రేణుక, మహూర్, మహారాష్ట్ర, ఖండోబా, జెజూరి | తెలియదు |
| సంగవాయి | ఋగ్వేదం | కౌండిన్యస | బాలాజీ, తిరుపతి | అఖోలా, నాగ్‌పూర్, అమరావతి. |
| సంత్ | ఋగ్వేదం | కశ్యప/ముద్గల్ | సప్తశృంగి, నందూరి, నాశిక్, ఖండోబా, రేణుకదేవి, మహూర్ | నాశిక్ |
| సకాల్‌గావ్‌కర్ | ఋగ్వేదం | తెలియదు | తులజాభవాని, | సకాల్‌గావ్, మరాట్‌వాడా, సెంట్రల్ మహారాష్ట్ర |
| సరఫ్ | ఋగ్వేదం | భరద్వాజ | రేణుక మహూర్, మహారాష్ట్ర, | మన్వత్, మరాట్‌వాడా, సెంట్రల్ మహారాష్ట్ర |
| సర్నోభట్ | ఋగ్వేదం | కౌండిన్యస | భవాని తులజాపూర్, ఖండోబా జజూరి | జమ్‌ఖది |
| సర్పట్వారి | ఋగ్వేదం | జమదగ్ని, | రేణుకదేవి, మహూర్, మహారాష్ట్ర | తెలియదు |
| సస్వడ్కర్ | తెలియదు | తెలియదు | బనశంకరి, బాదమి, కర్ణాటక | సస్వడ్, పూణా జిల్లా, మహారాష్ట్ర |
| సస్తికర్ | తెలియదు | భరద్వాజ | శ్రీరామ్ | తెలియదు |
| సతల్‌కర్ | యజుర్వేదం | భరద్వాజ | లక్ష్మీనృశింహ | సత్రల్ పత్రె, రహూరి, సంగమ్‌నేర్, అహ్మాద్‌నగర్ |
| సత్‌భాయ్ | ఋగ్వేదం | కపిల్ | తులజభవాని, తిరుపతి బాలాజీ, | అహ్మాద్‌నగర్, కోపర్‌గావ్, పూణె |
| సేవ్‌కారి | ఋగ్వేదం | కశ్యప | సప్తశృంగి, వాణి, నాశిక్, మహారాష్ట్ర | ఔరంగాబాద్ |
| శాలిగ్రామ్ | ఋగ్వేదం | హరితస | ఖండోబా, జెజూరి | తెలియదు |
| శామ్‌జి | ఋగ్వేదం | భరద్వాజ | తిరుపతి శ్రీనవాస | తెలియదు |
| శిండే | ఋగ్వేదం | కౌశికస | బనశంకరి, బాదమి, కర్ణాటక, రేణుకామాత, | తెలియదు కొల్హాపూర్,మహారాష్ట్ర |
| శిరాల్‌కర్ | ఋగ్వేదం | హరితస | మహాలక్ష్మీ కొల్హాపూర్, | బట్టిస్, షిరలె, మహారాష్ట్ర |
| శిర్సికర్ | యజుర్వేదం | మౌనాస్ | తెలియదు | తిరుపతి, కాసర్ శిరిసి, మహారాష్ట్ర |
| శ్రీవత్స | ఋగ్వేదం | భృగు | ఖండోబా, మల్హారి మహశంకట్, జెజూరి, మహారాష్ట్ర, రేణుక, మహూర్ | సావడ, జల్గావ్ జిల్లా |
| శుక్ల | ఋగ్వేదం | విశ్వామిత్ర | ఖండోబా, పాలి, బనాశంకరి, బాదమి | తెలియదు |
| శుక్ల | ఋగ్వేదం | హరితస | మహాలక్ష్మీ కొల్హాపూర్, శ్రీరామ్, | త్రెయంబకేశ్వర్ నాశిక్‌జిల్లా |
| శుక్ల | యజుర్వేదం | అత్రి | రామ, సప్తశృంగి, వాణి(నాశిక్) | తెలియదు |
| శుక్ల | యజుర్వేదం | శాండిల్య | రేణుకదేవి, మహూర్, నందేడ్ జిల్లా,. మహారాష్ట్ర | అఖోల |
| శ్రోత్రి | యజుర్వేదం | ప్రాచీనాస్ | భవానిమాత, తులజాపర్, శంకర్, యవటేశ్వర్, మహారాష్ట్ర | వర్ణే, సతార, మహారాష్ట్ర |
| శుకాలికర్ | ఋగ్వేదం | వశిష్ట | రేణుకమాత, మహూర్, మహారాష్ట్ర | శుక్లి, నాగ్‌పూర్ |
| శుప్నేకర్ | ఋగ్వేదం | గార్గేయ | యమైదేవి, అవుంద్, సతారా, ఖండోబా, పాల్, ఇండియా, | తరాలె, సతార |
| సుటోన్ | ఋగ్వేదం | పరాశర | రేణుకదేవి, మహూర్, మహారాష్ట్ర, బాలాజీ, తిరుపతి | నాగ్‌పూర్ |
| తబిబ్ | యజుర్వేదం | శాండిల్య | ఖండోబా, జెజూరీ, మార్ధి, | హుబ్లి, పుణా |
| తడ్‌పాలె | ఋగ్వేదం | భరద్వాజ | యమైదేవి అవుంద్, | పార్‌గావ్, ప్రతాప్‌ఘడ్, సతార, మహారాష్ట్ర |

మిగతా ప్రక్కపేజీలో . . .

# సంప్రదాయాలు

**1.పిల్లలకు పుట్టు వెంట్రుకలు ఎప్పుడు తీయాలి?**
**జ:** పిల్లలకు 9వ నెలలో కాని, 11వ నెలలోకాని 3వ సంవత్సరం కాని పుట్టు వెంట్రుకలు తీయవలెను.

**2.పిల్లలకు అన్నప్రాసన ఎన్నో నెలలో చేయాలి?**
**జ:** ఆడపిల్లకు 5వ నెలలో, మగ పిల్లలకు 6వ నెలలో అన్నప్రాసన చేయాలి

**3.పంచామృతం, పంచగవ్యములు అని దేనిని అంటారు?**
**జ:** ఆవుపాలు, ఆవు పెరుగు, ఆవునెయ్యి, తేనె, పంచదార, వీటిని పంచామృతం అని, ఆవుపాలు, ఆవునెయ్యి, ఆవుపెరుగు, ఆవు పేడ, ఆవు మూత్రము వీటిని పంచగవ్యములు అంటారు.

**4.ద్వారానికి అంత ప్రాముఖ్యం ఎందుకు ఇస్తారు?**
**జ:** ద్వారానికి పైనున్న కమ్మి లక్ష్మి స్వరూపము, అందుకే దానికి మామిడి తోరణం కడతారు. క్రింద కమ్మి పవిత్రమైనది, కనుక దానికి పసుపు రాస్తారు. శాస్త్ర పరంగా చెప్పాలంటే గడపకు పసుపు రాయడం వల్ల క్రిమి కీటకాలు, విష పురుగులు ఇంట్లోకి రాకుండా ఉండటానికి అనుకోవచ్చును.

**5.తీర్థాన్ని మూడుసార్లు తీసుకుంటారు. ఎందుకు?**
**జ:** తొలి తీర్థము శరీర శుద్ధికి, శుచికి, రెండవ తీర్థ ధర్మన్యాయ ప్రవర్తను, మూడవ తీర్థం పవిత్రమైన పరమేశ్వరుని పరమ పదము కొరకు.

**6.తీర్థమంత్రం:**
**అకాల మృత్యుహరణం సర్వవ్యాధి నివారణం**
**సమస్త పాప శమనం విష్ణుపాదోధకం శుభం**

**7.స్నానము ఎలా చేయవలెను?**
**జ:** నదిలో ప్రవాహమునకు ఎదురుగా పురుషులు, వాలుగా స్త్రీలు చేయవలెను. చన్నీటి స్నానము శిరస్సు తడుపుకొని, వేడి నీటి స్నానము పాదములు తడుపుకొని ప్రారంభించవలెను. స్నానము చేయునపుడు దేహమును పై నుండి క్రిందకు రుద్దు కొనిన కామేచ్చ పెరుగును. అడ్డముగా రుద్దుకొనిన కామేచ్చ నశించును. సముద్ర స్నానము చేయునపుడు బయట మట్టిని లోపల వేయవలెను. నదులలో, కాలువలలో, చెరువులలో చేయునపుడు లోపల మట్టిని ముమ్మారు బయట వేయవలెను. (అవి పూడి పోకుండా ఉండటానికి)

**8.ఏ ప్రదేశాల్లో జపం చేస్తే ఎంత ఫలితము ఉంటుంది?**
**జ:** గృహంలో ఎంత చేస్తే అంత ఫలితం ఉంటుంది. నది ప్రాంతంలో చేస్తే రెట్టింపు ఫలితం వస్తుంది. గోశాలలో చేస్తే వందరెట్టు, యాగశాలలో అంతకు మించి ఫలితం వస్తుంది. పుణ్య ప్రదేశాల్లో, దేవతా సన్నిధిలోను చేస్తే పదివేల రెట్టు వస్తుంది. శివసన్నిధిలో చేస్తే మహోన్నతమైన ఫలం వస్తుంది. పులి తోలు మీద కూర్చుని జపిస్తే మోక్షం కలుగుతుంది. అలాగే వెదురు తడక మీద కూర్చుని జపం చేస్తే దరిద్రం ఆవహిస్తుంది. రాతి మీద కూర్చుని జపిస్తే రోగాలు వస్తాయి. నేలమీద కూర్చుని చేస్తే దు:ఖము, గడ్డిమీద చేస్తే కీర్తి నాశనం అవుతుంది.

**9.పూజగది తూర్పుముఖంలో ఉండాలని ఎందుకు అంటారు?**
**జ:** తూర్పునకు అధిపతి ఇంద్రుడు, ఉత్తరానికి అధిపతి కుబేరుడు. అందుకే పూజగతి తూర్పుముఖంగా కాని, ఉత్తరముఖంగా కాని ఉండాలని అంటారు. దక్షిణానికి అధిపతి యముడు. అందుకే దక్షిణ ముఖంగా ఉండకూడదని అంటారు.

**10.ఏ ఏ సమయాల్లో ఏ దేవుణ్ణి పూజించాలి?**
**జ:** సూర్య భగవానుని 4.30 నుంచి ఆరులోగా పూజించాలి. ఈ సమయంలో పూజ శ్రీరామునికి, శ్రీవేంకటేశ్వరునికి కూడా ప్రీతి. ఆరునుంచి ఏడున్నర వరకు మహాశివుడ్ని, దుర్గను పూజించిన మంచి ఫలము కలుగును. మధ్యాహ్నము పన్నెండు గంటలప్పుడు శ్రీఆంజనేయ స్వామిని పూజించిన హనుమ కృపకు మరింత పాత్రులగుదురు. రాహువునకు సాయంత్రం మూడు గంటలకు పూజించిన మంచి ఫలితము కలుగుతుంది. సాయంత్రం ఆరు గంటల సమయాన అనగా సూర్యాస్తమయమున శివపూజకు దివ్యమైన వేళ. రాత్రి ఆరు నుంచి తొమ్మిది వరకు లక్ష్మీదేవిని పూజించిన ఆమె కరుణ కటాక్షములు ఎక్కువగా ఉంటాయి. తెల్లవారుజామున మూడు గంటలకు శ్రీమహావిష్ణువును పూజిస్తే వైకుంఠవాసుడి దయ అపారంగా ప్రసరిస్తుంది.

**11.ఈశాన్యామున దేవుణ్ణి పెట్టె వీలులేకపోతే?**
**జ:** మారిన జీవన పరిణామాల దృష్ట్యా, ఉద్యోగ నిర్వహణలవల్ల ఎక్కడికైనా వెళ్ళవలసి వస్తుంది. అలాంటప్పుడు దేవుణ్ణి ఈశాన్యమున పెట్టుకునే అవకాశం ఉండకపోవచ్చు. అలాంటప్పుడు దేవుడు పశ్చిమాన్ని చూసేలా ఏర్పాటు చేసుకోవాలి.

**12.పిల్లలు లేనివారు సుబ్రహ్మణ్యస్వామిని ఎందుకు పూజిస్తారు?**
**జ:** పార్వతి, పరమేశ్వరులను దర్శించడానికి అనేక మంది తాపసులు కైలాసానికి వస్తారు. అందులో దిగంబర ఋషులు ఉండటంతో సుబ్రహ్మణ్యస్వామి హేళనగా నవ్వాడు. దానికి పార్వతిదేవి పుత్రుని మందలించి, మర్మాంగాలు సృష్టి వృద్ధి కోసం సృష్టించినవి, జాతికి జన్మస్థానాలు అని తెలియచెప్పింది. తల్లి జ్ఞాన బోధతో సుబ్రహ్మణ్యస్వామి సర్ప రూపం దాల్చాడు కొంతకాలం. జీవకణాలు పాముల్లా ఉంటాయని మనకు తెల్పిందే. ఆ తర్వాత వాటికి అధిపతి అయ్యాడు. అందువల్లే జీవకణాల అధిపతి అయిన సుబ్రహ్మణ్యస్వామిని పూజిస్తే పిల్లలు పుట్టని దంపతులకు సంతానం కలుగుతుంది.

సమాప్తం.

# గ్రేట్ తెలుగు బ్రాహ్మిన్స్

సేకరణ: సర్వాభొట్ల కుమార్, నెల్లూరు, సెల్:9440919643

చరిత్ర :

**తిమ్మరసు,** కృష్ణదేవరాయ అస్థానంలో ముఖ్యమంత్రి,

**మాదన్న, అక్కన్న,** తానీషా వద్ద మంత్రులు,

అక్కన, మాదన్న గుడిని కట్టించారు,

**మోక్షగుండం విశ్వేశ్వరయ్య:** మైసూరు దివాన్ మరియు ఇంజనీర్

**స్వాతంత్ర్య సమరయోధులు, నాయకులు:**

**కందుకూరు వీరేశలింగం,**

**బులుసు సాంబమూర్తి,** అడ్వకేట్, స్వాతంత్ర్య సమరయోధులు, మరియు మద్రాస్ లెజిస్లేటివ్ కౌన్సిల్ మొదటి స్పీకర్

**దుర్గాభాయ్ దేశ్‌ముఖ్:** స్వాతంత్ర్య సమరయోధులు

**సర్వేపల్లి రాధాకృష్ణన్:** మొదటి ఉపరాష్ట్రపతి, రెండవ రాష్ట్రపతి, భారతరత్న

**వరాహగిరి వెంకటగిరి:** మాజి రాష్ట్రపతి, భారరత్న

**టంగుటూరి ప్రకాశం పంతులు:** స్వాతంత్ర్య సమరయోధులు, ప్రజాసేవకులు, సామాజికవేత్త, ఇతనిని ఆంధ్రకేసరి అని కూడా అంటారు.

**తెన్నేటి విశ్వనాథం:** రాజకీయనాయకులు, స్వాతంత్ర్య సమర యోధులు

**పింగళి వెంకయ్య:** జాతీయ జండా రూపకర్త

**వావిలాలగోపాలకృష్ణ**

**ఉప్పులూరి రామశాస్త్రి:** స్వాతంత్ర్య సమరయోధులు (గాంధీజీ మాటలకు ప్రభావితులైనారు)

**వెన్నెలకంటి రాఘవయ్య**

**నందూరిప్రసాదరావు:** స్వాతంత్ర్య సమరయోధులు

**రాజకీయ నాయకులు:**

**వి.వి.గిరి:** మాజీ రాష్ట్రపతి

**సర్వేపల్లి రాధాకృష్ణన్:** మాజీ రాష్ట్రపతి

**టంగుటూరు ప్రకాశం పంతులు:** ఆంధ్రరాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి

**బూరుగుల రామకృష్ణారావు:** హైదరాబాద్ రాష్ట్ర రెండవ ముఖ్య మంత్రి

**పి.వి.నరసింహారావు:** గణతంత్ర్య భారతదేశ 10వ ప్రధానమంత్రి

**పద్మశ్రీ కల్లూర్ సుబ్బారావు,** స్వాతంత్ర్య సమరయోధులు, మాజీ ఎమ్మెల్యే, అనంతపూర్ జిల్లా

**ఎం.అనంతశయనం అయ్యంగార్:** తిరుపతి మాజి ఎం.పి.. రెండవ లోక్‌సభ స్పీకర్

**కనూరి లక్ష్మణరావు (కె.ఎల్.రావ్):** సివిల్ ఇంజనీర్, ఎంపి

**బులుసు సాంబమూర్తి:** కాంగ్రెస్ నాయకులు

**బులుసు సుబ్రహ్మణ్య శాస్త్రులు:** మాజీ కౌన్సిలర్, మాజీ దివాన్, మన్యం జమిందార్, ఫ్రెంచ్ యానం

**తెన్నేటి విశ్వనాథం:** స్వాతంత్ర్య సమరయోధులు, లా, ఎండోమెంట్ మరియు రెవెన్యు మాజీమంత్రి

**ఎస్.ఎన్.సోమయాజులు:** మాజి ఎమ్మెల్యే తిరునెల్‌వెలి

**ద్రోణంరాజు సత్యనారాయణ:** మాజీ కాంగ్రెస్ ఎమ్మెల్యే విశాఖపట్నం

**కాల వెంకటరావు:** మాజీ మంత్రి

**వి.రామరావు** (మాజీ సిక్కిం గవర్నర్) – బీజేపీ నాయకుడు

**కొమర్రాజు అచ్చమాంబ:** మాజీ ఎం.పి.

**భోగరాజు పట్టాభి సీతారామయ్య:** కాంగ్రెస్ లీడర్ మరియు ఆంధ్రాబ్యాంక్ స్థాపకుడు

**మడపాటి హనుమంతరావు:** హైదరాబాద్ మొదటి మేయర్

**శిష్టా వెంకట లక్ష్మీనరసింహారావు** – మొదటి లోక్‌సభ ఎం.పి, గుంటూర్

**అనంత్‌కుమార్** – బీజేపీ జాతీయ జనరల్ సెక్రటరీ

**కందల సుబ్రహ్మణ్యం** – మొదటి లోక్‌సభ ఎంపి, విజయనగరం

**శ్రీపాదరావు**–స్పీకర్

**జర్నలిస్టులు:**

**కాశీనాధుని నాగేశ్వరరావు:** 20వ శతాబ్దంలో ప్రసిద్ధి చెందిన విలేఖరి, ఆంధ్రపత్రిక వ్యవస్థాపకుడు, గ్రంథాలయ ఉద్యమకారుడు.

**పి.సాయినాథ్:** వి.వి.గిరి మనమడు, అవార్డు పొందిన విలేఖరి

**ఎన్.సుబ్బారావు పంతులు మరియు డి.కేశవరావ్ పంతులు** (కొ ఫౌండర్స్, ది హిందూ)

**పాములపర్తి సదాశివరావు:** కాకతీయ పత్రిక

**వరవరరావు:** విప్లవ రచయితల సంఘం

**ఉమా పెమ్మరాజు:** ఫాక్స్ న్యూస్ చానల్

**దేవుల పల్లి అమర్:** ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్సు మాజీ అధ్యక్షులు

**కందల్ సుబ్రహ్మణ్యం,** విజయనగరం మొదటి ఎంపి,

**సాహితీవేత్తలు:**

**త్రివాధి భయంకర అన్నంగాచార్య:** సంస్కృత సాహితీవేత్త, సుప్రభాతాన్ని కీ.శ॥ 1430న కంపోస్ చేసెను.

**నన్నయ్య:** మహభారతాన్ని తెలుగులోనికి అనువదించెను

**తిక్కన:** మహాభారతాన్ని తెలుగులోనికి అనువదించెను

**ఎర్రాప్రగడ:** మహాభారతాన్ని తెలుగులోనికి అనువదించెను

**శ్రీనాథ:** కవిసార్వభౌమునిగా ప్రఖ్యాతి చెందెను

**పోతన:** భగవతాన్ని తెలుగులోనికి అనువదించెను

**తాళ్లపాక అన్నమాచార్యులు**

**తెనాలి రామకృష్ణ:** శ్రీకృష్ణదేవరాయల ఆస్థాన అష్టదిగ్గజ కవులలో ఒకరు,వికటకవి.

**అల్లసాని పెద్దన:** శ్రీకృష్ణదేవరాయల అస్థాన అష్టదిగ్గజ కవులలో ఒకరు

మిగతా ప్రక్కపేజీలో . . .

20వ పేజీ తరువాయి . . . . .

**ధూర్జటి:** శ్రీకృష్ణదేవరాయల ఆస్థాన అష్టదిగ్గజ కవులలో ఒకరు
**పింగలి సూరన్న:** శ్రీకృష్ణదేవరాయల అస్థాన అష్టదిగ్గజ కవులలో ఒకరు
**మువ్వా క్షేత్రయ్య:** కర్ణాటక సంగీత సృష్టికర్త, ప్రసిద్ధ తెలుగు కవి
**తాళ్ళపాక తిమ్మక్క:** మొదటి తెలుగు కవయిత్రి, తాళ్ళపాక అన్నమయ్య భార్య
**తరిగొండ వెంగమాంబ**
**నంది తిమ్మన్న:** శ్రీకృష్ణదేవరాయల అస్థాన కవి
**మద్దయ్యగిరి మల్లన్న:** విజయనగర సామ్రాజ్య ఆస్థాన కవి
**అయ్యలరాజు రామభద్రుడు:** విజయనగర సామ్రాజ్య ఆస్థాన కవి
**రామరాజభూషణుడు** (భట్టు మూర్తి): విజయనగర సామ్రాజ్య ఆస్థాన కవి
**పాల్కూరికి సోమనాథుడు**

**ఆధునిక సాహితీవేత్తలు:**

**గురజాడ అప్పారావు:** కన్యాసుల్కం నాటకం/నవల రచయిత
**విశ్వనాథ సత్యనారాయణ**
**చల్లాపల్లి వెంకటశాస్త్రి:** (1870–1950): తిరుపతి వెంకట కవులలో ఒకరు
**దివాకర్ల తిరుపతి శాస్త్రి:** (1872–1919): తిరుపతి వెంకట కవులలో ఒకరు
**దేవులపల్లి కృష్ణశాస్త్రి:** కవి
**పానుగంటి లక్ష్మీనరసింహారావు**
**చిలకమర్తి లక్ష్మీనారసింహం**
**పరవస్తు చిన్నయ్యసూరి**
**బలిచేపల్లి లక్ష్మీకాంతం**
**వేటూరి ప్రభాకర శాస్త్రి**
**గుడిపాటి వెంకటాచలం**
**మంగలంపల్లి బాలమురళీకృష్ణ:** గొప్ప కర్ణాటక సంగీత గాయకుడు, కవి
**వేటూరి సుందరరామ మూర్తి**
**శ్రీరంగం శ్రీనివాసరావు(శ్రీశ్రీ)**
**ఆరుద్ర**
**గరిమెళ్ళ సత్యనారాయణ:** "మాకొద్దీ తెల్లదొరతనం" రచయిత
**రాయప్రోలు సుబ్బారావు:** "ఏ దేశమేగినా ఎందు కాలిడినా" పాట రచయిత. అలాగే ఎన్నో ఎన్నో పాటలు వ్రాసెను.
**పుట్టపర్తి నారాయణాచార్యులు**
**గిడుగు వెంకట రామ్మూర్తి:** తెలుగు భాషా,వ్యవహారిక తెలుగు భాష ఉద్యమకర్త,
**మల్లంపల్లి శరభేశ్వరశర్మ**
**మొక్కపాటి నరసింహాశాస్త్రి:** బారిష్టరు పార్వతీశం నవలా రచయిత
**కాళోజీనారాయణరావు**
**వేదం వెంకటరాయశాస్త్రి**
**దాశరథీ కృష్ణామాచార్యులు**
**కొడవటిగంటి కుటుంబరావు,**
**మధునపంతులు సత్యనారాయణ శాస్త్రి**
**మధిరసుబ్బన్న దీక్షితులు:** కాశీమజిలీ కథల, నీతికథల పుస్తక రచయిత.
**దేవరకొండ బాలగంగాధర తిలక్**
**చాగంటి సోమయాజులు**
**గుంటూరు శేషేంద్ర శర్మ**
**నిడుదవోలు వెంకటరావు**
**శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి**
**అడివి బాపిరాజు:** కథా రచయిత
**జ్వాలాముఖి:** వీరవల్లి రాఘవాచార్యులు కలం పేరు
**తెన్నేటి హేమలత**
**కనుపర్తి వరలక్ష్మమ్మ**
**గరికపాటి నరసింహారావు సహస్రావధాని**
**కొప్పరపు సోదర కవులు**
**వేదం వెంకటరాయశాస్త్రి**
**గొల్లపూడి మారుతీరావు:** రచయిత, జర్నలిస్ట్, సినీనటులు
**రాళ్ళపల్లి అనంత కృష్ణశర్మ:** కవి, అన్నమాచార్య ప్రాజక్ట్, టిటిడీ, స్థాపక సభ్యుడు
**పింగలి లక్ష్మీకాంతం**
**అయలసోమయాజుల వెంకట రాజారావు:** విమర్శకుడు, గీటుతో గీత, శివానందలహరి, సమయోచిత పద్య రత్నమూలం, సోమేశ్వర శతకం, రచయిత

**శాస్త్రవేత్తలు, విద్యావేత్తలు:**

**గూడూరు వెంకటాచలం:** భారతదేశ హరిత విప్లవ పితామహుడు
**మోక్షగుండం విశ్వేశ్వరయ్య:** ఇంజనీర్, విశాఖపట్నం హార్బరు ఇంజనీర్
**యల్లాప్రగడ సుబ్బారావు:** కేన్సర్ ట్రీట్‌మెంట్‌లో ప్రధాన పాత్ర పోషించెను, ఒక ఫంగస్ ఆయన పేరుతో సుబ్బరోమిసెస్ స్ప్లెండెన్స్ అని ఉండెను
**సూరి భగవంతం:** శాస్త్రవేత్త ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్, డిఫెన్స్ రిసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ డైరెక్టర్,
**మతుకుమల్లి విద్యాసాగర్:** సెంటర్ ఫర్ ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ అండ్ రొబోటిక్స్, డిఆర్‌డిఒ డిఫెన్స్‌లాబ్, బెంగళూరులకు మాజీ డైరక్టర్
**వులిమిరి రామలింగస్వామి:** మెడికల్ సైంటిస్ట్, ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ మాజీ జనరల్ డైరక్టర్
**అయ్యగారి సాంబశివరావు:** ఎలక్ట్రానిక్స్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ వ్యవస్థాపకుడు. వీరు హోమీ భాభా మరియు విక్రం సారాభాయ్‌లతో కలసి పనిచేసెను

**సంగీత విద్వాంసులు**

**నూకల చిన్న సత్యనారాయణ,** నేదనూరి కృష్ణమూర్తిలకు గురువు
**వోలేటి వేంకటేశ్వర్లు:** కర్ణాటక సంగీత గాయకులు
**పూర్ణం పురుషోత్తమశాస్త్రి:** కర్ణాటక సంగీత గాయకులు
**పత్రయాని సీతారామశాస్త్రి:** కర్ణాటక సంగీత గాయకులు

మిగతా ప్రక్కపేజీలో . . .

21 వ పేజీ తరువాయి . . . . .

**ఉప్పలపుశ్రీనివాస్:** మాండొలిన్ వాయిద్యకారుడు
**మల్లాది సోదరులు:** శ్రీరాంప్రసాద్ మరియు రవికుమార్ – సంగీత కర్ణాటక సంగీత గాయకులు
**ప్రియ సిస్టర్స్:** హరిప్రియ & షణ్ముకప్రియ – కర్ణాటక సంగీత గాయకులు
**పంతులరామ:** కర్ణాటక సంగీత గాయకులు
**ఎ.కన్యాకుమారి:** వయోలిన్ వాయిద్యకారులు
**డి.శ్రీనివాస్:** వీణా వాయిద్యకారులు
**చిట్టిబాబు:** వీణా వాయిద్యకారులు
**ఇమని శంకరశాస్త్రి:** వీణా వాయిద్యకారులు
**సిద్దేంద్రయోగి:** కూచిపూడి పితామహుడు
**వేదాంతం సత్యనారాయణ శర్మ,** కూచిపూడి నృత్యకారుడు,పద్మశ్రీ గ్రహీత
**ఆదిభట్ల నారాయణదాసు:** ప్రఖ్యాత హరికథామృతం
**వెంపటి చిన్న సత్యం:** నృత్యకారుడు, కూచిపూడి నాట్య గురువు
**పద్మశ్రీ శ్రీరంగం గోపాలరత్నం:** తెలుగు గాయకుడు
**టంగుటూరి సూర్యకుమారి:** మొదటి మిస్ ఆంధ్రా
**ఘంటశాల వేంకటేశ్వర రావు:** గాయకులు, కంపోజర్
**యస్.పి. బాలసుబ్రహ్మణ్యం:**గాయకులు, కంపోజర్
**రామకృష్ణ: గాయకులు:**కంపోజర్.
**గరిమెళ్ళ బాలకృష్ణప్రసాద్:** అన్నమాచార్య ప్రాజక్ట్, తిరుమల తిరుపతి దేవస్థానములో గాయకులు
**నండూరి సుబ్బారావు:** ఎంకి పాటలు
**వింఝమూరి అనసూయదేవి:** కర్ణాటక సంగీతం మరియు జాన పద సంగీత గాయకులు
**వి.రామరత్నం:** గాయకులు, కంపోజర్

## కథా రచయితలు మరియు ఇతర రచయితలు

**మధురాంతకం రాజారాం**
**బళ్లారి రాఘవ (బళ్లారి రాఘవాచార్యులు)** – రచయిత
**ధర్మవరం రామకృష్ణాచార్యులు:** నాటక రచయిత
**ద్వివేదుల విశాలాక్షి:** షార్ట్ స్టోరీస్
**కరుణశ్రీ** (జంధ్యాల పాపయ్య శాస్త్రి)
**సత్యం శంకరమంచి:** అమరావతి కథలు
**కొవ్వలి లక్ష్మీనరసింహరావు:** 1000 ప్రసిద్ధ తెలుగు నవలల రచయిత (కొవ్వలి వారి నవలలు పేరుతో ప్రసిద్ధమైనది)

## ఆధ్యాత్మిక గురువులు, ఆధ్యాత్మిక వేత్తలు

శ్రీపాద శ్రీవల్లభస్వామి, గురుచరిత్ర ప్రకారం కలియుగంలో దత్తాత్రేయులవారి మొదటి అవతారం
**చిన్నజియర్ స్వామి**
**వల్లభా ఆచార్య:** శ్రీవల్లభ సాంప్రదాయం సృష్టికర్త, ఈ సాంప్రదాయం ఎక్కువగా ఉత్తర్‌ప్రదేశ్, బెంగాల్, రాజస్థాన్ మరియు గుజరాత్ లలో మనకు కనిపించును
**జిడ్డు కృష్ణమూర్తి:** ఫిలాసఫర్
**మాస్టర్ సి.వి.వి.:** యోగా గురువు
**శ్రీగణపతి సచ్చిదానంద స్వామిజీ:** అవధూత దత్తపీఠం మైసూరు
**సద్గురు శివానంద మూర్తి:** శివగంగాట్రస్టు, బీమిలీ వ్యవస్థాపకుడు
**స్వామి జహజానంద సరస్వతి:** గురువు
**యక్కిరాల భరద్వాజ:** "మాస్టర్ గారు" అని కూడా పిలువబడుతాడు. సాయిబాబా సాంప్రదాయాన్ని తెలుగు రాష్ట్రాల్లో సుప్రసిద్ధం చేసెను.
**యక్కిరాల కృష్ణమాచార్య:** మాస్టర్ ఇకెగా పిలువబడుతారు
**బ్రహ్మర్షి సుభాష్ పత్రి:** పిరమిడ్ ధ్యాన కేంద్ర
**చిట్టమూరు రామయ్య:** థియోసఫి ఫాలోఆర్
**చాగంటి కోటేశ్వరరావు**
**సామవేదం షణ్ముఖశర్మ**
**మల్లాది చంద్రశేఖర శాస్త్రి**
**ఉషశ్రీ** (పూర్ణాపండ దీక్షితులు)
**గరికపాటి నరసింహారావు**
**శ్రీభారతీ తీర్థ స్వామి:** 36వ మరియు ప్రస్తుత శారదాపీఠాధిపతులు
**శ్రీఅభినవ విద్యాతీర్థ స్వామి:** 35వ శృంగేరీ శారదాపీఠాధిపతులు
**శ్రీచంద్రశేఖరేంద్ర భారతీ 3వ స్వామి:** 34వ శృంగేరీ శారదాపీఠాధిపతులు
**శ్రీసచ్చిదానంద శివాభినవ నృశింహభారతీస్వామి:** 33వ శృంగేరీ శారదాపీఠాధిపతులు
**శ్రీశంకర విజయేంద్ర సరస్వతీ స్వామిగల్:** కంచీకామకోటీ పీఠం జూనియర్ పొంటిఫ్

**క్రీడలు:**
**వి,వి.ఎస్.లక్ష్మణ్:** క్రికెట్ టీమ్ సభ్యుడు
**రోహిత్ శర్మ:** క్రికెట్ టీమ్ సభ్యుడు
**ఎం.ఎల్ జయసింహ:** టెస్ట్ క్రికెటర్
**అవసరాల రావు:** క్రికెటర్
**భావరాజు వెంకటకృష్ణారావు:** క్రికెటర్
**వేదం జయశంకర్:** క్రికెట్ కరస్పాండెంట్

## వ్యాపారవేత్తలు

**కాశీనాథుని నాగేశ్వరరావు:** ఆంధ్రపత్రిక దినపత్రిక మరియు అమృతాంజన్ లిమిటెడ్ వ్యవస్థాపకులు
**భోగరాజు పట్టాభిసీతారామయ్య:** ఆంధ్రాబ్యాంక్ వ్యవస్థాపకులు
**అయ్యగారి సాంబశివరావు:** ఇసిఐఎల్ వ్యవస్థాపకులు

**ఇతరులు:**
**ఉప్పులూరి మల్లిఖార్జునశర్మ:** మద్యపాన నిషేధం ఉద్యమం
**కె.బాలగోపాల్:** గణిశాస్త్రవేత్త, అడ్వకేట్, మానవహక్కులు
**యుజి కృష్ణమూర్తి:** ఋషి, ఆధునిక ఫిలాసఫర్
**వరవర రావు:** మానవహక్కులు, కవి, జర్నలిస్టు

***పాఠకులకు గమనిక:*** ఈ పేర్కొన్న పేర్లునేగాక,మన బ్రాహ్మణుల పేర్లు, వారు ఏరంగ ప్రముఖులో తెలిపితే,మేము మీ పేరుమీద ఆ వివరాలు ప్రచురించగలం. **–సంపాదకులు**

అర్చకుల వార్తలు

## శాస్త్రీయ విధానంలో తెలంగాణా అర్చకుల వేతనాలు



హైదరాబాద్: తెలంగాణా దేవాలయాల్లో పనిచేస్తున్న అర్చకులు,ఆలయ ఉద్యోగుల వేతనాలను శాస్త్రీయ విధానంలో చెల్లించేందుకు ఒక పథకాన్ని రూపొందిస్తున్నామని దేవాదాయ,ధర్మాదాయ కమీషనర్,రెవిన్యూ(ఎండోమెంట్స్) ప్రిన్సిఫల్ సెక్రటరి శివశంకర్ తెలిపారు. ఆలయ అర్చకులు,ఉద్యోగుల ప్రతినిధులుగా ధార్మికపరిషత్తు (ఎండోమెంట్స్ ప్రధాన కార్యాలయం)లో సెప్టెంబరు 23వతేదీన జరిగింది. ఈఅంశంపై దీర్ఘంగా చర్చలు జరిగాయి. దేవాదాయ మంత్రి ఏ.ఇంద్రకిరణ్‌రెడ్డి,ప్రభుత్వ సలహాదారు కే.వి.రమణాచారి ఆదేశాల మేరకు చర్చలు కొనసాగాయి. ఇప్పటికే పలు పర్యాయాలు వివిధ స్ధాయిలలో చర్చలు జరిగినప్పటికీ తుది నిర్ణయం తీసుకోలేదు.

అర్చకులు,ఉద్యోగులకు సంబంధించిన పూర్తి వివరాలు ప్రస్తుతం లేకపోవడంవల్ల తొలుత ఈ వివరాలను సేకరిస్తున్నామని ఫోటోలతో సహా సేకరిస్తున్న ఈ డేటావల్ల ఖచ్చితమైన సమాచారం ప్రభుత్వం వద్ద వుంటుందని శివశంకర్ ఈ సందర్భంగా వెల్లడించారు. అర్చకులు,ఉద్యోగులకు వేతనాలు చెల్లించేందుకు ప్రత్యేక నిధి ఏర్పాటు చేసే అంశం పైనే ఎక్కువ సేపు చర్చలు జరిగాయి. తొలుత 200కోట్ల రూపాయలతో ఫండ్ ఏర్పాటు చేయాలని, దశలవారీగా ఆలయాలనుండి లభించే నిధులను ఈ ఫండ్‌లో జమ చేయాలని అర్చకులు,ఉద్యోగుల సంఘాల నేతలు ఈ సందర్భంగా సూచించారు. అలాగే అర్చకులు,ఉద్యోగుల కోసం సంక్షేమ మరో నిధి కూడా ఏర్పాటు చేయాలని కోరారు. తెలంగాణా ప్రాంతంలో ప్రస్తుతం 5,6 దేవాలయాలకు ఈ.వో ఉన్నారని గుర్తుచేశారు. ప్రతి దేవాలయానికి ఒక ఈ.ఓను నియమించేందుకు వీలుగా సీనియర్ అసిస్టెంట్లు,సూపరిండెంట్లకు తదితదితరులకు ప్రమోషన్లు ఇవ్వాలన్న అంశంపై కూడా చర్చలు జరిగాయి. నియమావళి ప్రకారం మొత్తం ఈ.ఓ పోస్టుల్లో 20శాతం పోస్టులను దేవాలయ ఉద్యోగులకు రిజర్వు చేశారు. ఈ రిజర్వేషన్ ప్రకారమే ఖాళీలను భర్తీ చేయాలని ఉద్యోగులు కోరారు. వెంటనే ప్రమోషన్లు ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటామని శివశంకర్ హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో దేవాదాయ శాఖ తరుఫున శివశంకర్‌తో పాటు డిప్యూటి కమీషనర్ డి.రామకృష్ణారావు, జాయింట్ కమీషనర్ కృష్ణవేణి,అర్చకుల జే.ఏ.సి.ఛైర్మన్ గంటూ భానుమూర్తి,ఉద్యోగుల జే.ఏ.సి.ఛైర్మన్ పి.నరసింగరావు,ఉద్యోగ సంఘం అధ్యక్షులు రంగా రెడ్డి,అర్చక ప్రతినిధులు వెంకటేశ్వరశర్మ తదితరులు పాల్గొన్నారు.

## నవ్యాంధ్రలో అర్చకుల ఉధృత ఉద్యమం

విజయవాడ:రాష్ట్రంలో అనేక దేవాలయాల్లో అర్చకుల పరిస్ధితి దుర్భరంగా ఉందని,మార్పుకోసం దశల వారీగా ఉద్యమం మహోధృతం చేస్తామని నవ్యాంధ్రప్రదేశ్ అర్చక మహాసభ తీర్మానాన్ని ఆమోదించింది. విజయవాడ లబ్బీపేటలో శ్రీవెంకటేశ్వర స్వామి కళ్యాణమండపంలో 13జిల్లాల అర్చక జన మహాసభ సెప్టెంబరు 13వతేదీన జరిగింది. అన్ని ఆగమాల నుంచి అర్చకులు,ప్రతినిధులు న్యాయసమస్యల పరిష్కారానికి జరిపే పోరాటానికి మరింత సంఘటితం కావాలని పిలుపు నిచ్చారు. నవ్యాంధ్ర ప్రదేశ్ అర్చక గర్జన 3నెలల్లో నిర్వహించాలని సమావేశం నిర్ణయించింది. **దశలవారీగా నిరశనలు,ఆందోళనలు ఉధృతం చేసి ప్రభుత్వంపై సంఘటితంగా ఒత్తిడి ప్రారంభించాలని అర్చక జన సభ నిర్ణయించింది. విధులకు ఇబ్బంది లేకుండా ఉదయం 11గంటల తర్వాత సాయంత్రం 4గంటల లోపు మండల,డివిజన్,జిల్లా కేంద్రాలలో నిరసప్రదర్శనలు,వినతి పత్రాలు అధికార యంత్రాంగం ద్వారా ప్రభుత్వం దృష్టికి అర్చక జన సభ తీర్మానాన్ని ఆమోదించింది.** శాంతి యుతంగా, న్యాయపరంగా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు. అర్చకులకు దేవాలయాల నుండి కాకుండా నేరుగా ప్రభుత్వం ట్రజరీ జీతాలు చెల్లిస్తామని ఇచ్చిన హామీలు హామీలు గానే మిగిలాయని ఉత్తరాంధ్ర అర్చక సంఘం ప్రధాన కార్యదర్శి ఆయలూరి శ్రీనివాస దీక్షితులు విమర్శించారు. పలు ఆలయాల్లో ధైపదీపనైవేధ్యాలతో పాటు అర్చకులకు కనీస జీతభత్యాలు లేక దుర్భర జీవితం గడుపుతున్నారని యువజన సంఘం నాయకుడు గూడూరు లక్ష్మీపతి ఆవేదన వ్యక్తం చేశారు. దేవాదాయ శాఖలో జరుగుతున్న అవినీతి బంధుప్రీతిని అరికట్ట డానికి ప్రజల్లో చైతన్యం తీసుకుని రావాలని పలువురు అర్చకులు జన సభను కోరారు. ఆదాయం పేరుతో ఆరు ఏ.బి.సి.డీలుగా వర్గీకరించినా ఏమాత్రం అర్చకులకు న్యాయం జరగడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టు వంశపారంపర్య హక్కు రద్దు చేసేటప్పుడు అర్చకులు సుఖమైన జీవితం గడపడానికి తగు చర్యలు అమలుపర్చటానికి ఆదేశాలు జారీ చేసిందన్నారు. ప్రతినిత్యం మంత్ర ఉచ్చారణలో **"సర్వేజన సుఖినోభవంతు"**అని వల్లించే అర్చకులకు పాలకులు దుర్భరమైన జీవితాన్ని ఇస్తున్నారని అధ్యక్షుడు రేజేటి రాజేష్,సహాయ కార్యదర్శి పానంగిపల్లి వాసుదేవ దీక్షితులు,నవులూరి సాయిబాబా దీక్షితులు,మామిళ్ళపల్లి ఫణికు మార్, కన్వీనర్ సుదర్శనం నారాయణాచార్యులు ఆక్రోశం వ్యక్తం చేశారు.



## బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్రమహిళా అధ్యక్షురాలిగా విజయలక్ష్మి



విజయవాడ: బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య రాష్ట్రమహిళా అధ్యక్షురాలిగా విజయవాడకు చెందిన యల్లాప్రగడ విజయలక్ష్మి నియమితులయ్యారు. ఈ నియామక పత్రాన్ని ఆమెకు ఆలిండియా బ్రాహ్మి ఫెడరేషన్ జాతీయ గౌరవ సలహాదారు కోటాశంకరశర్మ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోనూరు సతీష్‌శర్మ అందజేశారు. ఈకార్యక్రమంలో బ్రాహ్మణ సేవా సంఘం యువజన విభాగం అధ్యక్షులు ద్రోణంరాజు రవికుమార్,అర్బన్ అధ్యక్షులు ప్రయాగ కృష్ణ,నాయకురాలు లీలా తదితరులు పాల్గొన్నారు.

అవి, ఇవి అన్నీ

## కుల దైవం గురించి చాగంటి వారి మాటలలో...



పుట్టినిల్లు,మెట్టినిల్లు అని రెండు కులదైవములను కొలుచుకోవడం స్త్రీలకు మటుకే చెల్లును.మనము కులదైవములను కొలుచుకోకపోతే మనం చేసే పనులలో చిక్కులు,ఉద్యోగ వ్యాపారరీత్యా మందము,ఎదురు చూడని నష్టము ఇలా ఎన్నో కష్టనష్టములకు గురి కావలసి వచ్చును. కుల దైవ దోషము వుండేటప్పుడు మనం ఏదైవమును కొలుచుకున్నా సరైన ఫలితములు లభించదు.అందువలన ఏడాదికి ఒక మాటైనా మీకులదైవ కోవెలకు వెళ్ళి పూజాదులు చేసుకోండి. మనలను కాపాడే దైవం మన ఇంటి దైవం. మనతో కూడా వుండి చనిపోయిన మన పూర్వీకులు కన్యగానో,సుమంగళిగానో చనిపోయిన వారు,మనిష్టదైవం దీనినే ఇంటి దేవత,కుటుంబ దేవత,కన్నాదైవం,సుమంగళి ప్రార్ధన అని కొలుచుకుంటాము.

**కులదైవం:–** ఒక వంశములో పరం పరానుసారంగా జీవించేవారికి కులం అని పేరు. వీరనేకంగా పురుష సంతానం,దాయాదులు, జ్ఞాతులు మటుకే,ఇలాంటి కులానికే ప్రత్యేకమైన దైవం కోవెల వుండును. ఈకులదైవములను కొలుచుకున్న కోటి పర్యాయముల ఫలితము లభించును.గురువును మరచినా కుల దైవమును మరవద్దు అనేది మన పెద్దల వాక్కు.ఇంటిలో ఏ ప్రయోజనము అంటే వివాహం,ఉపనయనం,శ్రీమంతం లాంటి ఏ శుభకార్యం చేసినా పత్రికలో కులదైవం పేరు వేయడం పరిపాటి.


**జాతిదైవం:–** పైన చెప్పిన కులాల సమూహమే ఒక జాతి.ఈ జాతులకు ఉండే దైవమే అని పరిగణింపబడును.వీటిలో అనేకముగా స్త్రీ దైవములే ఎక్కువగా వుండును. ఉదాహరణకు: శ్రీవేంకటేశ్వరస్వామి,సాయిబాబా లాంటివి.

**గ్రామదేవతలు:–** కుల జాతి సమూహమును కాపాడేది గ్రామదేవత.ఊరిప్రజలందరూ జాతి,మత బేధం లేకుండా కొలుచుకునే దేవత అనేకముగా గ్రామ దేవతలు కాళీమహమ్మారి లేక వీరభద్రుడు,మునీశ్వరుడు లాంటివి వుంటుంది.ఒక కుటుం అవిచ్ఛిన్నముగా వృద్ధి కావాలంటే కులదైవ పూజ చాలా అవసరం. కులదైవ దోషం ఉంటే మిగతా దైవముల అనుగ్రహము అభించదు.కుల దైవ అనుగ్రహం వలన పుత్రపౌత్రఅభివృద్ధి జరుగును. కుటుంబం సుఖసతోషంతో ఓలలాడును. అందరూ కలిసి కులదైవ పూజలు(అన్నదమ్ములు) చేసుకుంటే కులదైవమే కాకుండా మన పితరులు కూడా చాలా సంతసించి ఆశీర్వదిస్తారు.కులదైవ పూజ వలన ఇంటిలో పెళ్ళి కాని వారికి వివాహబంధం ఏర్పడడం,సంతానం లేని వారికి పుత్రులు కలగడం, సఖ్యత లేకుండా పోట్లాడుకునే దంపతులమధ్య అన్యోన్యభావం ఏర్పడడం,జీవితం మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లడం నేటికీ మనకు లభించే నిదర్శనం.ఏ వంశంలోనూ 13 తరాలకు అనంతరం ఒకే దైవం ఉండదు. దానికి నిదర్శనం మన గృహములో ఒక్కటి పిల్లలు లేకుండా పోవడం,ఉన్నా కేవలం స్త్రీసంతానం మటుకే ఉండడం. దీనిని మనం నేరుగా చూస్తున్నా కదా! ఏ కుల దైవమని ఒక వంశములో 13 తరాలకు మించదు అంటే అంతతో ఆగిపోవును.వృద్ధిలేకుండా. ఇది నేటి విజ్ఞానం కూడా ఒప్పుకుంటుంది.

## గోత్రమంటే . . .

గోత్రమంటే నిజానికి **"గోశాల"** అని అర్ధం.సనాతన కాలంలో ఒకే వంశానికి చెందినవారంతా వారి వారి గోవులను ఒకే చోట వుంచి కాపాడుకొనేవారు.ఆ ప్రదేశాన్ని **"గోత్రం"** అని పిలిచేవారు.కాలక్రమేణ ఆ పదానికి అర్ధం మారి,ఒక వంశము వారి పూర్వీకుల పరంపరంగా సంభవించిన మూల పురుషుడు (ఋషి యొక్క) పేరునే వారి గోత్రముగా పిలవడం మొదలైంది.ఒక గోత్రం వారంతా ఒకే వంశానికి చెందిన వారు అని అనుకుంటారు.ఒకే గోత్రపువారు వివిధ వంశాలలో వున్నవారు,వివిధ వర్ణాలలో కూడా వున్నవారు.ఇవి బ్రాహ్మణ గోత్రాలు,క్షత్రియ గోత్రాలు,వైశ్యగోత్రాలు ఇలా వున్నప్పటికి కొన్ని గోత్రాలు పరిపాటిగా అన్ని వంశాలలోనూ వున్నాయి. **ఇలా గోత్రాలు అన్ని వర్ణాలలో కలిసి వుండటానికి కారణం:–** సనాతనంగా వచ్చిన గోత్రాల మూల ఋషుల వివరాలు పరిశీలిస్తే,ఆ ఋషులు అచ్చంగా 8మంది!విశ్వామిత్ర,జమదగ్ని,భారద్వాజ,గౌతమ, అత్రి,వశిష్ఠ,కశ్యప మరియు అగస్త్య ఋషుల పేర్లమీద ఆయా గోత్రాలు ఏర్పడ్డాయి. తర్వాత కాలంలో లక్షల కొలది లెక్కలేనన్ని గోత్రాలు పుట్టుకొచ్చాయి.ఒక్కొక్క ఋషి పేరుతోను,ఇతర ఋషుల సంబంధాలతో అనేక కలయికలు కలిగి గోత్రాలు ఏర్పడ్డాయి. ఆ గోత్రజుల సంతానానికి అదే గోత్రము. నాది ఫలాన ఋషి యొక్క గోత్రము అని చెబితే దానర్ధం పరం పరంగా వచ్చిన ఆ ఋషి సంతానంలో ఎక్కడ వంశం ఆగిపోకుండా అఖండంగా వచ్చిన మగ సంతానంలో ఒక్కణ్ణి అని చెప్పడం అన్నమాట.ఆడ పిల్లలు పుడితే పెళ్ళిఅయ్యాక భర్త గోత్రమే వారి గోత్రమౌతుంది. సగోత్రుల అంటే అబ్బాయి,అమ్మాయి ఒకే గోత్రం అయితే వారు ఒకే ఇంటి వారు అయ్యి, అన్నా చెల్లెళ్ళు అవుతారు కాబట్టి వివాహ మాడరాదు.

**విదేశాలలో గోమూత్రంతో షాంపూ:** తల నీళ్ళోసుకోవాలనుకొనగానే అంతరికీ గుర్తుకు వచ్చేది **"షాంపూ"**నే.మన దేశంలో



గోమూత్రంతో షాంపూ తయారు చేస్తారంటే ఆశ్చర్యపడాల్సిన పనిలేదుకానీ,విదేశాలలోనూ ఇలా తయారయ్యిందంటే సంభ్రమాశ్చర్యాలకు గురు కావల్సిందే. యూనివర్శిటీ ఆఫ్ రేక్‌జావిక్ ఐస్‌ల్యాండ్‌కు చెందిన ఆరుగ్గురు ఔత్సాహిక విద్యార్థులు గోమూత్రంతో షాంపూ తయారు చేశారు. ఇంకా విచిత్రమేమంటంటే ప్రయోగాత్మకంగా వారే వారే ఆ షాంపూతో తలకు పోసుకున్నారట. ఆ తర్వాత చూస్తే ఇంకేముంది కేశాలు తళుక్కుమన్నాయట. దానికి **"క్యూషాంపూ"** అని నామకరణం చేశారట.ఇది గోమూత్రంతో తయారు చేసిన షాంపూ అయినందువల్ల పర్యావరణానికి ఎటువంటి హానీ కలుగదని వారు చెబుతున్నారు.

"పాత్రత నెరిగి దానం చేయాలి."



# జ్యోతిర్మార్గదర్శిని

–జ్యోతిష మిత్ర,జ్యోతిషమార్తాండ,జ్యోతిషకిశోర,
శ్రీ అమరా సురేష్‌కుమార్,యం.ఏ(ఆస్ట్రో), హైదరాబాద్.

**1.కుమ్మరగుంట కీర్తిసాగర్,గుంటూరు**

ప్రశ్న: కుటుంబపరంగా,వృత్తిరీత్యా ఎలా ఉంటుంది?

***జవాబు:*** మీ జన్మనక్షత్రం పూర్వాషాఢ–3వ పాదం, ధనుస్సు రాశి,వృశ్చిక లగ్నం,ప్రస్తుతం రాహు గ్రహ మహాదశ జరుగుతున్నది. ఈ రాహువు మీ జన్మలగ్నానికి అష్టమ రాశి సంచారం,రాశి నుండి సప్తమ రాశి సంచారం కావున మీ జీవితంలో కొన్ని ముఖ్య సంఘటనలు.మీకు వైక్లభ్యములు,చికాకులు కల్పించును. ప్రస్తుతం మీకు ఏలినాటి శని జరుగుచున్నది. ప్రారంభించిన పనులు సరిగా నెరవేర కుండుట,వృధాప్రయాణాలు,అనవసర వాదోపవాదాలు మీ జీవితంలో జరుగుచుండును.2016 ఆగష్టు నెల నుండి మానసిక ఉపశాంతి లభిస్తాయి. మీరు ప్రతిరోజూ ఈ క్రింది శ్లోకమును 1జపమాలతో సాయంకాల సమయంలో చేయవలెను.

*శ్లో॥ పరిసర విన తానాం మూర్ధ్ని దుర్వర్ణ పంక్తిం*
*పరిణమయసి శౌరే: పాదుకే! త్వం సువర్ణం ।*
*కుహకజనవిదూరే సత్పథే లబ్ధవృత్తే:*
*క్వ ను ఖలు విదితస్తే కో2ప్యసా ధాతువాదీ: ॥*

**2.బొడ్డుపల్లి వేంకట శేషకామేశ్వరశాస్త్రి,నరసరావుపేట.**

ప్రశ్న: ఆరోగ్యములో చికాకులు,ఆరోగ్యపరిస్థితి ఎలా ఉండును?

***జవాబు:*** శని మహాదశలో శని అంతర్దశ జరుగుచున్నది.మీ జాతకములో శని రాశిరీత్యా లగ్నరీత్యా బాధకుడు కావటంచేత మీ ఆరోగ్య సమస్య మరింత జటిలం అవుతుంది.2016 మే నుండి చికాకులు తొలుగుటకు అహస్కారం కలదు. మీరు శ్రీఉగ్ర శరభే శ్వరస్వామి వారికి 5పౌర్ణమి తిధులందు హోమం చేయించిన మీ ఆరోగ్యం బాగుపడును. ఈ క్రింది శ్లోకమును 1 జపమాలతో నిత్యం చేసిన ఎడల మీరు ఆరోగ్యంతో తులతూగగలరు.

*శ్లో॥ కనక రుచిరా కావ్యాఖ్యాతా శనైశ్చరణోచితా*
*శ్రితగురుబుధా భాస్వద్రూపా ద్విజాధిప సేవితా,*
*విహిత విభవా నిత్యం విష్ణో: పదే మణిపాదుకే ।*
*త్వమసి మహతీ విశ్వేషాం న:శుభా గ్రహమండలీ॥*

**3.ఎ.అఖిల,రాజాం.**

ప్రశ్న:పి.జి చదువుతోంది.మంచి ఉద్యోగం వస్తుందా? భవిష్యత్తు ఎలా ఉంది? ప్రభుత్వ ఉద్యోగం వస్తుందా?

***జవాబు:*** జాతకురాలు మఖ నక్షత్ర 4వ పాదం,సింహరాశి,కుంభ లగ్నంలో జన్మించింది. ప్రస్తుతం శని గోచార రీత్యా అర్ధాష్టమ రాశి సంచారం.మహాదశ రీత్యా ఈ మెరకు సూర్యగ్రహ దశ జరుగుతున్నది. భవిష్యత్తు ఆశాజనకముగా ఉంది. ప్రభుత్వేతర సంస్థలో పనిచేసే అవకాశం ఉంది. వివాహ అవకాశాలు 2016 సెప్టెంబరు నెల నుండి ప్రారంభమగును. కొంచెం ఆరోగ్య సమస్యలు కనిపిస్తున్నాయి. ఈ క్రింది శ్లోకమమును ప్రతి మంగళ/గురు/శని వారములలో 21మార్లు చదువుకున్న అన్ని శుభాలు చేకూరును.

*శ్లో॥ మధురం మణి పాదుకే ! ప్రవృత్తే*
*భవతీ రంగపతేర్వి హారకాలే ।*
*అభయార్ధనయా సమభ్యుపేతాన్*
*అవిసం వాదయ తీవ మంజు నాదై:॥*

**4.టి.వేణుగోపాలరావు,ఒంగోలు.**

**ప్రశ్న: వివాహం ఎప్పుడు అవుతుంది? ప్రభుత్వ ఉద్యోగం ఎప్పుడు వస్తుంది? తెలియజేయగలరు–**

***జవాబు:*** మీకు వివాహ విఘ్నాలు తొలగుటకు హస్త నక్షత్రము అమావాస్య కూడిన రోజు రాహుకాల సమయంలో ఈశ్వరాభిషేకం చేసుకుని,నవగ్రహదానాలు చేసినట్లయితే వివాహ అనుకూలత పొందుదురు. మీరు కుడిచేయిచూపుడు బంగారంలో పొదిగిన కనకపుష్యరాగం ధరించిన ఎడల ప్రభుత్వ ఉద్యోగ అనుకూలం పొందుదురు. 2017 మే నెల నుండి ఉద్యోగ లాభం చేకూరును. పంచమి తిథితో కూడిన జ్యేష్ఠ నక్షత్రమున్న రోజున బుధగ్రహానికి జప,హోమ,దానాదులు చేసిన శీఘ్ర వివాహ అనుకూలత. ఈక్రింది శ్లోకమును వివాహ అనుకూలత,ఈ క్రింది శ్లోకమును ప్రతిరోజు ఒక జపమాలతో చేయవలెను.

*శ్లో॥ శుభప్రణాదా భవతీ, శ్రుతీవారి*
*కంఠేషు వైకుంఠపతీం వరాణాం*
*బధ్నాసి నూనం మణి పాద రక్షే*
*మంగళ్య సూత్రం మణి రశ్మి జాలై: ॥*

**5.**సి.హెచ్.వెంకట మహేష్ కుమార్,అద్దంకి.

**ప్రశ్న:నేను యం.బి.ఏ. చదివాను.ఉద్యోగం ఎప్పుడు వస్తుంది? ఎప్పుడు స్థిరత పడగలను?**

***జవాబు:*** జాతకుడు రోహిణి నక్షత్రం,3వ పాదంలో జన్మించారు. వృషభ రాశి వృషభ లగ్నం,మీ జాతక పరిశీలనలో రాహు,కేతు గ్రహాలు దుస్థాన సంచారం.నవమ,దశమాధిపతి ఐన శని వక్రించి కుజగ్రహవీక్షణ,కావున పై గ్రహములకు(4) శాంతి ప్రక్రియలు చేపట్టిన మీకు సత్వర ప్రయోజనం చేకూరుతుంది. ఈ క్రింది శ్లోకమును పఠించుట ద్వారా మీరు త్వరితగతిన జీవన విధానంలో మార్పులు సంతరించుకోగలుగుతారు.

*శ్లో॥ శుభసరణిరజోభి: శోభయంతీ ధరిణీం*
*పరిణతి రమణీయా ౼ ప్రక్షరంతీ ప్రమర్ధా ౼ ।*
*భవసి భువన వంద్యా పాదుకే, రంగ భర్తు:*
*శరణ ముపగతానాం శాశ్వతీ కామధేను: ॥*

(ఈశ్లోకం ప్రతిరోజూ ఉదయం,సాయంత్రం రెండుసార్లు పఠించవలెను)

**సమస్త సన్మాంగళాని భవంతు॥**

## పుష్పగిరి స్వామి శివైక్యం



హైదరాబాద్: జగద్గురు శంకరాచార్య మహాసంస్థానం శ్రీపుష్పగిరి పీఠాధిపతి (కడప జిల్లా వల్లూరు మండలం పుష్పగిరి గ్రామంలోవున్న పీఠం) శ్రీమదభినవోద్ధండ విద్యానృశింహ భారతీ స్వామి సెప్టెంబరు 27వతేదీన మధ్యాహ్నం గం॥3.45ని॥లకు తీవ్ర గుండెపోటుకు గురై శివైక్యం (బ్రహ్మీభూతులు) చెందారు. 76ఏళ్ళ వయస్సు వున్న భారతీస్వామి దాదాపు 60ఏళ్ళపాటు పుష్పగిరి పీఠాధిపతిగా కొనసాగారు. రాష్ట్రంలోనే కాకుండా విశ్వ వ్యాప్తంగా వున్న పీఠాధిపతి భక్తులు కలిసి 2015 జనవరి 25న 59వ పీఠాధిరోహణ మహోత్సవం జరిపారు. 1957 ఫిబ్రవరి 4న స్వామి 16వ ఏట పుష్పగిరి పీఠాధిపతి బాధ్యతలు స్వీకరించారు. ప్రధానమైన ఓ పీఠానికి ఆరు దశాబ్దాలపాటు అధిపతిగా వుండటం అరుదనే చెప్పాలి. ప్రధాన పీఠమైన కడపజిల్లా పుష్పగిరితోపాటు హైదరాబాద్ పీఠంలోను స్వామి ఎక్కువ కాలం గడిపేవారు. గత రెండు నెలలుగా **"చాతుర్మాస్య దీక్ష"**లో వున్న విద్యానృశింహభారతి హైదరాబాద్ పీఠంలోనే వుంటున్నారు. స్వామి పార్థివదేహాన్ని బేగంపేటలోని పుష్పగిరిపీఠానికి తరలించారు. సెప్టెంబరు 29వతేదీన కడపజిల్లా లోని వల్లూరు మండలంలోని పుష్పగిరిపీఠం ఆవరణలో అంతిమ సంస్కారం జరిగింది. ఈకార్యక్రమంలో భక్తులు విరివిగా హాజరయ్యారు.

## గంగాధర శాస్త్రి గానం చేసిన భగవద్గీత



భగవద్గీతకు భారతదేశంలో, గాన పద్ధతిలో ప్రచారం కల్పించిన వాడు తెలుగుదాదు (ఘంటసాల). కాబట్టి, భగవద్గీతను సంపూర్ణంగా గానం చేసే వాడు కూడా తెలుగువాడే కావాలన్న లక్ష్యంతో – ఘంటసాల భగవద్గీత స్ఫూర్తితో ప్రసిద్ధ సినీ నేపధ్యగాయకుడు, సంగీత దర్శకుడు గంగాధర శాస్త్రి భగవద్గీతలోని 700శ్లోకాలను తాత్పర్య సహితంగా గానం చేయడానికి సంకల్పించారు. ఈ సంపూర్ణ భగవద్గీత గాన యజ్ఞం 2006 జూన్25న శారదాపీఠాధిపతి శ్రీశ్రీశ్రీ స్వరూపా నందేంద్ర సరస్వతీ మహాస్వామి కరకమలాలమీద హైదరాబాద్‌లోని అన్నా ఆడియో ల్యాబ్‌లో ప్రారంభమై 6సంవత్సరాల కృషి అనంతరం 2012లో పూర్తి అయ్యింది. శ్రీఘంటసాల గౌరవార్థం ఆయన పాడిన 106శ్లోకాలను యథాతథంగా గానం చేస్తూ మిగిలిన శ్లోకా లను గంగాధరశాస్త్రి స్వీయ సంగీతంలో తాత్పర్య సహితంగా గానం చేసి 700శ్లోకాల భగవద్గీతను సంపూర్ణంగా రికార్డు చేశారు. దాదాపు 100మంది పండితులు,వాద్యకళాకారులు, సాంకేతిక నిపుణులు, భగవద్భంధువులు ఈ ప్రాజెక్టుకు సహకారం అందించారు. మహోపాధ్యాయ పద్మశ్రీ ఆచార్య శ్రీపుల్లెల శ్రీరామ చంద్రుడు **"సంస్కృతమిత్ర"**, డాక్టర్ ఆర్.వి.యస్.యస్. అవధానులు మరియు ఆచార్య శ్రీకోరాద సుబ్రహ్మణ్యంగార్ల పర్యవేక్షణలో ప్రామాణికస్థాయిలో ఈ ప్రాజెక్టు రూపుదిద్దుకుంది. ఘంటసాల గారికి భగవద్గీతకు పనిచేసిన సితార్ వాద్యకళాకారులు శ్రీజనార్ధన్,సౌండ్ ఇంజనీర్ హె.యం.వి. రఘు, సంగీత దర్శకులు శ్రీసంగీతరావు ఈ ప్రాజెక్టుకూడా గౌరవ హోదాలో పనిచేయడం విశేషం. ప్రపంచంలోని అత్యాధునిక సాంకేతిక విలువలతో డిజిటల్ స్టీరియో రికార్డింగ్ చేశారు. కర్ణాటకశాస్త్రీయ, హిందూ స్థాని,లలిత, జానపద, పాశ్చాత్య సంగీతాల మేళవింపుగా సాగే ఈ భగవద్గీత శ్రోతల్ని ఆధ్యాత్మిక సంగీత ధ్యానంలోకి తీసుకువెళ్ళేట్టుగా సాగు తుంది. ఒక గాయకుడు స్వీయ సంగీతంలో ఒక ప్రామాణిక గ్రంథాన్ని తాత్పర్య సహితంగా, సంపూర్ణంగా గానం చేసి,అత్యున్నత సాంకేతిక విలువలతో రికార్డుచేయడం భారతదేశ సంగీత చరిత్రలో ఇదే ప్రథమం.

### ధర్మసందేహాల ప్రశ్నలు పంపుటకు కూపన్

పేరు:..............................................

ఊరు:..............................................

మీప్రశ్న:..........................................

...................................................

...................................................

పంపినవారి సంతకము.

**గమనిక:** ప్రతినెలా 20వతేదీలోగా మీకు "యజ్ఞోపవీతం"పత్రిక అందనట్లయితే 20-30లోగా మీరు మీచందానెంబరు తెలుపుతూ, సెల్:9966250595కు యస్.యం.యస్.తెలపండి!


**కొద్ది కాపీలే ఉన్నాయి!**

**యజ్ఞోపవీతం వారి వివాహబంధం-3**

**500మంది అమ్మాయిలు+ 300 అబ్బాయిల వివరాల జాబితా**

వెల రూ. 200/-యం.ఓ చేసిన కొరియర్‌లో పంపుతాము.

**వివరాలకు:**

యజ్ఞోపవీతం,శివాలయం వీధి,

మార్కాపురం-523316,ప్రకాశంజిల్లాను సంప్రదించండి!

**ఇంటర్‌నెట్‌లో మీ అబ్బాయి/అమ్మాయి వివరాలు**

యజ్ఞోపవీతం ఇన్‌నెట్‌లో "యజ్ఞోపవీతంవివాహబంధం"లో మీ అబ్బాయి/అమ్మాయి ఫోటోతో వివరాల రిజిస్ట్రేషన్‌కు రూ.1050/-మాత్రమే.3నెలలు ఇంటర్‌నెట్‌లోను,ఫోటోతో 3నెలలు పత్రికలోను ప్రచురించి, 3నెలలు పత్రిక పంపబడును.

సెల్:9966250595

ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణసేవా సంఘ సమాఖ్యకు అనుబంధంగా

## ఒంగోలులో జిల్లా బ్రాహ్మణ సేవా సంఘం ఆవిర్భావం




ఒంగోలు: ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణసేవా సంఘ సమాఖ్యకు అనుబంధంగా ఒంగోలులో ఆగష్టు 26వతేదీన రాష్ట్ర సమాఖ్య ప్రధాన కార్యదర్శి సతీష్‌శర్మ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి కార్యవర్గాన్ని నిర్వహించారు. గౌరవ అధ్యక్షులుగా కె.రాఘవరావు,అడ్వయిజర్‌గా డి.వశిష్ట, అధ్యక్షులుగా అన్నంరాజు సుబ్బారావు,వర్కింగ్ ప్రెసిడెంట్‌గా యం. యస్.ఆర్.సి.మూర్తి,కార్యదర్శిగా రాచకొండ శ్రీనివాసశాస్త్రి,ఉపాధ్యక్షులుగా ఆర్.యం.రావు,కోశాధికారిగాయం.బి.గంగాధర్, సంయుక్త కార్యదర్శులుగా ఏ.భువనేశ్వరరావు,ఆర్.ముధుసూధనశర్మ, ఆర్గనైజింగ్ సెక్రటరి యం.యస్.మూర్తి,కార్యవర్గసభ్యులుగా డి.కిషోర్, యం. శ్రీనివాసరావు,కె.శివనారాయణ,యన్.రాఘవాచార్యులు,యన్. యస్.కే. సత్యనారాయణాచార్యులు 80మందితో జిల్లా కార్యవర్గం ఏర్పడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఆల్ ఇండియా బ్రాహ్మిణ్ ముఖ్య సలహాదారు కోట శంకరశర్మ తదితరులు పాల్గొన్నారు.

**బ్రాహ్మణుడిగా మీరు గర్వపడాలంటే**
**"యజ్ఞోపవీతం" మీ ఇంట్లో ఉండాల్సిందే!**





కుర్తాళం శంకరాచార్య పరమహంస పరివ్రాజకాచార్య జగద్గురు
శ్రీ.శ్రీ.శ్రీ సిద్ధేశ్వరానంద భారతీమహాస్వామివారి దివ్యాశీస్సులతో...

**బ్రాహ్మణ వివాహ ఉచిత సమాచార కేంద్రం**
(Estd.,1983)

శంకరమఠం, హనుమాన్‌పేట, విజయవాడ - 520 003.
సెల్: 9390176856, 9440158927, 8985061435



బ్రాహ్మణ వివాహ ఉచిత సమాచార కేంద్రం (1983), మరియు
అఖిల భారత బ్రాహ్మణ వివాహ సమాచార కేంద్రాల సమాఖ్య (1995) లు

వ్యవస్థాపకులు : కళ్యాణోపాధ్యాయ కీ॥శే॥ వడ్లమాని సూర్యప్రకాశరావుగారు

ప్రతి ఆదివారం ఉదయం గం. 10-00 నుండి
మధ్యాహ్నం 2-00 గం॥ వరకు పై చిరునామాలో
వధూవరుల సమాచారం ఉచితంగా పొందవచ్చు.
మరిన్ని వివరములకు పై నెంబర్లలో సంప్రదించగలరు.


## నెల్లూరులోని "స్వయంవరానికి" విశేష స్పందన

**వార్తలు**

నెల్లూరు:తెలుగు బ్రాహ్మణ వివాహ సమాచార కేంద్రాల అసోసియేషన్ చెన్నైయ్ శాఖ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 27న నిర్వహించిన ప్రథమ బ్రాహ్మణ వధఊవరుల పరిచయవేదికకు (నవీన స్వయంవరం) విశేష స్పంధన లభించింది. స్థానిక కోవిలూరు మఠంహాలులో జరిగిన నవీన స్వయంవరానికి తెలుగు,తమిళ బ్రాహ్మణ కుటుంబాలనుంచి వధూవరుల తల్లిదండ్రులు దాదాపు 200మందికి పైగా హాజరయ్యారు. చెన్నైయ్‌లోని శ్రీకృష్ణా మ్యారేజ్‌లింక్స్ నిర్వాహకులు యస్. ఇందిరా సదాశివరావు ఆధ్వర్యంలో వివాహ పరిచయవేదిక జరిగింది. ఈ కార్యక్రమానికి తెలుగు బ్రాహ్మణ వివాహ పరిచయ కేంద్రాల అసోసియేషన్ అధ్యక్షులు యం.కామేశ్వరప్రసాద్,ఉపాధ్యక్షులు జి.వి.శివనారాయణ,చెన్నైయ్ బ్రాంచ్ సహాయ కార్యదర్శి ఇందిరా సదాశివరావు,మల్లికార్జున(కనిగిరి),తిరుపతి భామాస్ గ్రూప్ అధినేత రఘు,తెలుగు బ్రాహ్మణ మహా సభ (టి.యం.వి) చైన్నైయ్ జీవిత సభ్యులు బాలసుబ్రహ్మణ్యం,హైదరా బాద్‌కు చెందిన శ్రీవైష్ణవి క్యేటరింగ్ తరుఫున వడ్లమాని సోమశేఖరశర్మ,తిరుపతికి చెందిన కే.సీతారామ్,డి.వి.ప్రసాద్‌అతిధులుగా హాజరయ్యారు. 10మందికి సంబంధాలు కుదిరాయి.నవీన స్వయంవరానికి సంబంధించిన వివరాలతో కూడిన **"సావనీర్"**ఆవిష్కరించారు. తెలుగు బ్రాహ్మణ వధూవరుల సంబంధాల కోసం ఉచిత సమాచారాన్ని శ్రీకృష్ణ మ్యారేజ్‌లింక్స్ ద్వారా తెలుసుకోవచ్చునని నిర్వాహకులు తెలిపారు. మరిన్ని వివరాలకు: సెల్:928949 8975కు సంప్రదించవచ్చు.

### కడప జిల్లా రాజంపేటలో శరన్నవరాత్ర మహోత్సవ వేడుకలు!

కడప జిల్లా రాజంపేటలో వెలిసియున్న జగద్గురు శ్రీశ్రీశ్రీ శంకరాచార్య దేవాలయం నందుగల శ్రీశారదాదేవివారి శరన్నవ రాత్రి మహోత్సవాలు అక్టోబరు 13వతేదీ నుండి 23వతేదీ వరకు జరగనున్నట్లు జగద్గురు బ్రాహ్మణ సేవా సంఘం వారు తెలిపారు. మధురభారతం మాధవశర్మ ఆధ్వర్యంలో పూజాకార్యక్రమములు జరుగనున్నట్లు వారు తెలిపారు. 23వతేదీన చండీ హెూమం, బ్రాహ్మణ సంతర్పణ జరుగగలదని నిర్వాహకులు తెలిపారు.

### భాగ్యనగర్‌లో ఘనంగా జరిగిన వివాహ పరిచయవేదిక!




హైదరాబాద్: భాగ్యనగర్ బ్రాహ్మణసంఘంవారు ఇటీవల నిర్వహించిన "బ్రాహ్మణ వివాహ పరిచయవేదిక" కార్యక్రమంలో యం.యల్.సి.రామచంద్రరావు,వివాహ పరిచయవేదిక నిర్వాహకులు పాల్గొన్నారు.

## ప్రకాశంజిల్లాలో పర్యటించిన జిల్లా సమాఖ్య ప్రతినిధులు



ప్రభుత్వం వారు నిర్వహించు బ్రాహ్మణ సంక్షేమ పథకాలను అన్ని మండలములలో నిర్వహించి అర్హులకు అందేలా సంఘ నాయకులు కృషి చేయాలని ప్రకాశంజిల్లా బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య అధ్యక్షులు బొల్లాపల్లి వెంకట సుబ్బారావు పిలుపునిచ్చారు. ఒంగోలు డివిజన్‌లోని బ్రాహ్మణసేవాసంఘ నాయకులతో ఒంగోలులోని సంఘకార్యాలయంలో, చీరాల డివిజన్‌నాయకులు చీరాలలోని సాయిబాబా కళ్యాణమండపంలో,అద్దంకి డివిజన్ నాయకులతో,శింగరకొండలోని బ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రంలోను, మార్కాపురం డివిజన్ నాయకులతో శివాలయం కళ్యాణ మండపంలో సమావేశాలు సెప్టెంబరు నెలలో నిర్వహించారు. జిల్లాలో బ్రాహ్మణులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యల గురించి చర్చించారు. జిల్లాలోని అన్ని మండల శాఖలకు ఎన్నికలు నిర్వ హించి త్వరలో జిల్లా సమాఖ్య ఎన్నికలు జరుపుతామని ఆయన అన్నారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చీమలమర్రి వెంకట సుబ్బారావు, కోశాధికారి బండారం సాయికృష్ణశర్మ, ఉపాధ్యక్షులు సి.వి.యల్.సుబ్రహ్మణ్యం,సహాయ కార్యదర్శి గుంటుపల్లి హరిబాబు, కార్యవర్గ సభ్యులు వారణాశి మల్లికార్జునరావు, వావిలాల సూర్యప్రకాశరావులు పాల్గొన్నారు. మార్కాపురంలో సెప్టెంబర్ 28వతేదీన శివాలయంలోని కళ్యాణమండపంలో మార్కాపురం తాలూకా బ్రాహ్మణ సంఘ అధ్యక్షులు ఓరుగంటి మల్లిక్ అధ్యక్షతన జరిగింది.సంఘ ప్రధానకార్యదర్శి తంగిరాల జగన్నాథ్,సంఘ గౌరవాధ్యక్షులు పురాణం సుబ్రహ్మణ్యం,సంఘ సంయుక్త కార్యదర్శి పి.వి.యల్.యన్.వి.నాగరాజు,గిద్దలూరు సంఘ అధ్యక్షులు లంకా జయరామయ్య,వేదికనలంకరించగా,ముఖ్య అతిధులుగా జిల్లా సంఘ అధ్యక్ష,కార్యదర్శి,ఉపాధ్యక్షులు,కోశాధికారులు బొల్లాపల్లి వెంకటసుబ్బారావు,చీమలమర్రి వెంకట సుబ్బారావు,సి.వి.యల్. సుబ్రహ్మణ్యం,భండారం సాయికృష్ణశర్మలు హాజరయ్యారు.సంఘ కార్యకలాపాలను,భవిష్యత్ ప్రణాళికలను తెలియజేస్తూ,ఒంగోలు బ్రాహ్మణ సంఘానికి 15కోట్లరూపాలయల ఆస్తులతో అపరకర్మల భవనం, కమ్యూనిటీహాలు,ఒక దేవాలయ నిర్వహణ,వృద్ధాశ్రమం విద్యార్ధులకు హాస్టల్ వసతి వంటివి ఏర్పాటు చేయగలిగామని,ప్రతి ఏడాది విద్యార్ధులకు స్కాలర్‌షిప్‌లు దాతలద్వారా పంపిణీచేయుచున్నట్లు వారు తెలిపారు. జిల్లాలోని 56మండలాలలో 56మండలాలు,అన్నదాన సత్రాలు తమకు అనుబంధంగా వున్నాయని వారు చెప్పారు.

## గొల్లాపిన్నికి మదనపల్లె ఫైన్‌ఆర్ట్స్ అకాడమి వారు "సేవారత్న" అవార్డు ప్రధానం




మదనపల్లె పట్టణంనందు వెలసిన **"మదనపల్లె ఫైన్‌ఆర్ట్స్ అకాడమి"** రజతోత్సవ వేడుకలను పురస్కరించుకుని మదనపల్లె పట్టణమునకు చెందిన బ్రాహ్మణ శ్రేయోభిలాషి,విప్రజన విధేయుడు గొల్లాపిన్ని కృష్ణమూర్తికి **"సేవారత్నం"** పురస్కారం లభించింది. తనకు చెందిన ఒకటిన్నర ఎకరముల భూమిని బ్రాహ్మణ కుటుంబీకులకు ప్రభుత్వ ద్వారా ఇళ్ళ పట్టాలు ఇప్పించడం,మూడున్న ఎకరముల భూమిని జ్యూస్ ఫాక్టరీ నిర్మాణం కొరకు పేదల ఉపాధికొరకు ప్రభుత్వ పరండ చేయడం, తన సతీమణి విశ్రాంత ఉపాధ్యాయిని శ్రీమతి మునిగోటి రమాదేవి సహకారముతో రూ.లక్షా యాభైవేల రూపాలయల ఖర్చుతో శ్రీసత్యనారాయణ స్వామి ఆలయం నందు కళ్యాణమండపంను నిర్మించడం, ప్రస్తుతం రెండులక్షలు వెచ్చించి బ్రాహ్మణ వసతి గృహమును,బ్రాహ్మణ సమాఖ్యచే నిర్మింపబడిన శ్రీసత్యనారాయణ స్వామి ఆలయంవద్ద బ్రాహ్మణులకు బస వసతి కల్పించడం మొదలగు సేవలకు గుర్తింపుగా **"సేవారత్న"**పురస్కారం అందించడం జరిగిందని అకాడమివారు తెలిపారు.- యం.ఆర్.యన్.పి.కుమార్.

## ఘనంగా జరిగిన "గురుపూజోత్సవం"

మదనపల్లి: సెప్టెంబరు 5వతేది గురుపూజోత్సవంను పురస్కరించుకుని చిత్తూరుజిల్లా మదనపల్లి పట్టణంలోగల **"శ్రీరామారావు పురపాలక ప్రాథమికోన్నత పాఠశాల"** పూర్వపు విద్యార్ధులు ఆరుమంది గురువులకు ఘన సన్మానం నిర్వహించారు.అందులో ఐదు మంది బ్రాహ్మణులు కావడం ఆనందదాయకం. వీరిలో ఆ పాఠశాల విశ్రాంత ప్రధానోపాధ్యాయులు విప్రజన బంధువులు గొల్లాపిన్ని కృష్ణమూర్తి, ఆయన సతీమణి మునిగోటి రమాదేవి,విశ్రాంత తెలుగు ఉపాధ్యాయులు మునిగోటి చంద్రశేఖరశర్మ,విశ్రాంత గణిత ఉపాధ్యాయులు పిడతల కృష్ణమూర్తిశర్మ,విశ్రాతం సామాన్యశాస్త్ర ఉపాధ్యాయిని శ్రీమతి సుసీల ఉన్నారు. పూర్వపు విద్యార్ధులచే **"గురుపూజోత్సవం"**నాడు ఎక్కువ మంది బ్రాహ్మణ ఉపాధ్యాయ ఉపాధ్యాయినులు సన్మానం పొందడం మదనపల్లె పట్టణ పూర్వ విద్యార్ధుల గురువుల సన్మాన కార్యక్రమంలో ఇదే ప్రథమం.- **యం.ఆర్.యన్.పి.కుమార్.**

### "పద్మ" అవార్డుకు సిఫార్సు చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వం

చాగంటి కోటేశ్వరరావు,వేటూరి సుందరరామ్మూర్తి,కూచిపూడి నృత్యకారుడు పశుమర్తి రత్తయ్యశర్మ,వైదిక సంస్కృత మద్దూరి వెంకటేశ్వరాయాజులు,

**సాయిసన్నిధి**
**బాబా ఆత్మీయుల మాసపత్రిక**
**విడిప్రతి రు.15/- వార్షికచందా రు.200/-వివరాలకు: 9966250595.**




# తెలుగు వెలుగే నా ఆయుధం!

రచన: కీ॥శే॥ గోపరాజు కోటిమల్ల వీరాంజనేయశర్మ,గుంటూరు.

**ఘ**నమైన ఘనకీర్తిగల మన ఆంధ్రభువినంతా తెలుగు బీజములు తెలివితో తోజోమొలుకు విధాన నాటుతు ఘనసార సురుచిర,సుందర,సుమనోహర,గుణగణ,తోజోవిరాజితముగా సర్వకోసం సమభావ మొలికించు విధంగా సాధు సత్సంగ సమరస సహన భావ మృధుమధుర పలుకు పలుకున తేనెలొలుకు విధంగా తేట అయిన తెలుగు వెలుగును చిందిస్తూ మా మాతృభాషాభిమానంతో అనవరతం శుభములను కూర్చు తెలుగు భాషకు వన్నెగూర్చు తెలుగు తల్లిని గౌరవిస్తూ జన్మ నిచ్చిన ఆంధ్ర భువికి దివ్యమైన ధీటైన సాధుత్వంతో అమూల్యమైన అకలంక తేజో విరాజితముగా తెలుగు కలంతో తెలుగు పదును పెడుతూ ఆంధ్ర సరస్వతిని ఇంటింటా నిలుపుతూ అవిరళ కృషిచేస్తూ ఆనందంగా ఎందరెందకో మహనీయుల ఆదరణను తెలుగు వాకిట పోషిస్తూ సాధన ద్వారా మనసును కేంద్రీకరిస్తూ ఇంటింటా తెలుగు తోరణాలు కళ కళలాడు విధంగా జననీ జన్మభూమి జన్మస్థలం పుట్టిన ప్రతిజీవికి ముఖ్యమని గ్రహించి మనలో ప్రతి భావాలు ఎదుటివారితో ఒక సారి పంచుకోలేక పోయిన ఈ మూడిటిని కాపాడుకోవడం మన విధిగా భావిస్తూ– వీటి రక్షణకై ప్రతీ వ్యక్తి నిర్విరామంగా పోరాడుతూ మందార మకరంద మాధుర్యమును బోలు మన తెలుగు భాష ఎనిమిది కోట్ల ఆంధ్రుల హృదయ స్పంధనతో మారుమ్రోగు భాషయై వినుతికెక్కిన తెలుగంధము వెలకట్టలేనిదిగా భావిస్తూ, "అమ్మా"యను పదముతో ప్రారంభమై,అనంతకాల వాహినిలో కలిసి వుంటూ ఎందరో పాలకుల నుండి కవి పండిత గాయక మిత్రులతో తెలుగు తియ్యదనమును పంచుకుంటూ ఆంధ్ర జాతికి అక్షరనీరాజనాన్ని అందిస్తూ ఉపాధికోసం భాషను మరచిపోక అందరమూ కలసి తగు విధమైన బాధ్యతవహిస్తూ తెలుగు భాషకు జీవం పోస్తూ,ప్రాచీన భాషగా గుర్తింపు పొందునటుల కృషిచేస్తూ, తెలుగు భాషకు దూరం కాకుండా అన్ని రంగాఆలలో తెలుగును వాడుతూ,గౌరవిస్తూ సాహితీ వికాసంతో,అభిమానంతో, అనురాగం తో మరువరాని మమతగావిన మన తెలుగు వెన్నెలలో విహరిస్తూ తెలుగు నేలలో తెలుగు మాట్లాడితే తప్పుకాదని తెలిసి, అమ్మ ఒడినుండి నేర్చిన భాషను వృక్ష శాఖలుగా శాఖోప శాఖలుగా వృద్ధి చేస్తూ ఆంధ్ర మాతకు వన్నెతెస్తూ,"దేశ భాషలయందు తెలుగు లెస్స" అని చాటి చెబుతూ,తెలుగు మాట్లాడుట,వ్రాయుట నామోషీ అనేధోరణిని మనసున చేరనీయక చట్ట సభల నుండి సంభాషణల వరకు తెలుగు భాషాభివృద్ధికి కృషిచేస్తూ, తెలుగు వారి గుండెల్లో మాతృభాషా ఔన్నత్యాన్ని పాదుగొల్పుతూ,తెలుగు సంస్కృతీ సంప్రదాయలను కాపాడుకుంటూ జీవించడానికి మాతృభాష ముఖ్య మని తెలుసుకుని చిత్తసుద్ధితో ముందుకు సాగుతూ తెలుగు అమలు కోసం పాలకులు,మేధావులు నడం బిగించి ముందడుగు వేస్తూ,త్రికరణ సిద్ధిగా కృషిచేస్తున్న అష్టావధానం,శతావధానం, శహస్రావధానం మనకే స్వంతం అంటూప్రాచీన కళా రూపాలను ఆదరిస్తూ విజ్ఞాన సముపార్జన తెలుగులో సాగిస్తూ, మన భాషను చైతన్య వంతంగా వడిదుడుకులు లేని ఒకే కాడిపై నిలుపుటకై పొరుగు రాష్ట్రాలను ఆదర్శంగా తీసుకుని మనమింకెంతో ముందంజలో వుండాలంటూ మరింత దయనీయమైన స్థితికి దిగజారకుండా స్వేచ్ఛాస్వాతంత్ర్యాలతో సాంస్కృతిక జీవనంలో భాష యొక్క ప్రాధాన్యాన్ని గుర్తిస్తూ ఆశక్తితో మాతృభాష ఆచరణకు ఉ పక్రమిస్తూ ఏకాగ్రతతతో సంధానకర్తగా సాధిస్తూ, ముందడుగు వేయాలంటూ పాశ్చాత్య సిద్ధాంతాలను విడనాడి అ,ఆ లు వరవడి నేర్చిన నాడు సుఖ సంతోష సౌఖ్యముల 10చెరగుల నాట్య కళా శొభితమై విలసిల్లి భారత రామాయణ,భాగవత మొదలగు పురాణ కథలను పఠిస్తూ, శతక పద్యాలను వల్లెవేస్తూ **"లోకో భిన్న రుచి"** అని గమనిస్తూ,లోకోక్తులు,నుడి కారములు మాతృభాషలో కొనసాగిస్తూ ప్రజల అవసరాలను తీర్చిదిద్దు విధంగా మన భావాలను జాతికి అంకితం చేస్తూ,తెలుగు భువిని జన్మించిన ప్రతిజీవి తెలుగు అనే మహా సమున్నత భావాల పదకేళి పఠిమతో తెలుగు సీమన సంచరిస్తుంటే తెలుగు సంబంధం తగ్గిపోకుండా తర తరాల తెలుగును ఉగ్గుపాలతో అమ్మా, నాన్న అంటూ నేర్పుతుంటే ఆ మాతృప్రేమ మాతృభాషపై మమకారం పెరిగిన నాడు మన భాష స్థిర రూపాన్ని పొందునంటూ నూతనోత్సాహంతో సముద్రపు అలలవోలె పర భాషను అభిమానించిన తగిన ఆదరణ మాతృభాషకు ఇచ్చిన రోజున అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ ముల ఎన్నెన్నో జరుపుకుంటూ (ఫిబ్రవరి 21) బాల సాహిత్యం నుండి శాస్త్ర విజ్ఞానం వరకు న్యాతీర్పులతో సహా తెలుగు వెలుగై ప్రకాశిస్తుంటే ఒక ప్రవాహంలా మాతృభాష పరవళ్ళు త్రొక్కుటకు ఎలాంటి సందేహం వుండదని గ్రహించి భాషా జ్ఞానాన్ని ప్రాథమి విద్యా పరిమితితో ప్రారంభిస్తూ, సరళమైన సముచితమైన ప్రణాళి కను రూపొందించుకుని అందరమూ కలిసి కట్టుగా ప్రయత్నిస్తే అమితానందముగా మాతృభాషను ప్రేమిస్తూ తెలుగు భాషాభివృద్ధి అసాధ్యమేమీ కాదంటాను.

**వివరణ: ఈ వ్యాసంలో మాటలు 339,అక్షరములు 1,580,**
ఒకే వాక్యముగా రూపొందించబడెను) తెలుగుభాషాభిమానులకు అంకితం.



# పురాణ మీమాంస

శ్రీ కప్పగంతుల సుబ్బరామ సోమయాజులు సిద్ధాంతి,
సెల్ : 9848520336.

*గత సంచిక తరువాయి . ..*

**మా పిల్లవాడికి ప్రస్తుతం చదువు సరిగారావడం లేదు. ఉపనయనం చేస్తే చదువు బాగా వస్తుందని అంటారు నిజమేనా?**

గాయత్రీ ఉపాసన చేయటం ద్వారా తప్పనిసరిగా ఎంతటి మూర్ఖుల కయినా విద్యాబుద్ధులు బాగా అందుతాయి. గాయత్రీదేవి సరస్వతీ స్వరూపంగా కూడా ఫలితాలను ఇస్తుంది. అంటే గాయత్రీ ఉపాసన వలన చదువు వస్తుంది. అందుకు ఉపనయనం తప్పనిసరి కదా! యితర మంత్రాలకు ఆ బలం లేదు. గాయత్రీకి చదువులు యిచ్చే శక్తి అధికం.

**వేదములకు,శాస్త్రములకు భేదము కలదా?వాటి వివరములు తెలుప గలరు?**

వేదములు అపౌరుషేయములు.వేదములు ఋగ్వేదం,యజుర్వేదం, సామవేదం,అధర్వణవేదం అవి నాలుగు విభాగములు చేశారు. అందు లో ఋగ్వేదం నందు ఆయా యాగములకు సంబంధించిన దేవతా స్తోత్రములు మంత్ర పూర్వకంగా వుంటాయి. యజుర్వేదము యాగము యాగసంబంధ దేవతలు యగము చేయు విధానము.వాటి ఫలిత ములు తెలుపును. సామవేదము నందు శాంతిక పౌష్టిక కర్మలగూర్చి పూర్తిగా వున్నది. అయితే ఋగ్వేదము,యజుర్వేదం,సామవేదములు మూడు యజంఃములు యందు అధికంగా వున్నది. ఈ మూడు వేదములను కలిపి **"త్రయీ'**అంటారు.ఈ వేదములనుండి షడంగ ములు ఉత్పన్నం అయినాయి. యజ్ఞయాగాది క్రతు నిర్వహణలో ఈ షడంగములు బాగా ఉపకరిస్తాయి. శిక్ష,వ్యాకరణం,ఛందస్సు, నిరుక్తము,జ్యోతిషం,కల్పము అనునవి ఆరును షడంగములు. వ్యాకర ణం,నిరుక్తము ఈ రెండును వేదగ్రామర్‌గా తెలుసుకోండి.**"శిక్ష"** వర్ణోచ్చారణ తెలుపును. **"ఛందస్సు"** వర్ణ నియతిని తెలియచేయును. **"జ్యోతిషం"** వర్ణోచ్చారణ కాలనిర్ణయం తెలుపును.**"కల్పము"** వేదోక్త యజ్ఞ కార్యాచరణం.

**మహర్షులు చెప్పిన శాస్త్రంలో సైన్స్ ఉన్నదా?**

మీరే పరిశీలించండి. ఒక ట్రయిల్ చూడండి. మలమూత్ర విసర్జన లోను 4,5 సార్లు గండూషము,బయటకు వెళ్ళి వచ్చిన సందర్భంలో ం నాలుగుసార్లు ఆహారము తీసుకున్న సందర్భంలో నాలుగుసార్లు చివరలో నోటిలో నీరు పోసుకుని పుక్కిలించిఉమ్మివేయమన్నారు. (గండూషము). ఇది ఆచరిస్తే పేస్ట్,బ్రష్ అవసరమా? లేదా? డెంటిస్ట్ అవసరమా? లేదా? ఒక సంవత్సరం తరువాత మీరే చెప్పండి. ఏకాదశి ఉపవాస వ్రతం.ఆదివారం రాత్రి భోజన నిషేధం,రోజూ పగలు మొదట భోజనంలో ఉసిరిక తినడం,రాత్రి ప్రథమ యామంలో భోజనం,రెండవ యామంలో నిద్రకు ఉపక్రమించడం,మూడవ యామంలో మాత్రమే సంసారం,నాలుగవ యామంలో కాలకృత్య ములు తీర్చుకొని యోగా చేసి,సంధ్యావందనాది క్రియలు చేయడం ప్రారంభిస్తే డాక్టరుతో పని ఉంటుందా? మీరే ప్రయత్నించండి. అప్పుడు మహర్షుల శాస్త్రంలో సైన్సు దాగి వున్నదా? లేదా? తెలుస్తుంది.

**'భర్తను వదల కూడదు" అని చెప్పిన శాస్త్రం భార్యను విడనాడ రాదని కూడా తెలిపిందా?**

భారతీయ ధర్మశాస్త్రం చాలా విశాలమయినది. వివాదంలో భార్యను విడనాడిన భర్తకు ఆర్ఘ్యపాద్యాదులు యివ్వరిదని శాస్త్రం మరియు పితృదేవతలకు అధోగతి ప్రాప్తించును అని వున్నది. ఎన్నో విశేషాలు చెప్పబడినవి.

**మోక్షమునకు భక్తికి కల పొంతన ఏమిటి?**

భక్తి మార్గంలో ప్రతి వస్తువులోను భగవంతుడ్ని దూరము అనేటి జరుగుతుంది.సృష్టి అంతా భగవంతుడు వున్నాడు.అనే ధోరణిలో మంచి మార్గంలో జీవించి అవకాశం వున్నది. అలా సత్ప్రవర్తన, భక్తి కలిసిన జీవనం గడిపే వ్యక్తికి జ్ఞానం లభించడం తేలిక అవుతుంది. జ్ఞానమే వైరాగ్యము,మోక్షము అందిస్తుంది.

**గజేంద్రమోక్షం ఘట్టంలో శ్రీమహావిష్ణువు ఆయుధాలు లేకుండా బయల్దేరినారా?**

వ్యాసభాగవతంలో గజేంద్రుడి ప్రార్ధన ఆలకించి సాయుధుడై బయల్దేరినట్లు వున్నది.అయితే పోతన భాగవతంలో మాత్రం **"సిరికించెప్పదు"**అనే పద్యంలో శంఖుచక్రములు లేకుండా బయ ల్దేరినట్లు వున్నది. గజేంద్రుడిని శ్రీమహావిష్ణువు చేరే లోపల శంఖు, చక్ర,గదా పద్యములు ఆయనను అనుసరించి శ్రీమహావిష్ణువును చేరినవి అని పోతన భక్తితో వ్రాశారు. కానీ వ్యాస భాగవతమే

**మన ఇంటి ముందు ముగ్గు వేరే వారు వేయరాదా?**

ఇంటి ముందు ముగ్గు మరియు ఇంట్లో దీపం మన ఇంట్లో ఉం డగా వేరే వారు వేయుట నిషేదము. 1.మన ఇంటి ముందు ముగ్గు వేరే వారు వేయుట. 2.మనకు అశౌచాదికములు లేనప్పుడు మన ఇంట్లో వేరే వారు దీపారాధన చేయుట. 3.మన ఇంట్లో నుండి ఓపికగా ఉండి శౌచంగా ఉండి,దేవుడిని నివేదన వేరే వారిచేత చేయించుట. 4.దీపారాధన,వతల్తులు వేరే వారి చేత చేయిం చుట.ఇవి నిర్లక్ష్య పూజలుగా పరిగణించాలి.





**కొద్దికాపీలే వున్నాయి!**
**త్వరపడండి!**
**500మంది**
**అమ్మాయిలు+300మంది**
**అబ్బాయిల జాబితా.**



# ఆరోగ్య యజ్ఞం

## షుగరువ్యాధితో బాధపడుతన్నవారికి శుభవార్త!

షుగర్వ్యాధితో బాధపడుతున్నవారికి సరికొత్తమార్గం మీ ముందుకు వచ్చింది. దీనికోసం డాక్టర్ల దగ్గరకు పరుగులు తీయనవసరంలేదు. వేలాది రూపాయలు ఖర్చుపెట్టి మందులు వాడాల్సిన పని అంతకంటే లేదు. జస్ట్ వారానికి నాలుగు గుడ్లు తింటే చాలు. మధుమేహం మన మాట వింటుందంటున్నారు పరిశోధకులు. 6కోట్ల 50లక్షలు...ఇది ఓ రాష్ట్రం జనాభా కాదు. దేశంలో డయాబిటీస్ రోగుల సంఖ్య. మధుమేహం...ఒకప్పుడు పెద్దల్లోనే ఎక్కువగా కనిపించే సమస్య.ఇప్పుడు పిల్లల్నీ పట్టిపీడిస్తున్నది. డయాబిటీస్ బారిన పడుతున్నవారి సంఖ్య రోజు రోజుకీ పెరుగుతుంది. మారుతున్న ఆహారపు అలవాట్లు జనాన్ని డయాబిటీస్ బారిన పడేలా చేస్తుంది. డయాబిటీస్ చికిత్సతీసుకోవడంతోపాటు ఆహారపు అలవాట్లను మార్చుకోవడం కొన్ని రకాల యోగాసనాలు చేయడంవల్ల మధుమేహం నియంత్రణ సాధ్యమౌతుందంటున్నారు డాక్టర్లు.డయాబిటీస్ రెండు రకాలు– టైప్1,టైప్2.ప్రపంచంలో 95శాతం మంది టైప్2 డయాబిటీస్తోనే బాధపడుతన్నారు.వీరి శరీరానికి సరిపడినంత ఇన్సులిన్ ఉత్పత్తి కాకపోవడంవల్లో,లేదంటే అధికంగా ఉత్పత్తి కావడంవల్లో ఈటైప్2 డయాబిటీస్ వస్తుంది. దీనివల్ల రక్తం నుంచి శరీరంలోని కణాలకు అందదు. ఫలితంగా గ్లూకోజ్స్థాయి పెరిగిపోతుంది. మధుమేహం నియంత్రణకు మహామంత్రం– వారానికి 4గుడ్లు తింటేచాలు.అమెరకన్ జర్నల్ ఆఫ్ క్లినికల్ న్యూట్రియన్లో ప్రచురితమైన ఓ పరిశోధన.వారానికి 4గుడ్లు తింటే మధుమేహనియంత్రణ సాధ్యమే అంటుంది. గుడ్లలో కొలెస్ట్రాల్ ఎక్కువగా వుంటుంది కాబట్టి వారానికి 4కన్నా ఎక్కువ గుడ్లు తినకూడదన్న అభిప్రాయం గతంలో వుండేది. కానీ అందులో వున్న క్రొవ్వు మన శరీరానికి మంచిదే అంటున్నారు పరిశోధకులు.ముఖ్యంగా టైప్2 మధుమేహంతో బాధపడేవారు గుడ్డును తినడంవల్ల రక్తంలో గ్లూకోజ్ సమతుల్యం వుంటుందని గుర్తించారు.ఈస్ట్రన్ ఫిల్లాడ్ యూనివర్శిటీలో 2332మందిపై 19ఏళ్ళపాటు ఈ పరిశోధన సాగింది. వారానికి ఒక గుడ్డు తిన్నవారికంటే 4గుడ్లు తిన్నవారిలో 37శాతం మందికి డయాబిటీస్ వచ్చే అవకాశాలు తక్కువగా వున్నట్లు ఈ రీసెర్చిలో చేరింది.

## రోజూ 3 అరటి పండ్లతో గుండెపోటుకు ఫుల్స్టాప్!

రోజూ 3అరటిపండ్లు తీసుకోవడం ద్వారా గుండెపోటుకు చెక్ పెట్టవచ్చని తాజా అధ్యాయనంలోతేలింది. బ్రిటీష్ ఇటాలియన్ పరిశోధనకు నిర్వహించిన అధ్యానంలో రోజూవారిగా 3అరటి పండ్లు తీసుకొనే వారిలో హృదయ సమస్యలు (హార్ట్ఎటాక్) చెక్ పెట్టవచ్చని తేలింది. రోజూ ఉదయం పూట బ్రేక్ఫాస్ట్కు ఒక అరటి పండు,భోజన సమయంలో మరొకటి,రాత్రికి డిన్నర్కు మూడో అరటి పండును తీసుకొనేవారిలో శరీరంలోని పొటాషియం శాతాన్ని తగ్గిస్తుంది. అలాగే మెదడు,రక్తసంబంధిత రోగాలను 21శాతం వరకు నివారించ వచ్చునని పరిశోధకులు తేల్చారు.కాగా, స్పానిష్,నట్స్,పాలు, వంటి పొటాషియంతో కూడిన ఆహారాలను తీసుకోవడం కంటే 3అరటి పండ్లు రోజువారిగా తీసుకోవడం ద్వారా గుండెపోటు,రక్తపోటు వంటివాటిని చాలామటుకు తగ్గించవచ్చని వారు చెబుతున్నారు. పొటాషియం అధికంగా గల ఆహారం తీసుకోవడం ద్వారా సంవ్సరానికి గుండెపోటుతో మరణించేవారి సంఖ్య అధికమవు తుందని వార్విక్ యూనివర్శిటి నిర్వహించిన స్టడీలో తేలింది.అయితే రోజూ 3 అరటి పండ్లు తీసుకోవడం ద్వారా శరీరంలోని పొటాషియం శాతాన్ని తగ్గించి,గుండెపోటుని నియంత్రించవచ్చునని ఆ పరిశోధనలో తేలింది.

## ఆయుర్వేదం చిట్కాలు !

1.నేతితో వేయించిన వెల్లుల్లిపాయలు,ఆహారం నందు ప్రతి దినమూ నియమ పూర్వకంగా తినిన జీవశక్తి,ఆయుర్దాయం పెరుగును.
2.ప్రతిరోజూ వాము రసము త్రాగు చుండిన గుండెనొప్పి హరించును.
3.కాకరాకు పసరు త్రాగితే కడుపులో పురుగులు పోతాయి.
4.జీలకర్ర నమిలి రసం మింగితే వికారం,వాంతులు తగ్గుతాయి.
5.యాలకులు తినిన మూత్ర విసర్జన సులువుగా జరుగును.
6.దాల్చిన చెక్క రోజూ తంటే జ్ఞాపక శక్తి పెరుగును.

### మ్యారేజ్రింగ్ నల్గోవ్రేలికే ఎందుకు తొడుగుతారు

ఇది పెళ్ళిఅయినవారికి,పెళ్ళి కాబోయేవారికి ఉపయోగకరము.
**బొటనవ్రేలు:** తల్లితండ్రులకు ప్రతినిధి.
**చూపుడువ్రేలు** తోబుట్టువులకు ప్రతినిధి.**మధ్యవ్రేలు** మనకోసం.
**ఉంగరం వ్రేలు** జీవిత భాగస్వామికి ప్రతినిధి.**చిటికెన వ్రేలు** పిల్లలకు ప్రతినిధి.
**వివరం:** రెండు అరచేతులను తెరచి మధ్యవ్రేళ్ళు రెండూ మడిచి వెనుకవైపు నుండి దగ్గరగా పెట్టండి. ఇపుడు మిగతా వ్రేళ్ళని చివరలు కలిపి వుంచండి. మొదటి బోటనవ్రేలు విడదీసి చూడండి. అవి విడిపోతాయి.అంటే మానవులం దరూ ఏదో ఒకరోజు మరణిస్తారు. అలాగే మన తల్లితండ్రులు కూడా మనల్ని వదలి వెళతారు. ఇపుడు బొటనవ్రేలు కలిపి రెండవ వ్రేలు విడదీయండి .అవి కూడా విడిపోతాయి. అంటే మన తోబుట్టువులు కూడా సంసారాలల తలమునకలై వుండి మనతో వుండరు. ఇపుడు రెండోవ్రేళ్ళకూడా కలిపి చిటికెన వ్రేలు విడ తీయండి అవీ విడిపో తాయి. అంటే మన పిల్లలు కూడా తమ స్వంత సంసారా లలో తలమునకలై వుండి మనతో వుండరు.ఇక చిటికెన వ్రేలు కూడా కలిపి నాలుగవ వ్రేళ్ళు విడదీయండి. ఆశ్చర్యం.ఇది నిజం అవి విడిపోవు.ప్రయత్నించినా మిగతా వ్రేళ్ళు కలిసేవుండాలి. ఎందు కంటే ఆ నాలుగవవ్రేళు ళ భార్యాభర్తల బంధానికి,తమ ప్రేమకు ప్రతినిధులు.జీవిదాంతం కలిసేవుండాలని పెళ్ళి ఉంగరాలను ఆ నాలుగవ వ్రేలికి తొడుగుతారు.

ఆంధ్రప్రదేశ్

## 14వేల కానిస్టేబుల్ ఉద్యోగాలకు త్వరలో నోటిఫికేషన్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం డిశంబరులోగా 14వేల కానిస్టేబుల్ పోస్టులకు త్వరలో నోటిఫికేషన్‌కు కసరత్తు ప్రారంభించింది.వయోపరిమితి మరియు దేహధారుఢ్య పరీక్షలకు సంబంధించిన విషయాలపై ప్రభుత్వం త్వరలో నిర్ణయించిన తరువాత నోటిఫికేషన్ వెలుపడగలదు.

### జిల్లా కోర్టుల్లో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగాలు

ఆంధ్రప్రదేశ్ లోని ప్రతిజిల్లాల్లో కోర్టులో జూనియర్ అసిస్టెంట్ నోటిఫికేషన్లు జారీ చేశారు. ఇంటర్ క్వాలిఫికేషన్‌పై ఈ ఉద్యోగం పొందవచ్చు.కొన్ని జిల్లాల్లో నోటిఫికేషన్లు ఇచ్చారు. మరికొన్ని జిల్లాల్లో నోటిఫికేషన్‌లు జారీచేయవలసివుంది.

### కేంద్రప్రభుత్వం నోటిఫికేషన్లు:-

సివిల్ సర్వీసుప్రిలిమ్స్ పరీక్ష తేది: నవంబరు-1వతేది.
ఇంటర్వూతేది: నవంబర్ 16,17.దరకాస్తు స్వీకరణకు చివరితేది: అక్టోబరు 23.
త్వరలో యస్.బి.ఐ.క్లర్క్- ఏదైనా డిగ్రి.
ఐ.బి.పి.యస్.స్పెషలిస్ట్ ఆఫీసర్స్-బి.టెక్,యం.బి.ఏ.,సి.ఏ.,
ఆర్.బి.ఐ-అసిస్టెట్ పోస్టులు- ఇంటర్
ఇంటలిజెన్స్ బ్యూరో-ఏ.సి.ఐ.ఓ.-ఏదైనా డిగ్రి.
పోటీ పరీక్షలకు చివరితేదీలు:-
ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా-జూనియర్ ఎగ్జిక్యూటివ్-9-10-2015.
ఏ.ఏ.ఐ.జూనియర్ ఎగ్జిక్యూటివ్ -13-10-2015.
ఈస్ట్‌కోస్ట్ రైల్వే-(స్పోర్ట్స్ కోట)-12-10-2015.
ఆర్.బి.ఐ.లైబ్రరియన్-9-10-2015..

తెలంగాణా

## విద్యా,ఉద్యోగ సమాచారం

### 1422 ఏ.ఇ.ల భర్తీకి నోటిఫికేషన్

తెలంగాణా ట్రాన్స్‌కో మరియు జెన్‌కో యస్.పి.డి.సి.యల్ 1422పోస్టులకు నోటిఫికేషన్ జారీ చేసింది.

### అక్టోబర్‌లో గ్రూప్-11,గ్రూప్-111,డిసెంబరులో గ్రూప్-1 నోటిఫికేషన్లు

తెలంగాణా ప్రభుత్వం నిరుద్యోగులకు ఉద్యోగఅవకాశాలను అందించేందుకు నోటిఫికేషన్లను జారీ చేస్తున్నదని తెలంగాణా రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ చైర్మన్ ప్రొఫెసర్ గంటా చక్రపాణి స్పష్టంచేశారు..

### పబ్లిక్ సర్వీసు కమీషన్ నుంచి నోటిఫికేషన్లు-

మున్సిఫల్ టౌన్ ప్లానింగ్ సబార్డినేట్ సర్వీసు-123 పోస్టులు
చివరితేది: 19-10-2015.
పరీక్షాతేది: 22-11-2015.
అసిస్టెంట్ మోటార్‌వెహికల్ ఇనిస్పెక్టర్ - 45 పోస్టులు.
చావరితతేది: 19-10-2015.
పరీక్షతేది: 8-11-2015.
అసిస్టెట్ ఇంజనీర్ వివిధ శాఖలయందు- (సివిల్ మెకానికల్)-563 పోస్టులు.
చివరితేది: 28-9-2015.
పరీక్షాతేది: 25-10-2015.
మెట్రోపాలిటన్ వాటర్ సప్లయ్ మరియు సెవరేజ్‌బోర్డులో -126 ఖాళీలు,(సివిల్,మెకానికల్,ఇ.ఇ.ఇ.ఇ.సి.ఇ,సి.యస్.సి ఇంజనీర్,) పరీక్షతేది:1-11-2015.
త్వరలో యస్.ఐ.కానిస్టేబుల్ నోటిఫికేషన్లు త్వరలో ఇవ్వనున్నట్లు రాష్ట్ర హోంమంత్రి ప్రకటించారు.

మహిళల కోసం


### స్త్రీలకు ధర్మశాస్త్రం చెప్పేది:-



సుమంగళి స్త్రీలు నెత్తిన కుంకుమ లేకుండా ఎప్పుడూ వుండకూడదు.
రెండుచేతులతో తల గోక్కోరాదు.అయానదానికి,కానిదానికి ఎప్పుడూ కంట నీరు పెట్టగూడదు.ఇది దారిద్ర్యం తెచ్చి పెడు తుంది.
ఒక ఆకులో వడ్డించిన దానినితీసి మరియొక ఆకులో వడ్డించ కూడదు.
ఇంటికి వచ్చిన సుమంగళి స్త్రీలకు పసుపు,కుంకుమ,తాంబూ లాదులు విధిగా ఇచ్చి సత్కరించవలెను.
గర్భిణీ స్త్రీలు టెంకాయ పగులగొట్ట రాదు.టెంకాయ కొట్టే స్థలంలో కూడా వుండ కూడదు.
గర్భిణీ నిమ్మకాయను కోసి దీపము వెలిగింయ కూడదు.
గర్భిణీ స్త్రీలు గుమ్మడికాయ కొట్టకూడదు.
సూర్యోదయానికి పూర్వమే ఇంటి ముందు కలాపుచల్లి ముగ్గు వేయడం లక్ష్మీ కటాక్షం.ఇంటిలో ఈ పని చేయకూడానికి మనిషి ఉన్న ఇంటి యజమానురాలు చయడం లక్ష్మీ లోగిలోకి రావడా నికి దోహదం.
చేతిలో ఎప్పుడు అన్నం,ఉప్పు కూరలు వడ్డించకూడదు.
ఏ వస్తువు అయిన ఇంట్లోలేకపోతే లేదు అనకుండా తీసుకు రావాలి లేక నిందుకుంది అనడం సబబు.

# కపోత కపోతి కథ

మహాభారతంలోని కథ




చిన్నారుల పేజి



**వే**టకోసం అడవిలోకి వెళ్ళిన ఒక బోయవాడు కుండపోతగా వర్షం పడడంతో ఓ చెట్టు నీడలో ఆశ్రయం తీసుకున్నాడు. ఆచెట్టుమీద ఓపావురాల జంట కాపురం వుంటున్నాయి. ప్రొద్దుననగా వెళ్ళిన కపోతి తిరిగి రాకపోవడంతో ఎంతో దిగులుగా వున్నది కపోతం.ఆ పావురం అలసివున్న బోయవాడిని చూసింది. ప్రక్కనే ఉన్న వలను,వేటసామాను చూసి బయపడింది.**"ఎప్పుడో ప్రొద్దుననగా వెళ్ళింది. ఎక్కడున్నదో,ఎలాగున్నదో,నా ప్రాణేశ్వరికి ఎట్టి ఆపదా సంభవించలేదు కదా? అదిలేని నా జీవనం శూన్యం,శోకమయం.నా హృదయేశ్వరి ఏ బోయవాడిచేతిలోనో చిక్కలేదు కదా!"** అని బాధపడింది. ఇంతలో వాన తగ్గుముఖం పట్టింది కాని,చలి మృత్యుదేవతలా ఆ వనాన్ని కబళించింది.పావురం యొక్క శోకం విని ఆడపావురం **" ఇక్కడి ఈ బోయవాడి వలలో వున్నాను ప్రాణనాథా!"** అని అన్నది. **"హతవిధి! ఈ వలలో చిక్కుకున్నావా!"** అని బిగ్గరగా ఏడ్వసాగింది మగ పావురం.

**"శరీరాలు శాశ్వతాలు కావు. మంచి ఒక్కటే మిగిలి వుండేది. ఎల్లప్పుడు తోడు వుండేదదే.ఆర్తులైనవాని శరణుజొచ్చిన వాని కాపాడుట కంటే గొప్పధర్మం లేదని పెద్దలు అంటారు. పాపం ఆ బోయవాడు ఆర్తుడై మన గూటి దగ్గరకు వచ్చాడు. నా గురించి విచారణ మాని అతిథి అయిన ఇతని సంగతి చూడమని"** ఆడపావురం అమృతవాక్యాలు పలికింది.

వెంటనే ఆ బోయవాని ముందు నిలిచి కపోతశ్రేష్ఠుడిలా అన్నాడు**" అయ్యా! నీవు బాగాఅ అలసినట్లున్నావు. నేనేమి సేవ చేయగలనో చెప్పండి"**. బోయవాడు **" ఓ పావురమా! నీవెంత దయగలదానవు" చలితో నా శరీరం గడ్డకట్టుకపోతున్నట్లు వుంది. ఈ చలినుండి నన్ను కాపాడు"** అన్నాడు. పావురం వెంటనే గూటిలో దాచుకున్న ఎండుపుల్లలు తెచ్చి చలిమంట చేసింది.ఆ పావురం చేసిన సహాయానికి ఎంతో సంతోషించి, ఆబోయవాడు చలికాచుకున్నాడు.చలి తగ్గిన బోయవాడు **"గువ్వా! ఎంతో ఆకలిగా వుంది"** అన్నాడు.కొంతసేపు ఆలోచించి**" అయ్యా! పక్షుల దగ్గర దాచిపెట్టుకునే ఆహారం వుండదు కదా! పరోపకారార్థం ఇదం శరీరం అని మా పెద్దలు చెప్పారు. నా శరీరాన్ని తప్ప నేనేదీ ఇవ్వలేను. దీన్ని తీసుకుని మీ క్షుద్బాధ తీర్చుకోండి"** అని నివ్వెరబోయి ఆ బోయ వాడు చూస్తూండగా ఆ అగ్నికి ప్రదక్షణం చేసి అందులో దూకింది పావురం. ఆదృశ్యం చూసి బోయవాడికి జ్ఞానోదయం అయింది. **"ఆహా! ఈ పావురం ఎంత గొప్పది. నా ఆకలితీర్చుటకు తన శరీరాన్నీ,భార్యాపిల్లల్ని,ప్రలోభాన్ని విడిచి శరీరం తృణప్రాయంగాఅ యెంచి ఆహుతిచ్చింది. ఏమి త్యాగం! ఏమి దయ! రూపంలో చిన్నదేఅయినా గుణంలో మేటిది. ఇక నేను హింస చేయను. మోహం విడుస్తాను"**.అని అనుకున్నాడు. వలలోని పక్షులన్నీ విడిచి పెట్టాడు. వెంటనే అగ్ని దగ్గరికి వెళ్ళి ఆ ఆడ పావురం ఇలా ఏడ్చింది.**"నీవు లేనిది క్షణమైనా మనజాలను. నా కెవరు దిక్కు? బ్రతుకులలోను,మరణంలోను నీతోనే వుంటాను"** అంటూ, అగ్ని ప్రదర్శనచేసి శరీరత్యాగం చేసింది ఆ కపోతి. ఇంతలో ఓ దివ్యవిమానం వచ్చి ఆ పావురాల జంటన ఊర్ధ్వలోకాలకు తీసుకపోవడం పూర్వ జన్మ సుకృతం వలన ఆబోయవాడు చూడగలిగాడు. కడకు ఆతడూ దివ్యత్వం పొందాడు.

**పిల్లలూ ఈ కథలోని నీతిని మరొక్క మారు చూద్దాం!**

దయా,కరుణ,పరోపకారం,త్యాగం అనే పదాలకు నిర్వచనం చెప్పాయి పావురాలు. తనకు హాని చేసిన వేటగాడిని సైతం కాపాడమని **"అపకారికి ఉపకారం నెపమెన్నక చేయువాడే నేర్పరి సుమతి"** అని హిత బోధ చేసింది.ఆకలికొన్నవాడికి తన శరీరాన్నే ఆహారంగా సమర్పించిన పావురం యొక్క త్యాగం అద్వితీయం.

---

# శ్రీబాల త్రిపుర సుందరి స్తుతి

**ఆయీ ఆనందవల్లీ, అమ్మకరతలీ, ఆదిశక్తీ, పరాయీ,**
**మాయా, మాయాస్వరూపి, స్పటికమణిమయీ, మామతంగీషడంగీ,**
**జ్ఞానీజ్ఞాన స్వరూపి, నలిన పరిమళీ, నాద ఓంకారయోగీ,**
**యోగీయోగా సనస్థా, భువన వశకరీ సౌందరీ, ఐం నమస్తే** 1

**బాలా, మన్త్రైకటాక్షీ, మమహృదయసఖీ ముక్తాభావ ప్ర**
**చండీ, వ్యాలీ యజ్ఞోపవీతీ, వికటకటితటీ, వీరశక్తీ ప్రసాదీ,**
**బాలే!బాలేన్దుమౌళే, మదగజభుజ హస్తాభిషేక్త్రీ స్వతన్త్రీ,**
**కాళీ, త్వా కాలరూపీ, ఖగగలన హృదీ, కారణీ క్లీం నమస్తే** 2

మూలాధారే మహిమ్నీ, హంతవహనయనీ మూలమన్త్రీ త్రినేత్రి
హరా: కేయూరవల్లీ, అఖిలసుఖకరీ, అమ్బికాయా: శివాయా:
వేదేవేదాస్త రూపీ, వితత ఘనతటీ, వీరతన్త్రీ భవానీ,
శౌరి, సంసారయోని, సకల గుణమీ తేద్య, శ్రీం సౌ: నమస్తే॥ 3

ఐం క్లీం సౌ: సర్వమన్త్రే, మమవరశుభకరీ, అంగనాచేష్టితాయా,
శ్రీం, హ్రీం, క్లీం బీజముఖ్యై: దినకరిరణ్యై:, జ్యోతిరూపే శివాఖ్యే,
హ్రాం, హ్రీం, హ్రూం, హేమవర్ణే, హమకరకిరణాభాసమానేన్దు చూడీ,
క్షాం, క్షీం, క్షూం, క్షామవాసే సకల జయకరీ శక్తిబాలే, నమస్తే॥ 4

"అంతుపట్టని అసంతృప్తి అశాంతికి నిలయం"



# అక్టోబరు నెల రాశి ఫలాలు


## పంచాంగకర్త :

**శ్రీ కప్పగంతుల సుబ్బరామ సోమయాజులు సిద్ధాంతి,**

సెల్ : **9848520336.**


**మేషం :**



తెలివి అధికంగా ప్రదర్శిస్తారు. అకాలంలో అన్న వస్త్రాలు అమరుతాయి. అధిక ఒత్తిడి, శ్రమవున్న కార్యములు కూడా ధైర్యంగా పూర్తి చేస్తారు. మంచి కాలము. కుటుంబపరంగా అనుకూల స్థితిని అందుకుంటారు. మంచి కాలము. కుటుంబ పరంగా అనుకూల స్థితిని అందుకుంటారు. వర్కర్స్ బాగా సహకరించడం ఈ నెల మీకు పెద్ద యోగము అనే చెప్పాలి. ఋణ సంబంధం, కోర్టు సంబంధం వ్యవహారములలో మీకు అడ్డంకులు లేకుండా పనులు సాగుతాయి. స్థిరాస్తి కొనుగోలు అమ్మకాల యందు అనుకూల స్థితి ఉంటుంది. ఆర్థిక విషయాల యందు ఆదాయం చాలా బాగా ఉంటుంది. ఖర్చులు అదుపు చేయగలుగుతారు. ఆర్థిక భయం ఉండదు. ఆరోగ్యం విషయంలో మంచి ఫలితాలు ఉంటాయి. విద్యార్థులకు, రైతులకు కాలం అనుకూలము.

**వృషభం:**




స్వబుద్ధిచే కార్యసాధనకు ఎక్కువ దృష్టి పెడతారు. స్వేచ్ఛా ప్రవర్తనకు కాలం అనుకూలము. అయితే ఏదో తెలియని మనస్తాపం మాత్రం నెలంతా ఉంటూనే ఉంటుంది. పనులు వేగం తగ్గడం అందుకు ఒక కారణము. మరి యింక యితర విషయాలు శోధిస్తే పెద్దగా ప్రతికూల వాతావరణం గోచరించడం లేదు. ఉద్యోగ వ్యాపారం విషయముల యందు ఆదాయము మరియు ఖర్చు, ఋణ విషయము అంతా మీ ఆధీనమే. ఆరోగ్యం విషయంలో నరాలకు సంబంధంగా యిబ్బంది ఉన్నా, మీరు మాత్రమే యిబ్బంది పడతారు. మిగిలిన వారు సుఖులే.

**మిధునం:**



మొండి ధైర్యం ఎక్కువ అవుతుంది. అందరితోను వాక్ నియంత్రణతో సంచరించండి. కొత్త ప్రయోగాలు ఏమీ చేయవద్దు. వ్యాపారం నిమిత్తంగా ధన నాశనం ఎక్కువ అవుతుంది. ఉద్యోగంలో మాత్రం స్నేహితులు వంటి వారి సలహాలు అమలు చేయు విషయంగా జాగ్రత్తలు పాటించండి. వస్త్ర, ధాన్య లాభం తరచుగా అందుతుంది. అన్ని విసయాలలో కుటుంబ సభ్యుల సహకారం బాగుంటుంది. కొత్త కోణంలో సమస్యా పరిష్కారం పొందుతారు. ఆర్థిక విషయముల యందు ధనలాభం చేకూరుతుంది. ఖర్చులు బాగా సానుకూలమే. ఋణ బాధలు ఉండవు. ఆరోగ్యం విషయంలో వాతావరణం ద్వారా వచ్చే ప్రతి బంధకములు మాత్రమే ఉంటాయి. విద్యార్థులకు శుభమే.

**కర్కాటకం:**



నష్టాలు వచ్చే కాలము కాదు. కాని జాగ్రత్తగా ఉండవలసిన కాలమే. కుటుంబ విషయాలయందు అందరూ సహకారంగా ఉంటారు. అందరు గౌరవంగా చూస్తారు. సంఘంలో గౌరవం పెరుగును. యీ బలంతో చాలా నూతన ప్రయత్నాలకు ప్రారంభం చేస్తారు. ఆనందంగా ఉంటారు. ఉద్యోగ వ్యాపార విషయంగా చాలా అనుకూలము అయిన కాలము. వర్కర్స్ సహకారం బహు అభినందనీయం. అంతా శుభ పరిణామములే, విద్యార్థులకు అను కూలము. ఆర్థిక విషయములయందు ఆదాయం, ఖర్చు రెంటినీ తెలివిగా సరిచేసుకుంటూ ముందుకు వెళతారు. ఆరోగ్య విషయంలో ఎప్పుడూ యిబ్బందిరాదు. 15వ తేదీ తరువాత జీర్ణ సంబంద యిబ్బంది ఉంటుంది.

**సింహం :**



అంతా మంచి కాలమే కాని, ఎవరి వ్యవహారములలోను కలుగచేసుకోవద్దు. ప్రయత్న కార్యములు అన్నీ క్రమేణా వేగంగా పూర్తి అవుతాయి. అనుకోకుండా ప్రయాణములు చేస్తారు. అంతేకాదు మీ యొక్క ప్రతి విషయం గోప్యంగా వుంచవలసిన కాలము. మానసికంగా చాలా చిత్రమయిన సమస్యలను ఎదుర్కొని తెలివిగా దాటతారు. ఉద్యోగ వ్యాపార విషయములయందు విచిత్రమయిన పరిస్థితులు వచ్చి చిరవకు లాభిస్తాయి. ఆర్థిక విషయ ములయందు ద్రవ్య లాభం చేకూరుతుంది. మనం అనుకున్న వారి వలన ధనవ్యయం అధికం అవుతుంది. ఆరోగ్య విషయంలో పెద్దగా యిబ్బందులు ఉండవు. ఋణ ప్రతి బంధకములు ఉండవు. విద్యార్థులకు అనుకూలము.


మిగతా ప్రక్క పేజీలో . . .

**కన్య :**



బహు జాగ్రత్తలు పాటించాలి. గురు, కుజ, శుక్రులు ముగ్గురూ వ్యయంలో ఉండడం అంటే బహు శ్రమ యుక్తమయిన కాలము అని అర్థం. మతి మరపు, అకాలభోజనం వంటివి ఉంటాయి. ఉద్యోగ వ్యాపార విషయములయందు సానుకూలము తక్కువ. అంతేకాదు దూరప్రాంత ప్రయాణములు చేయవద్దు. ఎవరినీ నమ్మి ఏ పనీ చేయవద్దు ఎవరికీ ఎటువంటి హామీలు యివ్వవద్దు. విద్యార్థులకు మంచి కాలము. ఆర్థిక విషయములయందు మీకు అంతా శుభమే కలుగుతుంది. కానీ ఆదాయం, ఖర్చు మీ పరిధిలో ఉండవు. ఆరోగ్య విషయంలో యిబ్బందికరమయిన కాలము. నవగ్రహారాధన చేయండి.

**తుల :**



కొన్ని సందర్భాలలో తెలివి, ధైర్యం, మరి కొన్ని సందర్భాలలో భయము, ఆందోళన ప్రదర్శిస్తారు. మీ ప్రవృత్తి మీకు చాలా లాభదాయకమయిన ఫలితాలను యిస్తుంది. ఉద్యోగమే కాదు కుటుంబ విషయాలలో కూడా అంతా అనుకూలముగా ఉన్ననూ ,ధైర్యంగా ఆలోచించలేని స్థితి ఉంటుంది. జాతి విరోధము, భార్య పుత్ర కలహములు అధికము అనుకోకుండా ప్రయాణం చేయవలసి రావడం వంటివి చికాకులు పెంచుతాయి. రవి శుక్ర సంచారం పూర్తిగా బాగాలేదు. కుటుంబ విషయంలో జాగ్రత్తగా వ్యవహరించండి.

**వృశ్చికం:**



కుటుంబసభ్యుల నుండి మంచి సహకారం లభిస్తుంది. అందరి వ్యవహారములలోను మీరు బాధ్యతగా వ్యవహరిస్తారు. దీతీయార్థంలో చిన్న చిన్న చికాకులు ఉంటాయి. పనులు సకాలంలో పూర్తి అవ్వవు. అయితే 15వ తేదీ వరకు సానుకూల ఫలితాలు 15 తరువాత కొంచెం ప్రతికూల ఫలితాలు ఉంటాయి. అందరితో పనులు చేయించుకొని మంచి లాభాలు అందుకుంటారు. మొత్తం మీద ఈ నెల చాలా అనుకూలమయి కాలమే అని చెప్పాలి. ఆర్థిక విషయాలయందు ఆదాయము మరియు ఖర్చు రెండు అనుకూలము. ఋణ ప్రతిబంధకములు ఉండవు. ఆరోగ్య విషయాలలో పెద్దగా యిబ్బందులు ఉండవు కానీ ఎలర్జీ సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది.

**ధనుస్సు :**



మంచి మంచి ప్రణాళికలు చేస్తారు. అందరి నుండి గౌరవ మర్యాదలు పొందుతారు. పనులు ఆలస్యం అవుతాయి. అన్ని పనులు ఆలస్యంగా సానుకూలంగా అవుతాయి. అంతేకాదు అవకాశం పరిశీలించుకుని మీరు స్థానచలనం ప్రమోషం వంటి వాటి మీద ఎక్కువ కృషి చేయండి. వృత్తి విసయములు సానుకూము. సందార్భనుసారంగా మీకు అవకాశం ప్రకారం ఋణం వెసులుబాటు అవుతుంది. కుటుంబ విషయములలో కూడా మంచి ఫలితాలు అందుతాయి. ఆర్థిక విషయాలయందు ఆదాయం, ఖర్చు రెండు బాగా నియంత్రించగలుగుతారు. యిబ్బందులు ఉండవు. ఆరోగ్య విషయంలో కూడా చాలా మంచి కాలము చికాకులు రావు.

**మకరం :**



ఉద్యోగ వ్యాపార విషయాలలో ఒత్తిడి ఎక్కువ అవుతాయి. చేసే ప్రతి పనీ నిరుత్సాహము నిర్లిప్తంగా చేస్తుంటారు. లాభదాయకమయిన పనులు చాలా తక్కువగా ఉంటాయి. అష్టమ గురుకుజ శుక్ర స్రపభావం అది. అంతేకాకుండా నమ్మినవారు మోసం చేయు సందర్భాలు అధికంగా ఉంటాయి. స్నేహితులు బంధువులు సహకరించకపోగా విమర్శిస్తుంటారు. అందరి నుండి వృత్తి విషయాలు, శుభకార్య ప్రయత్నాలు సహకారం అందదు. ఆర్థిక విసయములయందు ఆదాయం బాగుంటుంది. కానీ ఖర్చులు నియంత్రించలేదు. చికాకులు తప్పవు. ఆరోగ్య విషయంలో బహు జాగ్రత్తలు పాటించాలి చిన్న చిన్న చికాకులు తరచుగా వస్తాయి.

**కుంభం :**



అన్న వస్త్రములు ఆలస్యంగా అందుతాయి. రోజువారీ కార్యక్రమములు ఆలస్యంగా అవుతాయి. మిత భాషణ ఓర్పు చాలా అవసరం. దూకుడుతనం తగ్గించండి. సప్తమ అష్టమములలో అయిదు గ్రహములు అనుకూల గ్రహములు కావు. అందువలన తగు జాగ్రత్త అవసరం అందరితోను స్నేహంగా ఉన్ననూ కలహములుఉ ఎప్పుడూ వస్తూనే ఉంటాయి. అంతేకాదు వృత్తి విషయంగా ఎంతో జాగ్రత్తలు తీసుకోవలెను. కలహాలకు దూరంకండి. ఆర్థిక విసయముల యందు ఆదాయం సమయానికి అందరకపోవడం ఖర్చులు ముందుగా రావడం యిఇది ఒక సమస్య. ఆరోగ్య విసయంలో చాలా జాగ్రత్తలు పాటించాలి. విద్యార్థులకు కాలం సరిగా లేదు. జాగ్రత్త పడమని సూచన.

**మీనం :**



ధైర్యంగా ఆలోచించలేని స్థితి ఉంటుంది. జాతి విరోధము, భార్య పుత్ర కలహములు అధికము అనుకోకుండా ప్రయాణం చేయవలసి రావడం వంటివి చికాకులు పెంచుతాయి. రవి శుక్ర సంచారం పూర్తిగా బాగాలేదు. కుటుంబ విషయంలో జాగ్రత్తగా వ్యవహరించండి. ఉద్యోగ వ్యాపార విషయాలలో కూడా తొందరపాటు ధోరణిని విడనాడ వలెను. వాహనాలు నడిపే విషయంలో కొంత చికాకులు రాగలవు. అవమాన పడే కాలము. ఆర్థిక విషయముల యందు ఆదాయము సరిగా ఉండదు. ఖర్చులు ఆపలేరు. శ్రమయుక్తము ఆరోగ్య విషయములో చాలా జాగ్రత్తగా ఉండాలి. ఋణ ప్రతిబంధకములు ఉంటాయి.

## వధువులు:

**యజ్ఞోపవీతం వివాహబంధం**

**1.**వైదికి,కర్ణకమ్మ,శ్రీవత్సస,25-12-1989,కురుమేటి గాయత్రి,అనూరాధ నక్షత్రం,యం.ఏ.,బి.ఇ.డి.,5.4",ఎరుపు,నెల్లూరు,నారాయణ జూనియర్ కాలేజిలో నెలకు:10వేలు,**కా.వి:**సాఫ్ట్‌వేర్/లెక్చరర్/ఉపాధ్యాయుడు**కాంటాక్టు:** కె.వి.రాధా కృష్ణ మూర్తి, గుంటుపల్లి,బి.ఓ,బొడ్లగూడూరు.యస్.ఓ, ప్రకాశం జిల్లా- 523110, సెల్:8897082970.

**2.**ఆరామద్రావిడ,కౌండిన్యస,కూచిభట్ల సాయిప్రసన్న,4-6-1983,పూర్వాభద్ర 1వ పాదం,యం.సి.ఏ.,5.3",**కా.వి:**యం.పి.ఏ/ఎం.టెక్/బ్యాంకు ఉద్యోగి,**కాంటాక్టు:**తండ్రి: కె.వెంకాచలం,ఇం.నె.25-195(బి),ఆంధ్రాబ్యాంకు కాలని,ధవళేశ్వరం-533125, తూర్పుగోదావరిజిల్లా,సెల్:9247215843,9985081535.

## వరుడు:



**1.**వైదికి,వెలనాడు,హరితస,పుష్యమి-3వపాదం,ఈమని వెంకట సత్యమూర్తి,7-10-1977,మధ్యాహ్నం. గం॥2.45 ని॥లకు,(హైదరాబాద్), 6",బి.యస్.సి.,హైదరాబాద్‌లో రిలియన్స్‌కమ్యునికేషన్స్‌లోమేనేజరు,నెలకు.రూ.45000/-, **కా.వి:**డిగ్రి,ఉద్యోగం ఉన్నా లేకపోయినా ఫర్వాలేదు. **కాంటాక్టు:** తండ్రి ఈ.వి.సుబ్బారావు,ఇం.నెం.1-8-275,ఫ్లాట్ నెం.402, ఎన్‌క్లేవ్, చిక్కడపల్లి,హైదరాబాద్, సెల్:9391 320783.(3-1)

**2.**వైదికి,వెలనాడు,కౌశికస,ఆరుద్ర-2పాదం,మల్లాది చైతన్యమూర్తి,7-12-1987,ఉదయం:౦9.45,5.9",తెలుపు,బి.టెక్., యం.బి.ఏ. ,తిరుపతిలో ఫార్మాకంపెనీలో హె.ఆర్,నెలకు రూ.20,000,సొంత ఇల్లు+ఆస్తికలదు**కావి:** ఇంటరు/డిగ్రి,తెలుపు,**కాంటాక్టు:** యం.పురుషోత్తం, ఫ్లాట్ నెం.208,రామకృష్ణ టవర్సు,విద్యానగర్,1వ లైన్,గుంటూరు-7, సెల్:9701535668.

**3.**వైదికి,వెలనాడు,హరితస,శ్రిష్ఠి ఆదిత్యకిరణ్,30-12-1979,రాత్రి.10.45,రోహిణి-1వ పాదం,5.8",బి.ఏ(యం.ఏ (ప్రైవేటుగా), ఫ్యాన్సీ షాపు,యల్.ఐ.సి.ఏజెంటు,నెలకు.20వేలు,**కా.వి:** 10వతరగతి/ఇంటర్/డిగ్రి,**కాంటాక్టు:** యస్.లక్ష్మీప్రసాదు,లక్ష్మీగ్రాండు అపార్టుమెంటు,అన్నపూర్ణ నగరు,5/5,ఫ్లాట్ నెం.102,గోరంట్ల,గుంటూరు-34,సెల్:9966766417,ఫోన్:0863-2353603




**4.**కోసూరి చక్రపాణి,10-6-1984, వైష్ణవ,(పాంచరాత్ర),స్వాతి-4వ పాదం, ఆత్రేయస, బి.యస్.సి.,(యం.బి.ఏ)., 5.7",ఛామనఛాయ,క్యాషియర్,లక్ష్మీవిలాస్ బ్యాంకు (విశాఖపట్టణం),నెలకు రూ.25వేలు,కా.వి: శాఖాభేదం లేదు,కనీస విద్యార్హత చాలు,కాంటాక్టు: కోసూరిరఘునాధాచార్యులు,అర్చకులు,రామాలయం, కంభం,ప్రకాశం జిల్లా,సెల్: 800 8051282..

### జ్యోతిర్మార్గదర్శిని కూపన్

పేరు...........................................................
పుట్టిన తేదీ.................................
పుట్టిన సమయం.............................ఉదయం/రాత్రి
పుట్టిన స్థలం...................... (దగ్గరిపట్టణంపేరు)............
వృత్తి...............................
ఫోన్/సెల్ నెం...............................................
మీప్రశ్న(సమస్యక్లుప్తంగా,ఒక్కటివ్రాయాలి)............................
.................................................................
.................................................................

<u>గమనిక:</u>
కూపన్ యజ్ఞోపవీతం
చిరునామాకు పంపండి. పంపిన వారి సంతకము


**బ్రాహ్మణ వివాహ సమాచార కేంద్రము**



**మీ చిన్నారుల ఫోటో పూర్తి వివరాలతో సంప్రదించండి –**



**వార్ని గృహస్థులను చేయండి !**
**తనువు-మనసులను కలిపి ఒకటిగా చేసే "వివాహ కళ్యాణ బంధమ్"**
**శర్మ పింగళి**
**E.mail: vivahakalyanabandam@gmail.com**
**Cell:7569142968.**


**యజ్ఞోపవీతం లేని గృహం బ్రాహ్మణ గృహమే కాదు.**

"కుమారుని పుట్టుక తల్లికి మాత్రమే తెలుసు"



## బ్రాహ్మణ ఉచిత వివాహ సమాచార కేంద్రం -హైదరాబాద్

శ్రీఎ. సుదర్శనరావు, బి-17,యఫ్:2,కేంద్రీయవిహార్,మియాపూర్,హైదరాబాద్-500049.
ఫోన్: 040-23046192,సెల్:9963203924.



## వధువులు:

1.జి.వి,శ్రీవత్సస,పానుగంటి సుమ,తెలుపు,14-4-1989,ఉదయం .9.05, విశాఖపట్నం,పుష్యమి-4,బి.డి.యస్,5.4,బెంగుళూరులో హెల్త్‌కేర్ హాస్పటల్‌లో ఉద్యోగం, నెలకు.రూ.30వేలు, కా.వి.: శాఖ,ఉపశాఖలు, డాక్టరు/ఇంజనీరు/గవర్నమెంటు/బ్యాంకు ఉద్యోగం, కాంటాక్ట్: తండ్రి:పి.నాగేశ్వరరావు, విశాఖ పట్నం,సెల్:9949686359,9618087598.

2.వై.వె,హరితస,మద్దూరి హరిప్రియ, పుతే:23 - 1- 1991, నక్షత్రం : భరణి, ఎత్తు:5.1, విద్య:బి.టెక్, రంగు:ఎరుపు, ఉద్యోగం: క్రిశంస్ట్ చెన్నయ్ జీతం:నెలకు 25వేలు, కాంటాక్టు: తండ్రి: శ్రీనివాసరావు, బెంగళూరు, సెల్:9866 902910.

3.ఆ.ని.,కౌండిన్యస,నడింపల్లి పావని,పుతే:12-12- 1984, సమయం: ఉదయం 11.10 నక్షత్రం:పుష్యమి 3వ పాదం, ఎత్తు:5.7, విద్య:బి.టెక్, ఉద్యోగం: కాలేజ్ లెక్చరర్, కావి:అదే శాఖ, పిజి/సాఫ్ట్‌వేర్, కాంటాక్టు: తండ్రి:సాంబశివ రావు, గుంటూర్, సెల్:9949 525008.

4.నందవదికి, కాశ్యపస, సుంకేసుల అనూష, పుతే:30-10- 1989, నక్షత్రం: స్వాతి 4వ పాదం. ఎత్తు:5.0, రంగు:ఎరుపు, విద్య:యం.టెక్, కావి:పిజి, శాఖ/ఉపశాఖ, కాంటాక్టు: తండ్రి రాము,టెలిఫోన్,మహబూబ్‌నగర్, ఫోన్:0854- 2247577.

5.వై.ములికినాడు,భరద్వాజస,బి.కౌముది,16-9-1987,రాత్రి 2.10, కర్నూలు, ఆరుద్ర-3,5.3",కా.వి:మెడికో పనిచేయుచున్న వారు (యం.డి/యనస్తేషియా, కాంటాక్టు:తండ్రి:రాఘవశర్మ, కర్నూలు, సెల్: 9490 5524 88,8008959269.

6.గోల్కొండవ్యాపారులు భారద్వాజస, బోయనపల్లి రుక్మిణి, పుతే: 17-10- 1984, సమయం: రాత్రి 7.32, రామచంద్రాపురం, నక్షత్రం:పునర్వసు 3వ పాదం, ఎత్తు:5.2, విద్య:యం.బి.బి. యస్, ఉద్యోగం:కాకినాడలో డాక్టర్, కావి:యంబిబియస్, యండి సాఫ్ట్‌వేర్, కాంటాక్టు: తండ్రి రామదాసు, కాకినాడ, సెల్:090087 67327, 918978 942404.

7.స్మార్త,ములికినాడు,హరితస,పి.నాగప్రవల్లిక,12-9-1988,ఉత్తర- 3,5.5". ఎరుపు,యం.టెక్,హైదరాబాద్‌లో ఉద్యోగం,కావి:శాఖ/ఉప శాఖ, యం.టెక్,కాంటాక్టు: తండ్రి: రామమోహనశాస్త్రి, అనంతపురం, సెల్: 703 2731920.

8.అని.కౌశికస,ఉల్లగంటి నాగ ఐశ్వర్య,5.5,1-9-90,ఉదయం. 3.15, అద్దంకి, పూర్వాషాడ,ఎరుపు,బి.టెక్.(ఐ.టి),యల్.డబ్లు.ఇ: ఆర్.యస్. నెలకు రూ.30వేలు,కా.వి: శాఖ/ఉపశాఖ,పి.జి./సాఫ్ట్ వేర్ కాంటాక్ట్: తండ్రి వై. రాంబాబు,సెల్:9966621489,

9.ఆ.ని,పరాశర,వల్లూరి లక్ష్మీ భార్గవి,16-1-1990,ఉదయం: 11. 12,కాకినాడ,5.4",బి.ఫార్మశి,కావి: సాఫ్ట్‌వేర్/మెడికో,శాఖ,ఉప శాఖలు,కాంటాక్టు: తండ్రి: రామమోహన్,కాకినాడ,సెల్: 879072 6672,9063358322.

10.గౌతమస-ఆరువేల నియోగులు,చుండూరి అనూష, 26-5-87 ,రాత్రి. 10.30,గుంటూరు,5.7",బి.టెక్. యమ్.టెక్, బెంగుళూరులో ఉద్యోగ అన్వేషణ, కావి:సాఫ్ట్‌వేర్,అదేశాఖ, కాంటాక్టు: తండ్రి:కృష్ణ కుమారు,తల్లి: సావిత్రి, గుంటూరు,సెల్: 9246749889,ఫోన్: 0863-222742.

11.కౌండిన్యస,ఆరువేల నియోగులు,కొలిపాక మనస్విని ఆనందమయి, 24-9-1989, పునర్వసు-4 పాదం, 5.4" బి.టెక్, సాఫ్ట్‌వేర్, హైదరా బాద్,నెలకు.రూ.60వేలు,కా.వి: అదే శాఖ, సాఫ్ట్‌వేర్,కాంటాక్టు: తండ్రి:రామకృష్ణ,హైదరాబాద్,సెల్:9848905357.

## వరులు:

1.ఆ.ని., భారద్వాజస,ఖండవల్లి సందీప్, పుతే:23-5-1986, సమ యం:ఉదయం10.00, కాకినాడ, ఎత్తు:5.7, నక్షత్రం: విశాఖ2వ పాదం, రంగు:తెలుపు, విద్య:బి.టెక్, యం.యస్. యుయస్ఎ, ఉద్యోగం: సాఫ్ట్ వేర్ ఇంజనీర్, జీతం:సం॥ రూ.36లక్షలు కావి:బి.టెక్/శాఖాబేధం కలదు, కాంటాక్టు: తండ్రి: పార్థసారధి, హైదరాబాద్, ఫోన్:040-240 41472. సెల్: 9985432106.

2.ఆ.ని.,హరితస, గంజాము సత్యనారాయణ, పుతే:20-7- 1974, సమయం: ఉదయం 10.30, వేటపాలెం నక్షత్రంము: పుష్యమి 4వ పాదం, విద్య:యం.సి.ఎ., ఉద్యోగం:టెక్‌మహేంద్ర సాఫ్ట్‌వేర్, టీమ్ లీడర్, కావి: శాఖ/ఉపశాఖ,డిగ్రీ/పీజి,కాంటాక్టు: శివరామకృష్ణ,హైదరాబాద్, ఫోన్:040 -27973414, సెల్: 9866145583.

3.ఆ.ని.,హరితస,భట్రాజు రవిశంకర్,పుతే:8-12-1983,ఉద యం: 4.05, నక్షత్రం:ఉత్తరాషాఢ 2వపాదం, విజయవాడ, ఎత్తు:5.8,ఉద్యోగం :సీటియస్ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్, జీతం: సంవ త్సరానికి 8లక్షలు, సొంతఫ్లాట్సు, కావి: డిగ్రీ/పీజీ, కాంటాక్టు: తండ్రి: లక్ష్మయ్య, ఆంధ్రాబ్యాంక్, హైదరాబాద్, ఫోన్:040- 27650116.

4.ఆ.ని,భరద్వాజ,వుండవల్లి నవీన్ కుమార్,20-6-1985, పునర్వసు-4 పాదం,ఎరుపు,5.9",బి.టెక్,మెకానికల్,విప్రో సాఫ్ట్‌వేర్ ఇంజనీరు,హైదరాబాద్,టీమ్ లీడర్,వార్షికంగా రూ.8.5 లక్షలు,ఆస్తిపాస్తులు కలవు,కావి:అదేశాఖ,డిగ్రి/సాఫ్ట్‌వేర్,కాంటాక్టు: తండ్రి: వుండవల్లి శేషప్రసాదు,సెల్:08645272312.

5.హరితస,వైదికి,వెలనాడు,ఆకెళ్ళ ప్రశాంత్ దీప్,20-10- 1981, సాయంత్రం: 4.30,తణుకు,పునర్వసు-4, యం.టెక్, సాఫ్ట్‌వేర్,హైదరాబాద్, రూ.10లక్షలు, ప్రస్తుతం ఆస్ట్రేలియాలో ప్రాజెక్టు,కా.వి.శాఖ/ఉపశాఖ,పి.జి/సాఫ్ట్ వేరు అవసరము,అయితే ఫారెన్, కాంటాక్టు:తండ్రి: ఏ.కె.కృష్ణమూర్తి,హైదరాబాద్,సెల్: 040- 27639609, 9969 569400.

6.కౌండిన్యస,ఆరువేలనియోగులు,దేశిరాజుసునీల్ చంద్రశేఖర్,5-4-1985, మధ్యా॥గం.12.40,హస్త-3పాదం,విజయవాడ,యమ్.యయస్.ఆస్ట్రేలియ,సాఫ్టువేర్ ఇంజనీరు,మల్టీనేషనల్ కంపెని,హైదరాబాద్,కా.వి: సాఫ్టువేర్,బ్యాంకు ఉద్యోగం,అదేశాఖ,సెల్: తండ్రి భాస్కరరావు,హైదరాబాద్,సెల్:9805458654, 040-24046991.

7.కౌండిన్యస,ఆరువేల నియోగులు,పొత్తూరు మహేష్, 30-7- 89, గుంటూరు, ఉద॥12.10,5.8"ఆరుద్ర-3,బిటెక్,నెల రూ. 35వేలు,సొంత ఇల్లు,కా.వి. అదేశాఖ,సాఫ్టువేర్,బి.టెక్,తల్లి: నిర్మల,హైదరాబాద్,సెల్:9949754188.

8.సాంఖ్యాతను,ఆరువేల నియోగులు,కొనంకి వెంకటసాయి ఫణిగోపాల్,21-9-82,రాత్రి.2.40,స్వాతి-3,గుంటూరు,శ్యాప్ కన్సలెటెంట్,విప్రో శాప్ కన్సల్‌టెంట్,హైదరాబాద్,సం॥12 లక్షలు,ఆస్తిపాస్తులు,తండ్రి నరసింహమూర్తి, హైదరాబాద్,ఫోన్:040-27615048,సెల్:9441206396,టి.నెం.2231927.

9.శ్రీవత్సస,ఆరువేల నియోగులు,కావూరి వై.యస్.యస్. రామ కృష్ణ,2-12-81,శ్రవణం-1,5.5",బి.టెక్,యమ్.బి.ఏ,టాక్సీకన్‌సల్‌టెంట్,నెలకు.రూ.50వేలు, అదేశాఖ, డిగ్రి, బి.టెక్, తండ్రి:నరసింహారావు,హైదరాబాద్,సెల్:8500884455, 9700884453,040-32499750.

మిగతా ప్రక్క పేజీలో . . .

10.సాలంఖ్యాయనస,గోల్కొండవ్యాపారులు,తక్కెళ్ళపాటి కళ్యాణ్, 21-11-86, ఉదు॥11.35,కాకినాడ,పునర్వసు-4,6.2",బి.టెక్.బయోటెక్నాలజి టాటా(ట్రెస్ ఏజెన్సీ) ఖటాన్‌దోహ,నెలకు రూ.75వేలు,కా.వి.ఉద్యోగని,మంచి కంపెని, కాంటాక్టు: తండ్రి: టి.సన్యాసిరావు,విశాఖపట్టణం,సెల్:9619056759.

11.కాశ్యపస,ఆరువేల నియోగి,ఏడిద రవికుమార్, 28-6- 1981,రాత్రి:10.20, హైదరాబాద్,కృత్తిక-2వ పాదం,5.6", బి.ఏ., గవర్నమెంటు పి.డబ్లుడి అండ్ ఆర్ అండ్ బి సీనియర్ అసిస్టెంటు,నెలకు రూ.30వేలు,కా.వి: అదేశాఖ/ఉపశాఖ,డిగ్రి/ఉద్యోగం,కాంటాక్టు: తల్లి: శారద,హైదరాబాద్,సెల్: 89770 28681,సెల్: 9246828681.

12.పరాశర,ఆరువేల నియోగులు,వల్లూరు వెంకట నరసింహ కుమార్,1-7-1979,ఉత్తర-2వ పాదం,5.7",చామనఛాయ, బి.టెక్.,మేనేజర్ సాయి దుర్గ హౌసింగ్ ఎస్టేట్,నెలకు రూ.30 వేలు,కా.వి: అదేశాఖ/ఉపశాఖ/డిగ్రి/పదవ తరగతి/ఇంటర్,గృహిణి కాంటాక్టు: డి.రవికృష్ణ,సెల్:9176250477, 7799965222.

13.కాశ్యపస,ఆరువేల నియోగులు,కొలిపాక కృష్ణసాకేత్, 7- 2-1987, సాయంత్రం:6.22,రోహిణి-1వ పాదం,5.11", బి.టెక్,యం.బి.ఏ.,శ్యాప్ కన్సల్‌టెంట్,కా.వి: యంటెక్.,/యం.యస్,ఆరువేల నియోగులు,అదేశాఖ,5.3", తగ్గ కూడదు, అందమైన సాఫ్టువేరు,కాంటాక్టు: రామకృష్ణ,హైదరాబాద్, సెల్:9848 905357.

14.కౌండిన్యస-ఆరువేల నియోగులు,దేశిరాజు సునీల్‌చంద్ర శేఖర్, 5-4-1985,మధ్యా॥ 12.40,హస్త-3వ పాదం,విజయ వాడ,యం.యస్. ఆస్ట్రేలియ,సాఫ్టువేర్ ఇంజనీరు,అక్టాన్ మల్టీనేషనల్ కంపెని,హైదరాబాద్,కా.వి: సాఫ్టువేరు/బ్యాంకు ఉద్యోగి,అదేశాఖ,కాంటాక్టు: తండ్రి:భాస్కరరావు,హైదరాబాద్, సెల్:9505458654,040-24046991.

## వివాహ పరిచవేదికల సమాచారం

# నవంబరు8వతేదీన నరసరావుపేటలో వివాహ పరిచవేదిక

నరసరావుపేట:గుంటూరుజిల్లా నరసరావుపేటలో శ్రీసాయి ఉచిత బ్రాహ్మణ వధూవరుల సమాచారకేంద్రం వారి ఆధ్వర్యంలో నరసరావు పేట లోని శ్రీశృంగేరి శంకరమఠం కళ్యాణమండపం నందు 13వ విడత రాష్ట్రస్థాయి బ్రాహ్మణ వధూవరుల వివాహపరిచయ వేదిక నవంబరు నెల 8వతేదీ ఆదివారం ఉదయం.8గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు జరుగునని పరిచవేదిక నిర్వాహకులు ముప్పాళ్ళ శివప్రసాదరావు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ పరిచయ వేదికకు ముఖ్యఅతిధులుగా డా॥పోవూరి గోపాలకృష్ణమూర్తి,హిందూ హైస్కూలు అధినేత పి.వి.రావు,మంచికంటి వెంకటేశ్వరరావు విచ్చేయ నున్నట్లు తెలిపారు.వధూవరులు వారి బయోడేటా,ఫోటో, జాతకాలతో హాజరు కావాలని వారు కోరారు. సెప్టెంబరు 17వ తేదీ నుండి రిజిస్ట్రేషన్లు ప్రారంభించబడునని వారు తెలిపారు.మరిన్ని వివరాలకు: సెల్: నరసరావు పేట:9247332807,9550 209374,949112 6022,హైదరాబాద్:9849215014.

**ఫోటోతో రూ.200/-ఫోటోలేకుండా రూ.100/-యం.ఓ యజ్ఞోపవీతం వివాహబంధంపేరుతో పంపుతూ ఈ కూపన్ పంపండి!**

**వధువు/వరుని వివరాలు యజ్ఞోపవీతం పత్రికలో ఒకనెలఫోటోతో ప్రచురించి, ఆపత్రిక పంపబడును.**

ఇంటి పేరుతోసహాపూర్తి పేరు:..............................................................................................

పుట్టిన తేది:......................... నెల:.............................సంవత్సరం:................................

శాఖ.................................. గోత్రం:..............................

నక్షత్రం:...................................

చదువు:......................................

ఎత్తు:..................................రంగు:............................

ఉద్యోగ వివరాలు:..........................................................జీతం వివరాలు (నెలకు)రూ.................

కావలసిన వధువు/వరునికి ఉండాల్సిన లక్షణాలు:..................................................................

..............................................................................................................................

పూర్తి చిరునామా:: -..................................................................................................


..............................................................................................................................

ఫోన్:.............................సెల్:...............................మీరు యం.ఓ.చేసినతేది:..................

**గమనిక:1. ఈ కూపన్ కట్‌చేసి, ఫోటోతో ప్రచురించబడాలంటే రూ.200/-**
**ఫోటో లేకుండా అయితే రూ.100/-యం.ఓ చిరునామాకు పంపగలరు. (ఒక నెలమాత్రమే ప్రచురించబడును,ఫోటోతో ప్రచురించుటకు నెలకు రూ.200/-లు పంపాలి)**
**2. ఈకూపన్ తెలుగులోనే పూర్తి చేయవలెను. /కూపన్‌లో వ్రాయలేని వారు తెల్లకాగితంపై విడిగా వ్రాసి పంపవచ్చు. అయితే పైన పేర్కొన్న అన్ని వివరాలు వుంటేనే ప్రచురితమగును.**

సంబంధిత వ్యక్తి సంతకం

Edited,Printed,Published & Owned by Oruganti Mallik,**5/51**,Sivalayam Street, Markapur- **523316**,Prakasam Dt,A.P.Cell:**9966250595,**
Printed at Sri Saisannidhi Offset,**5/51**,Sivalayam Street, Markapur- **523316**,Ph:**08596-222325,Editor:Oruganti Mallik**



# సాయిబాబా భక్తులకు అద్భుత అవకాశం !



ఐదు మంది చందాదారులను చేర్పించండి !

మీరు ఉచితంగా సంవత్సర చందా పొందండి !

పది మంది చందాదారుల్ని చేర్పించండి !

మీరు ఉచితంగా సంవత్సర చందాదారులుగా అవడమేకాక, సాయి పారాయణ గ్రంథం ఉచితంగా పొందటమే కాక, బాబా ల్యామినేటెడ్ ఫోటోను మీరు ఉచితంగా పొందండి !

ఈ అద్భుత అవకాశం పరిమిత కాలం మాత్రమే. త్వరపడదండి !!

వివరాలకు : సాయిసన్నిధి, 5/52, శివాలయం వీధి, మార్కాపురం - 523 316.

సెల్ : 99662 50595, 94404 58966

# మీకు సంపూర్ణ జాతకం కావాలా ?

అయితే దీని కొరకు రూ. 400/- మీరు యం. ఓ. పంపుతూ మీ పూర్తిపేరు, పుట్టిన తేది, పుట్టిన సమయం (ఉదయం / రాత్రి) పుట్టిన పేరు (ఏ జిల్లాలో, ఏ గ్రామంలో) తెలిపిన వారంలోగా మీకు సంపూర్ణ జాతకం కొరియర్‌లో అందుతుంది.

వివరములకు : యజ్ఞోపవీతం, 5/51, శివాలయం వీధి, మార్కాపురం - 523 316. ప్రకాశం జిల్లా.

సెల్ : 99662 50595 , 94404 58966




# యజ్ఞోపవీతం వారి వివాహ బంధం - 3

కొద్ది కాపీలే వున్నాయి.

ఈ ప్రత్యేక సంచికలో 500 మంది అమ్మాయిల వివరాలు,

300 మంది అబ్బాయి వివరాలు, వారి చిరునామా, సెల్/ఫోన్ నెంబర్లతో సహా.

ఈ జాబితాలో అన్ని వయసులవారు, అన్ని శాఖలవారికి ఉపయోగపడును.

ఈ ప్రత్యేక సంచిక ఈ ఇంటి వివాహ బంధం ఏర్పరచుతుంది.



ఇక ఎందుకు ఆలస్యం వెంటనే మాకు రూ. 200/- M.O. / D.D. పంపిన D.T.D.C. కొరియర్‌లో పుస్తకం పంపబడును.

ఇతర గ్రామాలు మరియు రాష్ట్రాలవారు 240/- కట్టిన రిజిస్టర్ పోస్టు ద్వారా పంపబడును

వివరములకు : యజ్ఞోపవీతం, శివాలయం వీధి, మార్కాపురం-523 316, ప్రకాశం జిల్లా. సెల్ : 99662 50595 , 94404 58966

Licensed to Post Without Prepayment No. PMGK/RNP/DL-65/2013-2015 Despatch Date : every Month 4th
October 2015 YAGNOPAVEETAM R.N.I. No. : APTEL 20595/2007, Postal Licence No. L/RNP/YV/NDL-2/1-1-2014 to 31-12-2016


# బ్రాహ్మణ ఎడ్యుకేషనల్ సర్వీస్ ట్రస్ట్

రిజిష్టర్డు : 1996
మచిలీపట్నం - 521 001. కృష్ణా జిల్లా.
Website : brahmined.org

పేదలు, ప్రతిభావంతులునగు బ్రాహ్మణ బాలబాలికలకు గత 18 సంవత్సరములుగా మా సంస్థ ఆర్థిక సహాయమునందించుచున్నది. ఈ సంవత్సరము కూడా మార్చి – ఏప్రియల్ 2015 సం॥లో జరిగిన ఎస్.ఎస్.సి, ఇంటర్మీడియట్, పాలిటెక్నిక్, ఇంజినీరింగ్, డిగ్రీ మరియు పోస్టు గ్రాడ్యుయేట్ పరీక్షలలో సాధించిన మార్కుల ఆధారముగా ప్రస్తుతము విద్యనభ్యసించుచున్న విద్యార్థులను ఎంపిక చేసి ఉపకార వేతనములు అందజేయగలము. వైద్య విద్యార్థులు, పోస్టు గ్రాడ్యుయేషన్ తర్వాత రీసెర్చి చేయుచున్నబ్రాహ్మణ విద్యార్థినీ, విద్యార్థులు కూడా సహాయము పొందగలరు. 2014-2015 విద్యా సంవత్సరములో వేదములో క్రమపాఠీ/ఘనాపాఠీ పట్టా పొందిన బ్రాహ్మణ బాలకులు, సంగీతములో డిప్లొమా/డిగ్రీ పొందిన బ్రాహ్మణ బాలబాలికలకు కూడా ఆర్థిక సహాయము లభించును.

అదే విధముగా సంస్కృతములో మరియు ఆంగ్లములో ప్రత్యేక ప్రతిభగల విద్యార్థులు, సంస్కృత కళాశాలలలో ఉత్తమ విద్యార్థులు కూడా ఉపకార వేతనములు పొందగలరు. దరఖాస్తు పత్రములకై ఈ క్రింది చిరునామాకు ది.**07-11-2015 లోపున** రూ.5/-లు విలువ గల స్టాంపుల కవరును పంపి పొందవచ్చును.

దరఖాస్తు పత్రము కోరు అభ్యర్థులు తమ పేరు, తండ్రి పేరు (తండ్రి లేని యెడల సంరక్షకుడు) చదువుచున్న తరగతి, విద్యాలయము పేరు తెలియజేయవలెను. ఉత్తర ప్రత్యుత్తరములు పోస్టు ద్వారా జరుపవలెను. కొరియర్ ఉపయోగించరాదు.



అడ్రసు :

**బ్రాహ్మణ ఎడ్యుకేషనల్ సర్వీస్ ట్రస్ట్**
4-371, శివరామకృష్ణ నిలయం, గొడుగుపేట, మచిలీపట్నం-521 001. కృష్ణా జిల్లా.
ఫోన్ : 08672-224967 Website : brahmined.org

**గమనిక :**

- రీసెర్చ్ విద్యార్థులు తమ గైడ్ వద్ద నుండి పరిశోధన సంతృప్తిగా జరుగుచున్నట్లు సర్టిఫికేట్ జతపర్చవలెను.
- ఉద్యోగము చేయు అభ్యర్థులు ఈ సహాయమునకు అర్హులుకారు.

Cover Page Designed & Printed at : Sri Gopikrishna Offset, Markapur
Edited, Printed, Published & Owned by: Druganti Mallik, 5/51 Sivalayam Street, Markapur-523316, Prakasam Dt. Cell : 9440458988,
Printed at: Sai sannidhi offset, 5/51, Sivalayam Street, Markapur, Ph:08596-222325. Editor : DRUGANTI MALLIK